PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ◆
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 45 సంచిక : 9 | విజయవాడ, శనివారం 9 ఆగస్టు 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50
Vol No | Vijayawada, Saturday 9 August 2025 | Rs

అనుమానాలను తొలగించాలి
- ఎన్నికల ప్రక్రియపై ప్రజావిశ్వాసాన్ని పునరుద్ధరించాలి
- ఇందుకు తక్షణ పరిష్కార చర్యలు తీసుకోవాలి
- ఎన్నికల కమిషన్‌ను కోరిన సిపిఎం పొలిట్‌బ్యూరో

7

అట్టహాసంగా ఎపిఎల్ ప్రారంభం
- కాకినాడ కింగ్స్, అమరావతి రాయల్స్ మధ్య తొలి మ్యాచ్
- గ్రామీణ క్రీడాకారులను వెలుగులోకి తెచ్చేందుకే ఈ టోర్నీ : కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు

8

ఎస్ఐఆర్‌పై నిరసనల హోరు

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఆందోళనలు

- ప్రజాస్వామ్యానికి ప్రమాదం : వి శ్రీనివాసరావు
- టిడిపి, వైసిపి కలిసి రావాలని పిలుపు

ప్రజాశక్తి- యంత్రాంగం

మనదేశ పౌరుల ఓటు హక్కును హరించే విధంగా కేంద్ర ఎన్నికల సంఘం బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై శుక్రవారం నిరసనలు హోరెత్తాయి. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో సిపిఎం ఆధ్వర్యాన ధర్నా, ఆందోళన కార్యక్రమాలు జరిగాయి. 'ఎస్ఐఆర్ పేరుతో అర్హులైన ఓటర్ల అక్రమ తొలగింపు ఆపాలి. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి. దొడ్డిదారిన ఎన్ఆర్‌సి అమలును ఆపాలి' అని నినాదాలు చేశారు. సిపిఎం నగర కమిటీల ఆధ్వర్యాన విజయవాడ ధర్నాచౌక్‌లో నిర్వహించిన ధర్నాలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్లమెంటరీ, ప్రజాస్వామ్య ప్రక్రియకు ఇసి అమలు చేస్తున్న ఎస్ఐఆర్ అత్యంత ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా బిజెపి వ్యతిరేక పక్షాలు నిర్వహించే పోరాటంలో అధికార టిడిపి, ప్రధాన ప్రతిపక్షం వైసిపి కలిసి రావాలని కోరారు. లేకపోతే భవిష్యత్తులో ఆ పార్టీల మనుగడ, ఉనికి ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను వ్యతిరేకిస్తూ ఢిల్లీలో టిడిపి పార్లమెంట్ సభ్యులు కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ ఇవ్వడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం వైసిపి మాత్రం ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా మాట్లాడడంలేదని తెలిపారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా భారత ఎన్నికల సంఘం కేంద్రంలోని మోడీ–బిజెపి ప్రభుత్వానికి తొత్తుగా, కీలుబొమ్మగా తయారైందన్నారు. దేశ ప్రజల ఓటు హక్కును నిరాకరించడమే ఎస్ఐఆర్ ముఖ్య ఉద్దేశంగా ఉందని తెలిపారు. మొత్తం ఓటర్ల జాబితాను తిరగదోడే ప్రయత్నం జరుగుతోందన్నారు. దీనివల్ల ఇప్పటికే బీహార్‌లో 65 లక్షల మంది ఓట్లు కోల్పోయారని తెలిపారు. 'నేను ఓటర్‌నే... ఓటు ఇవ్వండి' అని తనను తాను రుజువు చేసుకోవాల్సిన బాధ్యతను ఓటర్లపైనే పెట్టారని, ఇది అత్యంత అప్రజాస్వామికమైందని, నిరంకుశమైనదని వివరించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని బిజెపి ప్రభుత్వం హైజాక్ చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. భారత్ బచావో నాయకులు భాస్కరరావు మాట్లాడుతూ బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందుగా ఎస్ఐఆర్‌ను చేపట్టడం ఆందోళన కలిగిస్తోందన్నారు. బిజెపి దొడ్డిదారిన గెలవాలని చూస్తోందని విమర్శించారు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రానికి కీలుబొమ్మగా ఎలక్షన్ కమిషన్ మారిందని విమర్శించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ అధ్యక్షత వహించిన ఈ ధర్నాలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, వి.ఉమామహేశ్వరరావు, నగర ప్రముఖులు చుక్కపల్లి తిరుమలరావు, ట్యాక్స్‌పేయర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎంవి ఆంజనేయులు మాట్లాడారు. సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు అంద్ర మల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లిలో ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద నిరసన కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం మాట్లాడుతూ బీహార్‌లో ఓటర్ల జాబితాను ప్రత్యేకంగా, సమగ్రంగా సవరించాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసిందని, ఇప్పుడు ఆ ప్రక్రియను దేశవ్యాప్తంగా విస్తరింపజేయాలని భావిస్తోందని తెలిపారు. ఓటర్ల జాబితాను సవరించే పేరుతో పౌరసత్వాన్ని నిర్ధారించే మిగతా 2లో

విజయవాడలో జరిగిన ధర్నాలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

మేము, మా డోలీ బతుకులు గుర్తున్నాయా సారూ!
- ప్రభుత్వ నిర్లక్ష్యతీరుపై గిరిజనుల నిరసన

రోడ్లు, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అడ్డాకులు కట్టుకుని అర్ధనగ్నంగా డోలీ మోతలతో నినదిస్తున్న అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం ఆర్ల పంచాయతీ పరిధి కొండ శిఖర పివిటిజి గిరిజన గ్రామాల ప్రజలు

అంతర్జాతీయ గిరిజన దినోత్సవం వేళ తమ సమస్యలపై గిరిజన బిడ్డలు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. పాడేరు మండలం వంజంగిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శనివారం పర్యటించనున్న నేపథ్యంలో..ఇప్పటికైనా తమ గోడు పట్టించుకోవాలని అడవి బిడ్డలు నినదించారు. మన్యసీమ ప్రజల సమస్యలన్నిటిని పరిష్కరిస్తానంటూ ఉపముఖ్యమంత్రిగా, అటవీ, పర్యావరణ శాఖల మంత్రిగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బాధ్యతలు చేపట్టిన కొన్నాళ్లకే ఏజెన్సీలో పర్యటించి గొప్పగొప్ప హామీలు గుప్పించిన సంగతి తెలిసిందే. కొండ ప్రాంతాల్లోని మారుమూల పల్లెలకు సైతం రహదారి సౌకర్యం కల్పిస్తామని, డోలీ మోత తిప్పలు లేకుండా చేస్తామని అప్పట్లో భరోసా కూడా ఇచ్చారు. కానీ ఆయన హామీలన్నీ నీటి మీద రాతలయ్యాయి. గిరిజన బిడ్డలకు కొత్త రోడ్లు రాలేదు. డోలీ మోతలు తప్పలేదు. ఈ నేపథ్యంలో 'మేము, మా డోలీ బతుకులు గుర్తున్నాయా సారూ' అంటూ అడ్డాకులు కట్టుకొని అర్ధనగ్నంగా నిరసన తెలియజేశారు.

వార్త 2వ పేజీలో

3 సిలిండర్లు కట్
- ఉజ్వల యోజనలో ఇక 9 గ్యాస్ బండలే
- కేంద్ర మంత్రివర్గం నిర్ణయం

7

అమెరికా బరితెగింపు
- మదురోను అరెస్ట్ చేస్తే రూ.430 కోట్లు ఇస్తామని ప్రకటన

వాషింగ్టన్ : వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోకు వ్యతిరేకంగా అమెరికా చర్యలను తీవ్రతరం చేసింది. మదురో అరెస్ట్‌కు సహకరించిన, కీలక సమాచారం అందించిన వారికి రూ.430 కోట్లను అందిస్తామని శుక్రవారం తెలిపింది. అమెరికా అటార్నీ జనరల్ పామ్ బాండి ఎక్స్ వేదికగా ఈ రివార్డ్‌ను ప్రకటించారు. మదురో ప్రపంచంలోనే ప్రమాదకర మాదక ద్రవ్య వ్యాపారని, అమెరికాలో డ్రగ్స్ వ్యాపింప చేసి అస్థిరపరిచే కుట్ర చేస్తున్నారని జనరల్ పామ్ పేర్కొన్నారు. ఆయన తమ దేశ భద్రతకు ముప్పు అని, అందుకే రివార్డును 25 నుండి 50 మిలియన్ల డాలర్లకు పెంచామని చెప్పారు. అమెరికా న్యాయవిభాగం మదురోకు సంబంధించిన సుమారు 700 మిలియన్ల డాలర్ల ఆస్తులను జప్తు చేసిందని తెలిపారు.

విద్యుత్ భారాలు, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా 28న ప్రతిజ్ఞా దినం
- వామపక్షాల పిలుపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కూటమి ప్రభుత్వం ప్రజలపై వేస్తున్న విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా, అదాని స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ ఉద్యమ అమరవీరుల సంస్మరణ దినం ఆగష్టు 28 తేదీని రాష్ట్రవ్యాప్తంగా ప్రతిజ్ఞాదినంగా పాటించాలని పది వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. ఈ మేరకు సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి బి బంగార్రావు అధ్యక్షతన సిపిఎం రాష్ట్రకార్యాలయంలో జరిగిన పదివామపక్ష పార్టీల సమావేశంలో శుక్రవారం తీర్మానించారు. ఉమ్మడి రాష్ట్రంలో 2000లో విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ముగ్గురు అమరులై 25 ఏళ్లు అవుతున్న విషయాన్ని ఈ సమావేశం ప్రస్తావించింది. ఆ ఉద్యమం ఫలితంగా దాదాపు 2 దశాబ్దాల పాటు విద్యుత్ చార్జీల పెంపుకు ఏ ప్రభుత్వం సాహసించలేదని పేర్కొంది. కానీ గత వైసిపి ప్రభుత్వం సంస్కరణల పేరుతో ప్రజలపై వేసిన వేలాది కోట్ల రూపాయలను భారాలను రద్దు చేస్తామని ప్రకటించిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అదే విధానాలను కొనసాగిస్తోందని విమర్శించింది. గత ప్రభుత్వం ప్రారంభించిన అదాని కంపెనీ స్మార్ట్ మీటర్లను టిడిపి కూటమి ప్రభుత్వంకూడా ప్రజలపై బలవంతంగా రుద్దుతోందని, ఫలితంగా ప్రత్యేకించి పేద, మధ్యతరగతి ప్రజలు, చిన్న మధ్యతరహా పరిశ్రమలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయని పేర్కొంది. కాబట్టి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఆగష్టు 28వ తేదీన ప్రతిజ్ఞాదినంగా పాటించాలని సమావేశం పిలుపునిచ్చింది.

ఆర్సెల్ మిట్టల్ కోసం వద్దు ...విశాఖ ఉక్కు కోసం నిలబడండి

విశాఖకు సమీపంలో అనకాపల్లి జిల్లా నక్కపల్లి ప్రాంతంలో రానున్న ఆర్సెల్ మిట్టల్ స్టీల్ ఫ్యాక్టరీకి క్యాపిటివ్ గనులు కేటాయించాలని కోరుతూ కేంద్రమంత్రి రామ్మోహనాయుడు నాయకత్వంలో పార్లమెంటు సభ్యుల బందం ఉక్కుశాఖామంత్రిని కోరడం పట్ల ఈ సమావేశం నిరసన వ్యక్తం చేసింది. ఇప్పటికే నెల్లూరు జిల్లా లింగసముద్రం వద్ద విలువైన ఖనిజ నిక్షేపాలను జిందాల్ కంపెనీకి కేంద్రం కేటాయించిన విషయాన్ని సమావేశం గుర్తుచేసింది. ఒకవైపు విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం నిలబడతామని మాటలు చెప్పి దానికి సొంత గనులు కేటాయింపు విషయం మాట్లాడకుండా కూటమి పార్టీలు వ్యవహరించడం గర్హనీయమని పేర్కొంది. పైకి పరిరక్షిస్తామని మాటలు చెప్పి అందుకు భిన్నంగా వ్యవహరించడం పబ్లిక్ రంగ పరిశ్రమను నాశనం చేయడమేనని మిగతా 7లో

ప్రజలు ప్రశ్నిస్తారని వెబ్‌సైట్లు మూసేశారు
- బీహార్ ఎస్ఐఆర్ వ్యవస్థీకృత చోరీ
- ఇసిపై బెంగళూరు ర్యాలీలో రాహుల్‌గాంధీ విమర్శలు

అభివాదం చేస్తున్న రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే, సిద్ధరామయ్య, శివకుమార్

బెంగళూరు : తాను విడుదల చేసిన సమాచారం ఆధారంగా ప్రజలు ప్రశ్నిస్తారనే భయంతో ఎన్నికల కమిషన్ తన వెబ్‌సైట్లను మూసివేస్తోందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ విమర్శించారు. బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యాన శుక్రవారం నిర్వహించిన 'ఓట్ అధికార్ ర్యాలీ'లో ఆయన ప్రసంగించారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, బీహార్‌లో వెబ్‌సైట్లు మూసివేసిందని తెలిపారు. ఓట్ల చోరీపై తన విమర్శలను ఆయన పునరుద్ఘాటించారు. 'ప్రమాణం చేసి నా వద్ద ఉన్న సమాచారం ఇవ్వాలని కేంద్ర ఎన్నికల సంఘం అడుగుతోంది. నేను పార్లమెంట్ లోపల రాజ్యాంగం పట్టుకుని ప్రమాణం చేశాను' అని చెప్పారు. గతేడాది లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి, ఇసి కలిసి ప్రజల నుంచి ఓట్లను దొంగతనం చేయడానికి కుట్రలు పన్నాయని చెప్పారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో తమ వేదిక విజయం సాధించిందని, నాలుగు నెలల తరువాత జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించడం ఆశ్చర్యం కలిగించిందని అన్నారు. దీంతో నిజానిజాలను వెలికితీయడానికి తాము ప్రయత్నించగా, కొత్తగా కోటి మంది ఓటర్లు నమోదైనట్లు గుర్తించామని చెప్పారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో పేర్లు నమోదైన వీరంతా అంతకుముందు ఎప్పుడూ లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేయలేదని చెప్పారు. ఈ కొత్త ఓట్లన్నీ బిజెపికి పడ్డాయని, ఇది 'నేరాన్ని' సూచిస్తుందని అన్నారు. 'మా వేదిక ఓట్లు తగ్గలేదు. లోక్‌సభ ఎన్నికల్లో వచ్చిన ఓట్లే అసెంబ్లీకి పడ్డాయి. కానీ అసెంబ్లీ ఎన్నికల్లో కొత్త ఓటర్లు బిజెపికి ఓటువేశారు' అని రాహుల్ వివరించారు.

'మహాదేవపుర'పై కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరపాలి

గతేడాది లోక్‌సభ ఎన్నికల్లో కర్ణాటకలో కాంగ్రెస్‌కు 16 సీట్లు వరకూ వస్తాయని సర్వేలు, ఓపియన్ పోల్స్ చెప్పాయని, కానీ తొమ్మిది స్థానాలే వచ్చాయని తెలిపారు. బెంగళూరు మిగతా 7లో

రాష్ట్ర ఓటర్ల వివరాలూ కనిపించలేదు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో రాష్ట్రానికి చెందిన ఓటర్ల వివరాలు కూడా కనిపించలేదు. రాష్ట్రానికి చెందిన ఓటర్ల వివరాలను పరిశీలించడానికి ప్రయత్నించిన వారికి ఈ సేవ అందుబాటులో లేదు (ద సర్వీస్ ఈజ్ అన్ అవైలబుల్) అన్న సందేశం శుక్రవారం కనిపించింది. ఇసిఐ వెబ్‌సైట్‌లో పిడిఎఫ్ – ఇ రోల్‌పై పై క్లిక్ చేస్తే ఆయా రాష్ట్రాల పేర్లు స్క్రీన్‌పై కనబడతాయి. వీటిలో ఏ రాష్ట్రంపై క్లిక్ చేస్తే ఆ రాష్ట్రానికి చెందిన ఓటర్ల జాబితా కనిపించాలి. దానికి భిన్నంగా ఆంధ్రప్రదేశ్ పేరుపై క్లిక్ చేస్తే 'సర్వీస్ అన్ అవైలబుల్' అని వస్తుండటం గమనార్హం. అయితే ప్రాథమిక సైట్‌లో (https://voters.eci.gov.in/download-eroll?statecode=S25) ఓటర్ల వివరాలు ఉన్నట్లు ఎన్నికల సంఘం ఒక ప్రకటనలో తెలిపింది.

ఇసి తీరుపై ప్రతిపక్షాల ఆగ్రహం
- 'మా ఓటు, మా హక్కు, మా పోరాటం' అంటూ నినాదాల హోరు
- ఎస్ఐఆర్‌పై చర్చకు డిమాండ్

7

ఎంపిలకు విశాఖ ఉక్కు పట్టదా?
- మిట్టల్‌కోసం మంత్రిని కలవడంపై విమర్శలు
- ప్రైవేట్‌కు ఊడిగం : ఇఎఎస్.శర్మ ఆగ్రహం

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ ఉక్కుకోసం తమ పదవులకు రాజీనామా చేసిన ఘనత ఒకప్పటి ఉమ్మడి రాష్ట్ర ఎంపీలదీ! వారితో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు అదే బాటలో నడిచి 'విశాఖ ఉక్కు...ఆంధ్రుల హక్కు' అని నినదించారు. ఆంధ్రుల ఆత్మగౌరవ చిహ్నంగా నిలిచిన ఆ విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం కార్మికులు ఏళ్ల తరబడి పోరాడుతుంటే టిడిపి కూటమి ఎంపిలు మాత్రం ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంటు కోసం కేంద్ర మంత్రిని కలవడం, విశాఖ ఉక్కు పరిరక్షణను విస్మరించడం చర్చనీయాంశంగా మారింది. కేంద్ర ఉక్కు శాఖ మంత్రిని గురువారం కలిసిన టిడిపి ఎంపీలు బృందం విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి అత్యంత సమీపంలో అనకాపల్లి జిల్లాలో ఏర్పాటు కానున్న ప్రైవేట్ ఆర్సెలార్ మిట్టల్‌కు ఎన్ఎండిసి నుంచి గనులు కేటాయించాలని, స్లరీ పైప్‌లైన్‌కు క్లియరెన్స్ ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ ఎంపిల బృందంలో విశాఖ ఎంపీ శ్రీభరత్ కూడా ఉన్నారు. అయినా, విశాఖ ఉక్కుకు ప్రత్యేక గనులు కేటాయించే విషయం అటుంచి, ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలన్న అంశం కూడా ప్రస్తావనకు రాకపోవడం గమనార్హం. ఉక్కు కార్మికులతో పాటు, విశాఖ నగరంలో ఈ విషయమై పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. తాజా పరిణామంతో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీకి టిడిపి చెల్లుచీటి పాడినట్టేనన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

దక్షిణాఫ్రికాలో మిట్టల్ బెదిరింపులు ...

దక్షిణాఫ్రికాలో ఆర్సెలార్ మిట్టల్‌కు పెద్ద ఉక్కు కర్మాగారం ఉంది. కొన్ని నెలల క్రితం ఆ కంపెనీ అక్కడి ప్రభుత్వం నుంచి అదనపు రాయితీలు కోరింది. ఇవ్వకపోతే ప్లాంట్‌ను మూసేస్తానంటూ బెదిరించింది. ప్లాంట్‌ను మూసేస్తే స్థానికంగా ఆ ప్లాంట్‌పై ఆధారపడి జీవించే వందల సంఖ్యలో కార్మికుల పరిస్థితి ఏంటన్న ప్రశ్న అక్కడ ఉద్భవించింది. అక్కడి ప్లాంట్‌పై ఆధారపడ్డ చిన్న కంపెనీలు సైతం మూతపడే అవకాశముండడంతో తప్పనిసరి పరిస్థితుల్లో అక్కడి ప్రభుత్వం భారీగా రాయితీలు కల్పించినట్టు తెలుస్తోంది. అలాంటి పరిస్థితి భవిష్యత్తులో మన రాష్ట్ర ప్రభుత్వానికీ రాకుండా ఉంటుందన్న గ్యారెంటీ ఏమిటి? టిడిపి కూటమి ప్రభుత్వం ఈ విషయమై ఆలోచించిందా? అన్న ప్రశ్నలు విశాఖలో వినిపిస్తున్నాయి. ఇది పక్కాగా విశాఖ ఉక్కును వధించే కుట్రేనని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఉత్తరాంధ్ర ప్రజలు క్షమించరు : ఇఎఎస్ శర్మ

విశాఖ ఉక్కుపై కార్మికులు, ఉత్తరాంధ్ర ప్రజలు పోరాడుతుంటే రాష్ట్రంలోని ఎంపీల బృందం కేంద్ర ఉక్కు మంత్రిని కలిసి ఆ అంశంపై మాట్లాడకపోవడం శోచనీయమని విశ్రాంత ఐఎఎస్ అధికారి ఇఎఎస్ శర్మ అన్నారు. ఎంపిల తీరును ఉత్తరాంధ్ర ప్రజలు హర్షించరని ఆయన చెప్పారు. 'ప్రత్యేకంగా ఆర్సెలార్ మిట్టల్‌కు సదుపాయాల గురించి చర్చించడం సరైంది కాదు. వారి తీరును ఉత్తరాంధ్ర ప్రజలు హర్షించరు. ఇప్పటికే ఆర్సెలార్ మిట్టల్‌కు అనకాపల్లి జిల్లాలో కేటాయించిన పోర్టు వల్ల దగ్గరలో ఉన్న తీర ప్రాంత సంప్రదాయ మత్స్యకారుల జీవనోపాధికి అపార నష్టం కలగనుంది. ప్రైవేటు కంపెనీలపై ఎందుకింత మోజు. అధిక ధరకు గనులు, ముడిసరుకును ప్రైవేట్ మార్కెట్‌లో కొని విశాఖ స్టీల్‌ప్లాంట్ అప్పులపాలైంది. సొంత గనులు కేటాయిస్తే ఎంతో లాభం. ఎన్‌డిఎలో భాగస్వామిగా ఉన్న టిడిపి, జనసేనలు కేంద్రప్రభుత్వంపై మీద ఒత్తిడి తెచ్చి మిగతా2లో

పాడేరులో లక్ష ఎకరాలో కొత్త కాఫీ ప్రాజెక్టు
- ఆమోదం తెలిపిన ప్రభుత్వం

3

కోకో బోర్డు ఏర్పాటు చేయాలి
- ఎపి కోకో రైతు సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్

మేము, మా డోలీ బతుకులు గుర్తున్నాయా సారూ!

- ప్రభుత్వ నిర్లక్ష్యతీరుపై గిరిజనుల నిరసన
- గతంలో క్షేత్రస్థాయి పర్యటనలో ఉపముఖ్యమంత్రి పవన్ హామీల వర్షం
- ఒక్కటీ నెరవేరని వైనం

డోలీ మోతలతో నిరసన తెలియజేస్తున్న అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం ఆర్ల పంచాయతీ పరిధి కొండ శిఖర పివిటిజి గిరిజన గ్రామాల ప్రజలు

ప్రజాశక్తి - రోలుగుంట (అనకాపల్లి)

అంతర్జాతీయ గిరిజన దినోత్సవం వేళ ఆదివాసీ ప్రజలు వినూత్న రీతిలో నిరసన ప్రదర్శన చేపట్టారు. గతంలో ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ క్షేత్రస్థాయిలో పర్యటించి హామీల వర్షం కురిపించారు. కానీ వాటిలో ఏ ఒక్కటి నెరవేరలేదు. ఇప్పుడు మళ్లీ అడవి బిడ్డల సమస్యలు తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మన్యసీమలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో తమ సమస్యలు పరిష్కరించాలంటూ అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం ఆర్ల పంచాయతీ పరిధి కొండ శిఖర పివిటిజి గిరిజన గ్రామాల ప్రజలు శుక్రవారం వినూత్నంగా నిరసన తెలిపారు. పిత్రిగెడ్డ, నీళ్లబంద, పెద్దగరువు, లోసింగి, కొత్త లోసింగి గ్రామాల వాసులతోపాటు అల్లూరి జిల్లాలోని జాజులబంద గ్రామానికి చెందిన ప్రజలూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తమ గ్రామాలకు నేటికీ సరైన రోడ్డు, తాగునీరు, పాఠశాలలు లేవని ఆవేదన వ్యక్తం చేస్తూ ఐదు కిలోమీటర్లు మేర డోలీలు పట్టుకొని, అడ్డాకులు కట్టుకొని అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తమ గ్రామాల్లో సుమారు 680 మంది జనాభా ఉన్నారని, రోడ్లు, మంచినీటి సౌకర్యం కల్పించాలని, అంగన్‌వాడీ భవనాలు, పాఠశాలలు ఏర్పాటు చేసి ఉద్యోగులను నియమించాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఏర్పాటు చేయాలని కోరారు. ఆర్ల నుంచి పిత్రిగెడ్డ, జాజులబంద గ్రామాలకు తామే రూ.ఆరు లక్షల మేర చందాలు వేసుకుని రోడ్డు వేసుకున్నామని, అది వర్షాలకు కొట్టుకుపోయిందని తెలిపారు. తరువాత ఐటిడిఎ ద్వారా రోడ్డు మంజూరైనా అది మధ్యలోనే నిలిచిపోయిందన్నారు. పల్లె పండగ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీ నెరవేరలేదన్నారు. దీంతో తమకు డోలీ మోతలే శరణ్యమవుతున్నాయని తెలిపారు. జాజులబంద, లోసింగి గ్రామాల్లో చిన్నారులు, బాలింతలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ సెంటర్ అవసరాల కోసం ఎనిమిది నుంచి 20 కిలోమీటర్ల మేర ఆయా గ్రామాల నుంచి నడుచుకుని వెళ్లాల్సి వస్తోందని వాపోయారు. తాగునీటి కష్టాలూ వెంటాడుతున్నాయని వాపోయారు. అనకాపల్లి జిల్లాలోని నాన్ షెడ్యూల్డ్ గ్రామాలను షెడ్యూల్డ్ ఏరియాలో చేర్చాలని, నర్సీపట్నం కేంద్రంగా సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఐఎఎస్ అధికారిని కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం ఐదో షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా గౌరవాధ్యక్షులు కె.గోవిందరావు, పివిటిజి సంఘం కార్యదర్శి కామేశ్వరరావు, కొర్ర రాజు, కొండతాంబలి వెంకటరావు, కొర్ర కొండబాబు, కిల్లో మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పాడేరులో చంద్రబాబు పర్యటన

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం వంజంగిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాడు నేడు (శనివారం) పర్యటించనున్నారు. అంతర్జాతీయ గిరిజన దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. పర్యటనలో భాగంగా తొలుత మోదుకొండమ్మ ఆలయాన్ని సందర్శిస్తారు. అనంతరం గిరిజన సంప్రదాయ వేడుకల్లో పాల్గొంటారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఇదే పర్యటనలో గిరిజనుల ఇళ్లకు వెళ్లి వారి కష్టసుఖాలను చంద్రబాబు స్వయంగా తెలుసుకోనున్నారు. అనంతరం కాఫీ ప్లాంటేషన్ పెంపకందారులతోనూ మాట్లాడుతారు. ఆ తర్వాత లగిసపల్లె వద్ద ఏర్పాటు చేసిన ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొంటారని, ఈ సందర్భంగా గిరిజన ప్రాంతాల్లోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు సిఎం అక్కడి నుంచే శంకుస్థాపన చేయనునట్లు పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో ప్రాజెక్టులకు సంబంధించి పలు సంస్థలతో ఈ సందర్భంగా ఒప్పందాలు కుదుర్చుకోనున్నారని తెలిపారు. అనంతరం కొద్ది సేపు పార్టీ శ్రేణులతో మాట్లాడతారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గిరిజన ప్రాంతాల్లో చేపట్టిన, చేపట్టబోయే ప్రాజెక్టులను వివరిస్తూ.. రహదారు అనుసంధానం కోసం 2,404 కోట్ల ఖర్చు చేయనున్నట్లు, వచ్చే ఐదేళ్లలో 2,075కుపైగా ఆదివాసీ గిరిజన గ్రామాలకు రోడ్లు, వంతెనలతో అనుసంధానించనున్నట్లు పేర్కొన్నారు. ఐటిడిఎ చింతూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను 100 పడకలకు ఆసుపత్రిగా మార్చడం, సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, కేఆర్ పురం, శ్రీశైలం ఐటిడిఎ ప్రాంతాల్లో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణాల కోసం రూ.50 కోట్లు చొప్పున ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు. జల్ జీవన్ మిషన్‌లో భాగంగా గిరిజన ప్రాంతాల్లో 13,816 ఆవాసాలకు మంచినీటి సరఫరా కోసం 2,373 కోట్లు పనులు చేపట్టినట్లు, గిరిజన ప్రాంతాల్లో రెసిడెన్షియల్ పాఠశాలల్లో భవనాలను వసతి గృహాలుగా మార్చేందుకు రూ.150 కోట్లును ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు.


బాలోత్సవ భవన్‌లో పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వి శ్రీనివాసరావు, వై కేశవరావు, వి కృష్ణయ్య, ఎం హరిబాబు, వి నాగరాణి తదితరులు

20 లక్షల ఎకరాల భూసేకరణకు సిద్ధమైన ప్రభుత్వం

- ఎపి కౌలు రైతు సంఘం పూర్వ కార్యదర్శి వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో మొత్తం 20 లక్షల ఎకరాలను పరిశ్రమల పేరుతో కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుందని ఎపి రైతు సంఘం పూర్వ కార్యదర్శి, కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి శ్రీనివాసరావు తెలిపారు. విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో '2013 భూసేకరణ చట్టంలో ఏముంది?' అనే పుస్తకాన్ని శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు చట్టాలతో నిమిత్తం లేకుండా రైతును మభ్యపెట్టి, భయపెట్టి ఇష్టానుసారంగా రెండు పంటలు పండే భూములు లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నారని చెప్పారు. భూమి రైతులకు ఊరికే రాలేదని, వారి హక్కు అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య పోరాటానికి ముందు బ్రిటీష్‌వారు భూములపై రైతులకు హక్కులు ఇవ్వలేదన్నారు. ఇందుకు ఎన్నో పోరాటాలు సాగించినట్లు తెలిపారు. భూముల కోసం తెలంగాణ సాయుధ పోరాటం, అనేకచోట్ల జమిందార్లకు వ్యతిరేకంగా పోరాటాలు జరిగాయన్నారు. కృష్ణా జిల్లాలోని చల్లపల్లి జమిందారుకు వ్యతిరేకంగా భూ పోరాటం చేస్తే ఎన్‌టిఆర్ సిఎం అయిన అనంతరం 'భూ సమారాధన' పేరుతో భూములపై రైతులకు హక్కులు కల్పించినట్లు చెప్పారు. ఈ రకంగా ఏళ్ల తరబడి పోరాడి సాధించుకున్న భూములను ఒక్క కలం పోటు, ఒక్క నోటిఫికేషన్‌తో ఎటువంటి ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా, కార్పొరేట్లకు ఎక్కడ భూమి కావాలంటే అక్కడ సేకరించి ఇవ్వడానికి ప్రభుత్వం పూనుకోవడం దుర్మార్గం, నేరమని పేర్కొన్నారు. మన ఆర్థిక వ్యవస్థ వ్యవసాయం పునాదిగా ఉందన్నారు. వ్యవసాయంపై ఆదాయం పెరిగితే కొనుగోలు శక్తి పెరుగుతుందని, పరిశ్రమలు పెరుగుతాయని, ఫలితంగా ఉపాధి అభిస్తుందని తెలిపారు.

వ్యవసాయాన్ని ఫణంగా పెట్టి, పరిశ్రమలు పెడతామని చెప్పి, భూములు తీసుకుని పరిశ్రమలు పెట్టకుండా, బ్యాంకుల్లో తనఖా పెట్టి రుణాలు తీసుకోవడం వల్ల ఫైనాన్స్, రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు పనికొస్తుంది తప్ప ఉత్పత్తి పెరుగుదలకు కాదని రుజువైందన్నారు. ప్రభుత్వం నుంచి భూములు పొంది పరిశ్రమలు ఏర్పాటు చేయని సంస్థలకు నోటీసులిచ్చి భూములు వెనక్కి తీసుకోవాలన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం ప్రభుత్వానికి భూములు అవసరమైతే 70 శాతం మంది ప్రజల ఆమోదం, ప్రైవేటు సంస్థలకు భూములు అవసరమైనే 80 శాతం ప్రజల ఆమోదం తీసుకోవాలన్నారు.

బ్రిటీష్ వాళ్లు రైతులు అభ్యంతరం చెప్పినా బలవంతంగా తీసుకునేవాళ్లని, ఇప్పుడు మళ్లీ 1896 నాటి చట్టాన్ని పునరుద్ధరించే ప్రయత్నంలో భాగంగా రైతులు అభ్యంతరం వ్యక్తం చేసిన భూములు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుందని వెల్లడించారు. రైతులకు, సామాన్యులకు సులభంగా అర్థమయ్యేలా '2013 భూసేకరణ చట్టంలో ఏముంది?', బలవంతంగా భూములు తీసుకోవచ్చా? అనే అంశాలపై వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యాన రూపొందించిన ఈ పుస్తకం వివరించినట్లు చెప్పారు. ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 23 చోట్ల భూసేకరణకు ప్రభుత్వం సిద్ధమైందని, ఈ ప్రాంతాల్లోని బాధిత రైతులకు, న్యాయవాదులతో ముఖాముఖి కార్యక్రమం ఈ నెల 10న విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతుల వాదనలు విని వారికి అవసరమైన న్యాయ సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు వై కేశవరావు, రాష్ట్ర అధ్యక్షులు వి కృష్ణయ్య, కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం హరిబాబు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ వి నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

వైజాగ్ లో మరో కోల్డ్ స్టార్ సెంటర్ ఏర్పాటు

విశాఖ : కోల్డ్‌స్టార్ లాజిస్టిక్స్ విశాఖపట్నంలో తన రెండవ అత్యాధునిక పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించినట్టు ప్రకటించింది .ఆంధ్రప్రదేశ్‌లో ఇది తమ కంపెనీ రెండవ కేంద్రమని పేర్కొంది.. మెరైన్, ఫార్మాస్యూటికల్స్, ఎఫ్ ఎంసీజీ రంగాలకు, లాస్ట్-మైల్ డెలివరీని సేవలను అందిస్తుందని ఆ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సమీర్ వర్మ తెలిపారు. "వైజాగ్ ఒక కీలక సముద్రయాన, ఫార్మాస్యూటికల్ హబ్‌గా స్థిరపడింది. తాజా సముద్ర ఉత్పత్తుల ఆహారం, ఎఫ్ ఎంసీజీ కోసం నిజ-సమయ డెలివరీల డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో, 3500 ప్యాలెట్ల సామర్థ్యంతో మా కొత్త కేంద్రం విశాఖపట్నంలో వస్తువుల రవాణాను సులభతరం చేయడానికి సన్నద్ధమై ఉంది." అని సమీర్ పేర్కొన్నారు.

ఎంపిలకు విశాఖ ఉక్కు పట్టదా

మొదటి పేజి తరువాయి

విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణకు కృషి చేస్తారని ఇక్కడి ప్రజలు ఆశించారు. దానికి భిన్నంగా కూటమి ఎంపీల తీరు ఉంది. తక్షణమే ఈ ప్రాంత ప్రజాప్రతినిధుల బృందం ప్రధాని మోడీని కలిసి విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేయాలి. సొంత గనులు కేటాయించాలని కోరాలి. నాడు విశాఖ ఉక్కు కర్మాగారం ఏర్పాటు కోసం ఎంపీలంతా పాటుపడ్డారు. ఇప్పుడున్న ఎంపీలు ప్రైవేటుకు ఊడిగం చేస్తున్నారు. ' అని ఇఎఎస్ శర్మ అన్నారు.

ప్రైవేటు కోసం ఎందుకింత ఆరాటం : ఎం జగ్గునాయుడు

విశాఖ ఉక్కుకు సొంత గనులు సాధిస్తామని వాగ్దానం చేస్తే ఇక్కడి ప్రజలు నమ్మి రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో ఎంపీగా శ్రీభరత్‌ను గెలిపించారని, ఆయన ప్రజల నమ్మకాన్ని ఆయన వమ్ము చేశారని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు అన్నారు. 'విశాఖ ఉక్కుకు సొంత గనుల సాధన కోసం చిత్తశుద్ధితో కృషి చేయకపోవడం శోచనీయం. దేశంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు రంగ స్టీల్ ప్లాంట్లకు సొంత గనులు కేటాయించి విశాఖ ఉక్కుపైనే వివక్షత ప్రదర్శించడం దారుణం. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు గనులు, పైపులైన్ల కోసం ఆరాటపడుతున్నారు.' అని ఆయన విమర్శించారు.

ఎస్ఐఆర్‌పై నిరసనల హోరు

మొదటి పేజి తరువాయి

అధికారాన్ని ఇసి స్వాధీనం చేసుకుంటోందని ఆందోళన వ్యక్తం చేశారు. మైనార్టీలు, ఇతర ఎంపిక చేసిన గ్రూపుల వారికి, వలస కార్మికులకు ఓటు హక్కు లేకుండా చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్ మాట్లాడారు. బీహార్ రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో గెలవాలనే ఎత్తుగడతో బిజెపి దాదాపు 65 లక్షల మంది ఓట్లను గల్లంతు చేసిందన్నారు. వీటిలో బడుగు, బలహీన, బిసి, మైనార్టీల ఓట్లే ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ఓట్ల గల్లంతు వ్యవహారంలో ఆ రాష్ట్ర అధికార పార్టీ హస్తం ఉందని తేటతెల్లమైందన్నారు. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా గుంటూరులోని అంబేద్కర్ సెంటర్‌లో సిపిఎం, పౌర సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఓటర్ల రాజ్యాంగ హక్కులను కాలరాసే విధంగా బీహార్‌లో ప్రత్యేక ఓటర్ల సవరణ ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టడం సరికాదన్నారు. ప్రత్యేక హోదా సాధన సమితి నాయకులు అవధానుల హరి, వ్యవసాయ శాస్త్రవేత్త ప్రొఫెసర్ ఎన్.వేణుగోపాలరావు, రేట్‌పేయర్స్ అసోసియేషన్ నాయకులు సదాశివరావు తదితరులు పాల్గొన్నారు. పెదనందిపాడు, తాడేపల్లి, మంగళగిరి తదితర మండల కేంద్రాల్లో నిరసనలు తెలిపారు. కర్నూలులో కలెక్టరేట్ వద్ద ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయి, పశ్చిమగోదావరి జిల్లా కేంద్రం భీమవరంలో నిరసన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ మాట్లాడారు. నరసాపురంలో అంబేద్కర్ సెంటర్లో నిరసన తెలిపారు. ఏలూరులో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, ప్రకాశం జిల్లా ఒంగోలులోని ప్రకాశం భవన్ వద్ద ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మాబు, సిపిఐ ఎంఎల్ (న్యూ డెమోక్రసీ) జిల్లా కార్యదర్శి సిహెచ్.సాగర్, తిరుపతి పాత మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసనలో సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి వందవాసి నాగరాజు. చిత్తూరులో గాంధీ విగ్రహం ఎదుట నిరసనలో సిపిఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు మాట్లాడారు. తిరుపతి జిల్లా పుత్తూరులో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలోని సిపిఎం కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ ప్రసంగించారు.

రూ,10 లక్షల ఎక్స్‌గ్రేషియా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విశాఖపట్టణం ఫిషింగ్ హార్బర్ వద్ద వెల్డింగ్‌షాప్‌లో గ్యాస్ సిలిండర్ పేలి మృతిచెందిన వారి కుటుంబాలకు సిఎం చంద్రబాబునాయుడు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ప్రమాదంలో మృతి చెందిన ముగ్గురికి రూ.10 లక్షల చొప్పున పరిహారం అందించాలని సిఎం అధికారులను శుక్రవారం ఆదేశించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఆయన సూచించారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..
**స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501**కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

కాశ్మీర్ పుస్తకాలపై నిషేధాన్ని ఎత్తివేయండి

- అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ

ప్రజాశక్తి-గుంటూరు

జమ్మూ కాశ్మీర్‌పై రాసిన 25 పుస్తకాలను కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ నిషేధం విధించడాన్ని అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ ఓ ప్రకటనలో ఖండించారు. తక్షణమే నిషేధాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అరుంధతీరాయ్, సూరానీ, సుమంతబోస్ మొదలైన భారతీయ రచయితలు రాసిన పుస్తకాలను నిషేదించడమంటే ఒక చరిత్రను పాతిపెట్టే ప్రయత్నమేనని అన్నారు. భావప్రకటనా స్వేచ్ఛపై దాడి తగదని, బిజెపి పాలనలో ఇటువంటి నిషేధాలు మరింత పెరిగే అవకాశం ఉందని. ఈ నిషేధాలపై సాహిత్య, సాంస్కృతిక సంస్థలు, వామపక్షాలు పోరాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

14 మందికి ఐపిఎస్‌లుగా పదోన్నతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రానికి చెందిన 14 మంది పోలీస్ అధికారులకు ఐపిఎస్‌లుగా పదోన్నతి లభించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఐపిఎస్‌లుగా పదోన్నతులు పొందిన వారిలో బి లక్ష్మీనారాయణ, కె ఈశ్వరరావు, కె చౌడేశ్వరి, ఇ సుప్రజ, కెవి శ్రీనివాసరావు, కె లావణ్యలక్ష్మి, ఎ సురేష్‌బాబు, డి హైమావతి, కె లతా మాధురి, పి వెంకటరత్నం, కె కృష్ణప్రసన్న, ఎం సత్తిబాబు, కరిముల్లా షరీఫ్, పి శ్రీనివాస్ ఉన్నారు.

కీర్తిలాల్స్ కు మరో అవార్డు

హైదరాబాద్ : నగరానికి చెందిన ప్రముఖ వజ్రాభరణ సంస్థ కీర్తిలాల్స్‌కు రిటైల్ జ్యువెలర్ ఇండియా అవార్డ్స్ 2025లో "నేచురల్ డైమండ్ ఇయర్ రింగ్స్ ఆఫ్ ది ఇయర్" ప్రత్యేక అవార్డు లభించింది. ఈ అవార్డును అతిథులైన ప్రమోద్ మెహతా, పులికిట్ మెహతా చేతుల మీదుగా కీర్తిలాల్స్ బిజినెస్ స్ట్రాటజీ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్, అందుకున్నారు. అవార్డు ఆభరణాల హస్తకళ, ఆవిష్కరణలలో కీర్తిలాల్స్ నిబద్ధతకు గుర్తింపుగా నిలిచిందని శాంతకుమార్ తెలిపారు.

హక్కులను హరించే ఉత్తర్వులు రద్దు చేయాలి

- నిరసనలో ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు సాజీ

లెనిన్ సెంటర్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న సాజీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పాఠశాలల్లోకి మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు మినహా ఎవరినీ అనుమతించొద్దని పాఠశాల విద్యాశాఖ, ఇంటర్మీడియట్ విద్య ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు ఆదర్శ్ ఎం సాజీ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యాన విజయవాడలోని లెనిన్ సెంటర్ వద్ద శుక్రవారం జరిగిన నిరసన కార్యక్రమంలో సాజీ, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పి రామ్మోహన్, కె ప్రసన్నకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యాశాఖ విడుదల చేసిన ఈ ఉత్తర్వులు విద్యార్థుల స్వేచ్ఛను, ప్రజాస్వామిక హక్కులను హరించేలా ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలు బయటకు రాకుండా వారి నోరు నొక్కే ప్రయత్నమేనని, ఇది సరికాదన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిపక్షంలో విద్యార్థి సంఘాలతో సంప్రదింపులు జరిపేవారని తెలిపారు. ఎటువంటి రాజకీయాలకు తావివ్వొద్దని చెబుతున్న విద్యాశాఖ పేరెంట్స్ టీచర్స్ పేరుతో చేసేందేమిటని నిలదీశారు. ఎమ్మెల్యేలు, వారి అనుచరులు పాఠశాలల్లోకి వచ్చి సమస్యలు చెప్పినవారిని బెదిరించిన సంఘటనలు కూడా ఉన్నాయని, ఆ సమయంలో విద్యాశాఖ ఎటువంటి చర్యలు చేపట్టిందని ప్రశ్నించారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లోని విద్య వ్యాపారాన్ని, అక్కడ జరిగే అరాచకాలను ఎస్ఎఫ్ఐ, ఇతర విద్యార్థి సంఘాలు అడ్డుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చిన ఘటనలు అనేకం ఉన్నాయని వెల్లడించారు. ఈ ఉత్తర్వులతో ప్రైవేట్ విద్యాసంస్థల వ్యాపారం, అన్యాయాలను బయటకు తీసే అవకాశం లేకుండా పోతుందని, వారి దోపిడీ పెంచుకునేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య స్వేచ్ఛను హరించేలా ఉన్న ఈ ఉత్తర్వులను వెనక్కు తీసుకొని పాఠశాలల్లో ప్రజాస్వామిక వాతావరణం ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా పెద్దయెత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ వెంకటేశ్వరరావు, ఎల్‌జె నాయుడు, సిహెచ్ వెంకటేష్, సహాయ కార్యదర్శులు భగత్ రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు జ్యోతి, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

మోసగాళ్ల చెర నుంచి రక్షించాలని కోరుతూ సామాజిక మాధ్యమాల్లో విజ్ఞప్తి చేస్తున్న తెలుగు విద్యార్థులు (ఫైల్ ఫొటో)

తెలుగు రాష్ట్రాల యువతను రక్షించాలి

- కేంద్రమంత్రి జయశంకర్‌కు సిపిఎం ఎంపి జాన్ బ్రిట్టాస్ లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సిపిఎం ఎంపి జాన్ బ్రిట్టాస్

అంతర్జాతీయ మోసగాళ్ల బారినపడ్డ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన యువతను రక్షించేందుకు చర్యలు తీసుకోవాలని సిపిఎం రాజ్యసభ సభ్యులు జాన్ బ్రిట్టాస్ కేంద్రప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు కేంద్ర విదేశాంగశాఖ మంత్రి జయ్‌శంకర్‌తో పాటు థాయిలాండ్, మయన్మార్‌లలోని భారత రాయబారులకు శుక్రవారం ఆయన లేఖ రాశారు. ఉద్యోగప్రకటన ద్వారా అంతర్జాతీయ మోసగాళ్లకు ఆకర్షితులై థాయిలాండ్, మయన్మార్‌లలో చేరుకొని అక్కడే చిక్కుకున్నారని వివరించారు. అత్యంత బాధాకరమైన పరిస్థితుల్లో తప్పిపోయారని పేర్కొన్నారు. ఉద్యోగాల పేరుతో టెలిగ్రామ్ ఛానెల్ ద్వారా యువతను ఆకర్షించి వారిని థాయిలాండ్ తరలించారని, అక్కడి నుంచి కొంతమంది మయన్మార్ తీసుకెళ్లి నిర్బంధించారని పేర్కొన్నారు. వారిని అక్కడ బందీలుగా ఉంచి బలవంతంగా చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు ఉపయోగించడంతో పాటు చిత్రహింసలకు గురిచేస్తున్నారని తెలిపారు.దీంతో ఆ యువకుల కుటుంబాలు తీవ్ర వేదనలో ఉన్నాయని పేర్కొన్నారు. సమయం గడిచే కొద్దీ ఆ యువకుల ప్రాణాలకు ముప్పు ఉంటుందని తెలిపారు. ఈ విషయాన్ని యుద్ధ ప్రాతిపదికన తీసుకొని ఆ దేశాలతో దౌత్య ప్రయత్నం చేసి బాధిత కుటుంబాలకు ఉపశమనం కలించాలని కోరారు.. దేశంలో మోసపూరిత నియామకాలు, అక్రమ రవాణా కార్యకలాపాలను అరికట్టడానికి అవగాహన ప్రచార కార్యాక్రమాలతో పాటు ఆన్‌లైన్ నియామక వేదికలను నిశితంగా పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆ యువకులు పడుతున్న ఇబ్బందులను వీడియో, ఫోటోగ్రాఫిక్ ఆధారాలను లేఖతో పాటు జతచేశారు.

నేడు, రేపు మోస్తరు నుంచి భారీ వర్షాలు

- విపత్తుల నిర్వహణ సంస్థ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దక్షిణ కోస్తాంధ్ర నుంచి ఉత్తర శ్రీలంక వరకూ ద్రోణి కొనసాగుతోందని, దీని ప్రభావంతో రాష్ట్రంలో అక్కడక్కడా పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డి ప్రఖర్ జైన్ తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండటంతోపాటు, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన కోరారు. మరోవైపు వచ్చే బుధవారం నాటికి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. శనివారం నాడు ప్రకాశం, కర్నూలు, నంద్యాల, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. ఆదివారం నాడు ఏలూరు, కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు.

అవినీతి అనకొండకు ప్రభుత్వ పెద్దల అండ

- టిడిపి హయాంలోనే మూడు ఎసిబి కేసులు
- కాసుల కోసం గత కేసులు మాఫీ చేశారనే ఆరోపణలు

ప్రజాశక్తి - పార్వతీపురం

గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్‌శాఖలో అవినీతి అనకొండ చీఫ్ ఇంజనీర్ ఎస్.శ్రీనివాస్‌ను టిడిపి, వైసిపి ప్రభుత్వాలు పెంచి పోషించాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. వైసిపి ప్రభుత్వ హయాంలో ఐదేళ్లపాటు గిరిజన సంక్షేమశాఖ చీఫ్ ఇంజనీర్‌గా పని చేసిన ఎస్.శ్రీనివాస్‌ను టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అదే పోస్టులో ఎలా కొనసాగించారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అవినీతి అనకొండ లాంటి ఉన్నతాధికారిని గిరిజన సంక్షేమ శాఖ చీఫ్ ఇంజనీర్‌గా కొనసాగింపు వెనుక ఉత్తరాంధ్రకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు, మంత్రుల సిఫార్సులు ఉన్నాయనే ప్రచారం జరుగుతోంది. గురువారం విజయవాడలోని గిరిజన సంక్షేమ భవన్‌లో కాంట్రాక్టర్ కృష్ణంరాజు నుంచి రూ.25లక్షలు లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు శ్రీనివాస్ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన ఏకలవ్య మోడల్ పాఠశాలల నిర్మాణ పనులకు సంబంధించి రూ. 35.5 కోట్ల బిల్లులు మంజూరు చేయడానికి రూ.ఐదు కోట్లు లంచం కావాలని డిమాండ్ చేశారు. గత్యంతరం లేక కాంట్రాక్టర్ తొలి విడత కింద రూ.25 లక్షలు అందజేశారు. మలి విడత కింద మరో రూ. 25లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో ఎసిబి అధికారులను ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఎసిబి అధికారులు శ్రీనివాస్‌ను పట్టుకున్నారు.

టిడిపి ప్రభుత్వంలోనే మూడు ఎసిబి కేసులు

గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖలో ఎఇ నుంచి చీఫ్ ఇంజనీర్ స్థాయి ఎస్.శ్రీనివాస్ ఎదిగారు. తన ఉద్యోగ ప్రస్థానంలో ఎక్కువగా పార్వతీపురం, సీతంపేట ఐటిడిఎల పరిధిలో పనిచేశారు. 2001, 2014లో ఆయనపై ఎసిబి కేసులు నమోదయ్యాయి. ఎసిబి కేసులున్నా విశాఖపట్నం గిరిజన సంక్షేమ సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా అన్న శ్రీనివాస్‌ను వైసిపి ప్రభుత్వం అదనపు బాధ్యతలతో చీఫ్ ఇంజనీర్‌గా నియమించింది. 2024లో టిడిపి కూటమి ప్రభుత్వం కూడా ఆయనను అదే పోస్టులో కొనసాగించింది. ఆయన అదే పోస్టులో కొనసాగడం వెనుక కొందరు ఉత్తరాంధ్ర మంత్రులు, ఎమ్మెల్యేల సిఫార్సులు ఉన్నట్లు సమాచారం. ఈ నెలాఖరులో ఉద్యోగ విరమణ చేయనున్న శ్రీనివాస్‌పై ఎసిబి కేసులు రద్దు చేస్తూ జూలై 31న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం వెనుక మంత్రాంగం నడిచినట్లు తెలుస్తోంది. మరో రెండేళ్ల పాటు తనను కొనసాగించాలని ఇటీవల ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్న సమయంలో మూడోసారి ఎసిబికి చిక్కారు.

ఎలా కొనసాగించారు

వైసిపి ప్రభుత్వంలో పని చేసిన అవినీతి అధికారులను టిడిపి ప్రభుత్వంలో కొనసాగించబోమని సిఎం చంద్రబాబు నాయుడు గొప్పగా చెప్పి ఇప్పుడు ఎసిబి అధికారులకు చిక్కిన గిరిజన సంక్షేమ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్‌ను గత ఏడాదిన్నర కాలం పాటు ఎలా కొనసాగించారు? సంక్షేమ శాఖలో రూ.1300 కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఇటీవల గిరిజన సంక్షేమ శాఖ మంత్రి తెలిపారు. అయితే రూ.35కోట్ల బిల్లులు మంజూరు చేయడానికి ఐదు కోట్ల రూపాయల లంచం డిమాండ్ చేస్తే మొత్తం అభివృద్ధి పనులకు ఎంత కమీషన్లు వసూలు చేస్తున్నారో విచారణ జరిపించాలి.

- రేగు మహేష్, ఎస్‌టి ఉద్యోగుల సంఘం న్యాయ సలహాదారు

గిరిజన స్పెషల్ డిఎస్‌సి ప్రకటించాలి

- ఆదివాసీ యువగళం జీపుజాతా ముగింపు సభలో నాయకులు
- పాడేరు ఐటిడిఎ వద్ద గోచీలతో మహాధర్నా

ప్రజాశక్తి - పాడేరు టౌన్ (అల్లూరి జిల్లా)

తాము అధికారంలోకి వస్తే జిఒ-3కు ప్రత్యామ్నాయ జిఒ తీసుకువస్తామని ప్రతిపక్షనేతగా ఇచ్చిన హామీని నేడు చంద్రబాబు నిలబెట్టుకోవాలని ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స, ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి సాధన కమిటీ జిల్లా చైర్మన్ కె.కాంతారావు డిమాండ్ చేశారు. ఆదివాసీలకు శత శాతం రిజర్వేషన్‌పై శనివారం ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని సిఎం స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. షెడ్యూల్డ్ ఏరియాలోని ఉద్యోగాలన్నీ ఆదివాసీలకు చెందేలా శత శాతం రిజర్వేషన్ చట్టం చేయాలని ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి సాధన కమిటీ, ఆదివాసీ నిరుద్యోగుల సంఘం ఆధ్వర్యాన ఈ నెల ఒకటి నుంచి సాగిన ఆదివాసీ యువగళం జీపుజాతా శుక్రవారం పాడేరులో ముగిసింది. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు ఐటిడిఎ గేటు ఎదుట గోచీలతో మహాధర్నా నిర్వహించారు. అంతకుముందు ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ నుంచి ఐటిడిఎ వరకు గోచీలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఐటిడిఎ గేటు ఎదుట ప్రధాన రహదారిపై ధర్నా చేశారు.

పాడేరు ఐటిడిఎ గేటు వద్ద గోచీలతో ధర్నా చేస్తున్న ఆదివాసీలు

ఐటిడిఎ పిఒ లేకపోవడంతో పాడేరు సిఐ దీనబంధు కలుగజేసుకుని ఎపిఒ వెంకటేశ్వరరావును మహాధర్నా వద్దకు తీసుకు వచ్చి నాయకులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. తమ డిమాండ్లను నెరవేర్చాల్సిందేనని ఆందోళనకారులు పట్టుబట్టారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ధర్నాను కొనసాగించారు. అనంతరం కలెక్టర్‌కు తమ సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా అప్పలనర్స, కాంతారావు మాట్లాడుతూ.. మెగా డిఎస్‌సిలోని షెడ్యూల్డ్ ఏరియా పోస్టుల మినహాయింపునకు టిఎసిలో తీర్మానం చేసి గవర్నర్‌కు సిఫార్సు చేయాలని కోరారు. మెగా డిఎస్‌సితో ఆదివాసీ నిరుద్యోగులకు తీరని నష్టం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీల ఉద్యోగాల రక్షణకు పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. ఈ కార్యక్రమానికి ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి సాధన కమిటీ జిల్లా కన్వీనర్ ధర్మన్న పడాల్ అధ్యక్షత వహించారు. ఈ మహా ధర్నాకు పాడేరు ఏజెన్సీ నలుమూలల నుంచి ఆదివాసీ యువత, నిరుద్యోగులు, విద్యార్థులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్పెషల్ డిఎస్‌సి సాధన కమిటీ, ఆదివాసీ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గంగా - కావేరి ఎక్స్‌ప్రెస్‌లో మంటలు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

చాప్రా నుంచి చెన్నై వెళ్తున్న గంగా - కావేరి ఎక్స్‌ప్రెస్ రైలులో మంటలు చెలరేగాయి. రైల్వే సిబ్బంది అప్రమత్తం కావడంతో పెను ప్రమాదం తప్పింది. నెల్లూరు స్టేషన్ దాటి మనుబోలు రైల్వేస్టేషన్ సమీపం రాగానే ఇంజన్ వెనుక భాగంలోని బోగి నుంచి పొగలు వచ్చాయి. గ్యాంగ్‌మ్యాన్ గుర్తించి మనుబోలు స్టేషన్‌కు సమాచారం అందించారు. వెంటనే రైల్వే సిబ్బంది అప్రమత్తమై మనుబోలు- చెర్లోపల్లి వద్ద రైలును నిలిపేశారు. బోగి కింద భాగంలో బ్రేక్ పట్టివేయడంతో రాపిడి కారణంగా మంటలు వచ్చినట్లు రైల్వే అధికారులు పేర్కొన్నారు. బ్రేకులు సరిచేసిన తర్వాత రైలు బయలుదేరింది.

వంగర తహశీల్దార్ సస్పెన్షన్

ప్రజాశక్తి-వంగర (విజయనగరం జిల్లా)

విజయనగరం జిల్లా వంగర మండలం ఇన్‌ఛార్జ్ తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ తహశీల్దార్ హెచ్.రమణారావును జిల్లా కలెక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సస్పెండ్ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. రమణారావు విధి నిర్వహణలో ఉండగా.. కార్యాలయంలోనే మద్యం సేవించి, నేలపై నిద్రపోయినట్లు వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చిన కథనాల నేపథ్యంలో కలెక్టర్ స్పందించి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. వంగర మండలానికి ఇన్‌ఛార్జ్ తహశీల్దార్‌గా, రాజాం తాహశీల్దార్ రాజశేఖర్‌కు అదనపు బాధ్యతలను అప్పగించారు. ఈ వ్యవహారంపై విచారణాధికారిగా కెఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మురళిని నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

ఈతకెళ్లి ఇద్దరు విద్యార్థులు మృతి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల (ప్రకాశం జిల్లా)

ఈతకెళ్లి ప్రమాదవశాత్తు ఇద్దరు విద్యార్థులు మృతి చెందిన సంఘటన ప్రకాశం జిల్లా పెద్దదోర్నాల మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జమ్మిదోర్నాల గ్రామానికి చెందిన పులుకూరి పవన్ (14), పులుకూరి అద్భుత్‌కుమార్ (16), మరో ముగ్గురు విద్యార్థులతో కలిసి గ్రామానికి సమీపంలో ఉన్న చిన్నగుడిపాడు చెరువులో ఈతకు వెళ్లారు. పవన్, అద్భుత్ కుమార్ ఈత కొట్టేందుకు చెరువులోకి దిగారు. అక్కడలోతు ఎక్కువగా ఉండడంతో వారిద్దరూ నీటిలో మునిగిపోయారు. ఒడ్డున ఉన్న వీరి స్నేహితులు గమనించి భయంతో పరుగులు తీసి విషయాన్ని సమీపంలో ఉన్న గ్రామస్తులకు తెలిపారు. స్థానికులు అక్కడకు చేరుకొని చెరువులోకి దిగి ఇద్దరిని ఒడ్డుకు చేర్చారు. అప్పటికే వారిద్దరూ మృతి చెందారు. పవన్ పెద్దదోర్నాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి, అద్భుత్ కుమార్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు.

పాడేరులో లక్ష ఎకరాల్లో కొత్త కాఫీ ప్రాజెక్టు

- ఆమోదం తెలిపిన ప్రభుత్వం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అల్లూరి సీతారామరాజు జిల్లా, ఐటిడిఎ పాడేరు ప్రాజెక్టు పరిధిలో లక్ష ఎకరాల్లో కొత్త కాఫీ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఈ మేరకు గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి ఎంఎం నాయక్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. నూతన కాఫీ ప్రాజెక్టులో భాగంగా కాఫీ సాగుకు అనుకూలంగా ఉన్న 40 వేల ఎకరాలతోపాటు, మరో 60 వేల ఎకరాల్లోనూ వచ్చే ఐదేళ్లలో కాఫీ మొక్కలను పెంచేందుకు జిల్లా కలెక్టరు రూపొందించిన ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. ప్రస్తుతం 25 వేల ఎకరాల్లో మాత్రమే ఇక్కడ కాఫీ పంటను గిరిజనులు సాగు చేస్తున్నారు. 2015-16 నుంచి ఈ ప్రాజెక్టు ప్రారంభించగా, 2023-24కు ముగిసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తుతం ఉన్న ప్రాజెక్టును పునరుద్ధరిస్తూ లక్ష ఎకరాలకు విస్తరించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని గతంలో ఆదేశించడంతో అధికారులు ఈ మేరకు ప్రాజెక్టు రూపకల్పన చేశారు. ఇందుకు మొత్తం రూ.202.19 కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేశారు. కాఫీ పంట 2026-27లో 10 వేల ఎకరాలు, 2027-28లో 10 వేల ఎకరాలు, 2028-29లో 20 వేల ఎకరాలు, 2029-30లో 30 వేల ఎకరాలు, 2030-31లో మరో 30 వేల ఎకరాల్లో పంటను విస్తరించాలని ప్రతిపాదించారు. కాఫీ, మిరియాల సాగులో గిరిజన రైతులకు ఎకరాకు రూ.80 వేల నుంచి రూ.1.30 లక్షలు ఆదాయం పొందడమే లక్ష్యమని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

వ్యవసాయ ప్రయోగశాలలకు ఎన్ఎబిఎల్ గుర్తింపు

- వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ రంగంలో నాణ్యతా ప్రమాణాలను బలోపేతం చేసే దిశగా తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ప్రయోగశాలలు, పరీక్షా కేంద్రాలకు నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ లాబొరేటరీస్ (ఎన్ఎబిఎల్) సంస్థ గుర్తింపు లభించిందని వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీరావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గుర్తింపు లభించిన ప్రయోగశాలల్లో బాపట్ల (ఎరువుల నియంత్రణ ప్రయోగశాల), నెల్లూరు (జీవ, సేంద్రియ ఎరువుల నియంత్రణ ప్రయోగశాల) కర్నూలు (పురుగు మందుల పరీక్షా కేంద్ర ప్రయోగశాల) ఉన్నాయని తెలిపారు. ఎన్ఎబిఎల్ గుర్తింపు రావడం రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయశాఖకు గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రయోగశాలల సిబ్బందిని ఆయన అభినందించారు.

స్వచ్ఛతా అవార్డుల్లో విశాఖ పోర్టుకు ప్రథమ స్థానం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

విశాఖపట్నం పోర్టు అథారిటీ స్వచ్ఛతా పక్వాడా అవార్డ్స్-2024లో దేశంలో మొదటి స్థానంలో నిలిచి విశాఖ ఖ్యాతిని జాతీయ స్థాయిలో నిలిపింది. పోర్ట్స్, షిప్పింగ్ అండ్ వాటర్‌వేస్ మంత్రిత్వ శాఖ నిర్వహించిన ఈ పోటీలో స్వచ్ఛత, పారిశుధ్య కార్యక్రమాల్లో విశేష కృషి చేసినందుకు ఈ అవార్డు విశాఖ పోర్టుకు దక్కింది. సదరు మంత్రిత్వ శాఖ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం 'స్వచ్ఛతా కీ భాగీదారీ, సంపూర్ణ స్వచ్ఛత' కార్యక్రమాలను విశాఖ పోర్టు సమర్థవంతంగా నిర్వహించినట్టు పోర్టు కార్యదర్శి టి.వేణుగోపాల్ తెలిపారు. పెద్ద ఎత్తున నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమాలు, మొక్కలు నాటడం, గోడలపై చిత్రలేఖనం, పాఠశాలలో అవగాహనా కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలను పోర్టు చేపట్టిందని, 15 సంవత్సరాలుగా మునిగిపోయి ఉన్న పడవలను తొలగించి ఫిషింగ్ హార్బర్‌లో మెగా క్లీనప్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టిందన్నారు. స్వచ్ఛతలో విశాఖపట్నం పోర్టు దేశంలోనే ప్రథమ స్థానంలో నిలవడంపై పోర్ట్ చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు ఆనందం వ్యక్తం చేశారు. అధికారులకు, సిబ్బందికి, కార్మికులకు అభినందనలు తెలిపారు.

ఈ పోటీల్లో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ పోర్టు అథారిటీ ద్వితీయ స్థానం, ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ తృతీయ స్థానం పొందాయి.

హంద్రీనీవా కాలువ సామర్థ్యం పెంపు

- మంత్రి పయ్యావుల కేశవ్

ప్రజాశక్తి-ఉరవకొండ

టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపు హంద్రీనీవా కాలువ సామర్థ్యాన్ని రెండింతలు పెంచామని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. శుక్రవారం అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలంలో ఆయన పర్యటించారు. గ్రామ సమీపంలోని హంద్రీనీవా కాలువను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. తాను అధికారంలోకి వస్తే మూడు నెలల్లో హంద్రీనీవా పనులు ప్రారంభిస్తామని 2019 ఎన్నికలకు ముందు మాజీ ముఖ్యమంత్రి జగన్ ఉరవకొండకు వచ్చిన సందర్భంగా చెప్పారని, ఇది నమ్మి ప్రజలు అధికారం ఇస్తే ఐదేళ్లలో ఒక తట్ట మట్టి కూడా హంద్రీనీవాలో తీయలేదని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది లోపు ఆరు మోటర్ల నుంచి 12 మోటర్లకు నీటిని వాడుకునేలా కాలువను రెండింతల సామర్థ్యానికి పెంచామని తెలిపారు. ప్రస్తుతం హంద్రీనీవా మెయిన్ కెనాల్‌ను పూర్తి చేశామని, తర్వాత పిల్ల కాలువల మరమ్మతులు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ వెంకటేశులు, నాయకులు పాల్గొన్నారు.

భాస్కర్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డికి నోటీసులు

ప్రజాశక్తి- పులివెందుల టౌన్

టిడిపి నాయకుడు విశ్వనాథరెడ్డిని ఇటీవల ఫోన్‌లో బెదిరించిన కేసులో వై.ఎస్.భాస్కర్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డికి పులివెందుల పోలీసులు 41-ఎ నోటీసులు జారీ చేశారు. శుక్రవారం పులివెందుల పోలీసులు హైదరాబాద్ వెళ్లి ఇద్దరికీ నోటీసులు అందజేశారు. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో వీరిద్దరూ నిందితులుగా ఉన్న విషయం తెలిసిందే. పులివెందుల మండల ఉపాధ్యక్షుడు, తుమ్మలపల్లికి చెందిన విశ్వనాథరెడ్డి ఇటీవల బిటెక్ రవి సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ నేపథ్యంలో భాస్కర్‌రెడ్డి, శివశంకర్ రెడ్డి, ఎంపి అవినాష్ రెడ్డి పిఎ రాఘవరెడ్డి, తుమ్మలపల్లి గ్రామానికి చెందిన గంగాధర్‌రెడ్డి తనను తీవ్ర స్థాయిలో బెదిరించినట్లు విశ్వనాథ రెడ్డి ఫిర్యాదు చేశారు. ఫోన్ కాల్ డేటా ఆధారాలను పులివెందుల పోలీసులకు అందజేశారు. వీరందరిపైనా పోలీసులు ఈ నెల ఐదున కేసులు నమోదు చేశారు. అయితే, వివేకా హత్య కేసులో నిందితులుగా ఉన్న భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి హైదరాబాద్‌లోనే ఉండాలని కండిషన్ బెయిల్ ఉన్నందువల్ల పులివెందుల పోలీసులు అక్కడికి వెళ్లి 41-ఎ నోటీసులు అందజేశారు. రెండు, మూడు రోజులలో వివరణ ఇవ్వాలని నోటీస్‌లో పేర్కొన్నారు.

నర్మదా బయో-కెమ్ లిమిటెడ్

ఆంధ్రప్రదేశ్ మరియు ఇతర రాష్ట్రాలలో ఈ క్రింది 100% నీటిలో కరిగే ఎరువుల మిశ్రమాన్ని దిగుమతి చేసుకుని విక్రయించాలని మేము భావిస్తున్నామని తెలియజేయడానికి మేము సంతోషిస్తున్నాము.

క్రసం.	ఉత్పత్తి పేరు
1	NPK 19:19:19
2	NPK 20:20:20
3	NPK 13:40:13
4	NPK 15:15:30 + TE
5	NPK 11:44:11 +TE

దిగుమతి చేసుకున్న డబ్ల్యూఎస్ఎఫ్ వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ నెం.ఎస్.ఓ. 2900(ఇ) తేది 24.10.2015 లో పేర్కొన్న విధంగా ఎరువుల నియంత్రణ ఆదేశం (ఎఫ్‌సిఓ), 1985 కు ఖచ్చితంగా అనుగుణంగా ఉంది: నోటిఫికేషన్ నెం. ఎస్.ఓ.4120(ఇ) తేది 30-12-2017 ద్వారా సముచితంగా సవరించబడింది.

ఇంపోర్ట్ అండ్ మార్కెటింగ్ ద్వారా

నర్మద బయో-కెమ్ లిమిటెడ్

కార్యాలయం : 29-6-31, గ్రౌండ్ ఫ్లోర్, నక్కల్ రోడ్డు, సూర్యారావుపేట, విజయవాడ (గ్రా), విజయవాడ (అర్బన్) (మం), విజయవాడ (డివి), ఎన్‌టిఆర్ (జిల్లా)

HDFC BANK
We understand your world

నమోదిత కార్యాలయం : హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోవర్ పారెల్ (పశ్చిమం), ముంబాయి-400013 మరియు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, 1వ అంతస్తు, I-తింక్ టెక్నో క్యాంపస్, కంజూర్ మార్గ్ (తూర్పు), ముంబాయి-400042 వద్ద ఉన్న రిటైల్ పోర్ట్ ఫోలియో నిర్వహణగా దాని కార్యాలయం ఒకటి.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌కి తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విక్రయానికి సంబంధించిన విక్రయ సమాచారం మరియు బహిరంగ నోటీసు.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ ("బ్యాంకు") యొక్క దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు బ్యాంకుకు తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విక్రయానికి సంబంధించి, రుణం/ఓవర్‌డ్రాఫ్ట్ స్వభావంలో క్రెడిట్ సౌకర్యాలను పొందడం కోసం దీని ద్వారా తెలియజేయబడుతుంది.

అంగీకరించిన లోన్ నిబంధనల ప్రకారం బకాయిలను తిరిగి చెల్లించడంలో రుణగ్రహీతల నిరంతర డీఫాల్ట్ కారణంగా, దిగువ రుణ ఖాతాలు అపరాధ స్థితిలో ఉన్నాయని బ్యాంకు ఈ రుణగ్రహీతలకు అనేక నోటీసులు జారీ చేసింది, దిగువ పేర్కొన్న తేదీలో తుది విక్రయ నోటీసుతో సహా, బ్యాంక్ ప్లెడ్జ్‌ను చేయించిన మరియు దిగువ ఖాతాలలో మొత్తం బకాయిలను తిరిగి చెల్లించడానికి రుణగ్రహీతకు 7 రోజుల సమయం ఇచ్చింది. విఫలమైతే బ్యాంక్ ఈ విషయంలో తదుపరి నోటీసు జారీ చేయకుండా తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను విక్రయించడానికి స్వేచ్ఛ ఉంటుంది. రుణగ్రహీతలు నిర్లక్ష్యానికి గురయ్యారు మరియు సరియైన చెల్లింపులు చేయడంలో విఫలమయ్యారు, కాబట్టి రుణ ఒప్పందం ప్రకారం బ్యాంకు తన హక్కులను వినియోగించుకోవడంలో ప్లెడ్జీగా రుణగ్రహీతల నుండి బ్యాంకుకు చెల్లించాల్సిన బకాయిలను రికవరీ చేయడానికి **16 ఆగస్టు, 2025**న లేదా ఆ తర్వాత సెక్యూరిటీలను విక్రయించాలని/డిస్పోస్ చేయాలని నిర్ణయించింది. రుణగ్రహీతలు మార్జిన్ అవసరంలో మరింత లోపాన్ని సృష్టించడానికి స్టాక్ మార్కెట్‌లో అస్థిరత కారణంగా ఎప్పుడైనా తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విలువ మరింత పడిపోతే, ఈ విషయంలో తదుపరి నోటీసు లేకుండా బ్యాంకు తన అభీష్టానుసారం తాకట్టు పెట్టిన సెక్యూరిటీని క్యాలెండర్ రోజు ఒకటి (1) లోపు విక్రయిస్తుంది. రుణగ్రహీతలు ఏదైనా మిగిలిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి, తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను విక్రయించడం ద్వారా వచ్చిన మొత్తాన్ని సర్దుబాటు చేసిన తర్వాత బ్యాంకుకు బాధ్యత వహిస్తారు.

క్ర సం.	లోన్ అకౌంట్ నెం.	రుణగ్రహీతల పేరు	06 ఆగస్టు, 2025 నాటికి బకాయి మొత్తం	విక్రయ నోటీసు తేది
1	XXXX1112	సాయి బాబు వెకనూరు	11,376.50	07-08-2025
2	XXXX1156	రాధకృష్ణ మూర్తి దైవాల	56,751.08	07-08-2025
3	XXXX1606	వి వి కిరణ్	9,37,042.10	07-08-2025
4	XXXX0190	రమేష్ వి కె ఎన్ పూసర్ల	2,369.92	07-08-2025
5	XXXX5087	పంచల వీర రాఘవేంద్ర రావు	25,048.36	07-08-2025
6	XXXX4597	నిర్మల హృదయ కోసూరి	19,70,906.66	07-08-2025
7	XXXX0390	వేణు పాలడుగు	2,061.64	07-08-2025
8	XXXX0102	పిన్నమనేని వీరయ్య చౌదరి	1,890.56	07-08-2025
9	XXXX3359	కె.వేణుగోపాల్ రాజు	7,68,162.78	07-08-2025
10	XXXX6739	కోసూరి రాధ రుక్మిణి	6,252.96	07-08-2025
11	XXXX4112	వల్లూరి వెంకట నాగేశ్వర ప్రేమ్ రాజు	2,03,758.20	07-08-2025
12	XXXX9565	వెంకట సత్యనారాయణ రాజు కలిదిండి	33,310.53	07-08-2025
13	XXXX4039	వెంకట రాజేంద్రప్రసాద్ ఎమ్	19,179.02	07-08-2025
14	XXXX7946	చిరంజీవి లాల్ అగ్రవాల్	20,13,987.62	07-08-2025
15	XXXX7072	దేవాదుల వెంకటేశ్వర్లు	3,254.64	07-08-2025
16	XXXX4756	యానాది లూకె ఆనంద్	1,23,727.82	07-08-2025
17	XXXX5471	రాజ రాజేశ్వరి అనంతపల్లి	53,530.00	07-08-2025
18	XXXX8541	విజయ కుమార్ ఎమ్	7,307.83	07-08-2025
19	XXXX1981	జెట్టి కల్పన	2,58,861.21	07-08-2025
20	XXXX3337	శ్రావణ్య చందు	4,50,457.00	07-08-2025
21	XXXX6258	పద్మజ చక్కా	9,46,965.00	07-08-2025
22	XXXX3972	మైలపల్లి సునీత	8,60,380.83	07-08-2025
23	XXXX5673	రౌతు తనూజ	2,50,719.73	07-08-2025
24	XXXX9852	షేక్ గొహర్	88,591.11	07-08-2025
25	XXXX3008	గోర్లి ఎల్ అరుణ కుమారి	9,97,930.82	07-08-2025
26	XXXX9000	ఎమ్.ఆర్.వికాస్ చౌహాన్	50,300.52	07-08-2025
27	XXXX4051	పవన్ కుమార్ వట్టిపల్లి	9,00,031.63	07-08-2025
28	XXXX1397	నితిన్ విజయ్ సత్వాని	8,49,091.29	07-08-2025
29	XXXX0376	ఎమ్ బి రాజేష్ కుమార్	37,799.69	07-08-2025
30	XXXX2452	కొండూరి సూర్య ప్రభాకరరావు	5,21,851.57	07-08-2025
31	XXXX2617	సూర్ల సత్యనారాయణ	4,17,128.00	07-08-2025
32	XXXX2880	ఉడ్డగిరి వెంకటేశ్వరరావు	2,21,889.73	07-08-2025
33	XXXX2101	అలేఖ్య ధర్మనాల కోట	71,550.72	07-08-2025
34	XXXX2396	రౌతు ఏడుకొండల వెంకట రామరావు	3,81,687.00	07-08-2025
35	XXXX4752	రౌతు శ్యామల సుందరి	2,42,147.00	07-08-2025
36	XXXX9265	టి గుణ ప్రసాద్	2,72,382.56	07-08-2025
37	XXXX9900	పి. సౌమ్య	9,97,716.07	07-08-2025
38	XXXX7993	అలవాల బ్రంహారెడ్డి	82,864.56	07-08-2025
39	XXXX6693	మంచ హరి కృష్ణ	15,97,975.00	07-08-2025
40	XXXX2826	కోడె నాగప్రమ్మ	5,12,725.84	07-08-2025
41	XXXX2056	అనామిక మీన	2,08,050.92	07-08-2025
42	XXXX5479	మల్లెది కనకలక్ష్మి	9,84,365.17	07-08-2025
43	XXXX7195	కరణం సత్యనారాయణ	2,31,257.53	07-08-2025
44	XXXX9527	సీళ్ల వెంకటరమణ	3,29,469.70	07-08-2025
45	XXXX2200	సీలం సత్యవాణి	2,52,558.94	07-08-2025
46	XXXX3415	కవిత భుక్య	9,704.41	07-08-2025
47	XXXX3943	శేఖర్ గుండాల	2,51,761.01	07-08-2025
48	XXXX8614	మాధవ్ కలి ప్రసాద్ దాసరి	24,915.84	07-08-2025
49	XXXX4955	వెలాల హరిహర రావు	5,57,079.69	07-08-2025
50	XXXX7099	నియోటియ అంకిత్	2,46,046.99	07-08-2025
51	XXXX5828	పచ్చిపులుసు వెంకటేశ్వర్లు	5,502.99	07-08-2025
52	XXXX3134	రొక్కం రేణుక	9,89,066.88	07-08-2025
53	XXXX0736	మమ్మిడివర్పు కమలేష్	6,41,303.00	07-08-2025
54	XXXX6663	లోకేష్ కుమార్ కొంజేటి	4,83,361.82	07-08-2025
55	XXXX3155	గాజులపల్లి బ్రంహయ్య ఆచారి	40,971.25	07-08-2025
56	XXXX1615	సబిత ఎన్.	1,52,450.82	07-08-2025
57	XXXX5381	చందు పలేశ్వరరావు	1,18,846.82	07-08-2025
58	XXXX2912	బసవ నాగేశ్వరరావు	6,07,442.50	07-08-2025
59	XXXX6742	సీలం రాజు	1,20,965.82	07-08-2025

తేది : 09.08.2025| ప్రదేశం : ఆంధ్రప్రదేశ్ సం/- హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

సమావేశంలో మాట్లాడుతున్న డివైఎఫ్ఐ కార్యదర్శి రామన్న

జాబ్ కేలండర్ కోసం పోరాడుదాం

- డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామన్న

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.రామన్న విమర్శించారు. డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సమావేశాలలో రెండో రోజు శుక్రవారం కాకినాడలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో కొనసాగింది. డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు ఎంవి.రమణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రామన్న మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను భర్తీ చేయాలని, జాబ్ కేలండర్‌ను తక్షణమే ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో జాబ్ కేలండర్ కోసం డివైఎఫ్ఐ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తుందని తెలిపారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని కోరారు. రాష్ట్రంలో గంజాయి విలయతాండవం చేస్తోందన్నారు. యువతను నిర్వీర్యం చేస్తున్న మాదకద్రవ్యాలను అరికట్టేందుకు డివైఎఫ్ఐ పని చేస్తోందని తెలిపారు. క్రీడల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడి గ్రామ స్థాయి నుంచి క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించాలని కోరారు. రాష్ట్రంలో రోజురోజుకూ అవినీతి పెరుగుతోందన్నారు. రాబోయే రోజుల్లో సమస్యలపై మరిన్ని పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు కిరణ్, పిచ్చయ్య, రమేష్, అబ్దుల్లా, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

వైసిపిపై కోపాన్ని వైఎస్ఆర్ విగ్రహాలపై చూపొద్దు

- ఎపిసిసి అధ్యక్షులు షర్మిల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కూటమి ప్రభుత్వం.. వైసిపిపై ఉన్న కోపాన్ని వైఎస్ఆర్ విగ్రహాలపై చూపించడం తగదని ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. వైసిపికి వైఎస్ఆర్‌కు ఏం సంబంధం అని శుక్రవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ గాంధీ సెంటర్‌లో వైఎస్ఆర్ విగ్రహాన్ని తొలగించడం దుర్మార్గమన్నారు. ఈ చర్యను ఎపిసిసి పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ఆర్ మరణానంతరం నాటి ప్రభుత్వం గాంధీ సెంటర్‌లో వైఎస్ఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిందన్నారు. వైఎస్ఆర్ విగ్రహం చుట్టూ వైసిపి వేసుకున్న అక్రమ సెట్టింగులను తొలగిస్తే అభ్యంతరం లేదని, వైఎస్ఆర్ విగ్రహాన్ని తొలగించడాన్ని చూస్తూ ఊరుకునేది లేదని అన్నారు. తొలగించిన విగ్రహాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని, లేకపోతే ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

ఎస్‌బిఐ ఫలితాలు భళా

- క్యూ1లో రూ. 19,160 కోట్ల లాభాలు
- పెరిగిన నికర వడ్డీ ఆదాయం

న్యూఢిల్లీ: దేశంలోనే అతి పెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ఆర్థిక సంవత్సరం 2025- 26 జూన్ పిఎటిపిఎ ముగిసిన మొదటి త్రైమాసికం (క్యూ1) మొండి బాకీలను కట్టడి లో ఉంచడం తో పాటు వడ్డీ ఆదాయం పెరగడం బ్యాంకు మెరుగైన ఆర్థిక ఫలితాలకు ప్రధాన మద్దతును ఇచ్చాయి. ఈ నేపథ్యంలో గడిచిన త్రైమాసికంలో ఆ బ్యాంకు నికర లాభాలు 12.4 శాతం పెరిగి రూ. 19,160.44 కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో రూ. 17,035.16 కోట్ల లాబాలు ఆర్జించది. మార్కెట్ అంచనాలైన రూ. 17,095 కోట్లను అధిగమించింది.

గడిచిన క్యూ1లో

నికర వడ్డీ ఆదాయం 0.1 శాతం శాతం తగ్గి రూ. 41,072 కోట్లకు చేరింది. గత ఏడాది రూ. 41,126 కోట్లుగా ఉంది. వడ్డీ ఆదాయం 5.8 శాతం పెరిగి రూ. 1,17,996 కోట్లకు చేరింది. గత ఏడాది రూ. 1,11,526 కోట్ల వడ్డీ ఆదాయం చోటు చేసుకుంది. గడిచిన క్యూ1 లో ఇతర ఆదాయం 55.4 శాతం గణనీయంగా పెరిగి రూ. 17,345 కోట్లకు చేరింది. గత ఏడాది ఇది రూ. 11,162 కోట్లుగా ఉంది. స్థూల నిరర్థక ఆస్తుల 1.83 శాతంగా, నికర నిరర్థకఆస్తులు 0.47 శాతంగా ఉన్నాయి. రుణాల జారీ 11.8 శాతం పెరిగి రూ. 41.91 లక్షల కోట్లకు, డిపాజిట్లు 8.7 శాతం పెరిగి రూ. 53.28 లక్షల కోట్లకు చేరాయి.

కోకో బోర్డు ఏర్పాటు చేయాలి

- ఎపి కోకో రైతు సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

రాష్ట్ర కోకో బోర్డు ఏర్పాటు చేయాలని ఎపి కోకో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఏలూరులోని అన్నే భవనంలో ఎపి కోకో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొల్లు రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కోకో రైతుల సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు ఆమోదించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు, రిటైర్డ్ డిజిపి ఎబి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో పది వేల ఎకరాలకు సంబంధించిన కోకో రైతులతో రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాల వారీగా డైరెక్టర్లను నియమించుకొని నాబార్డు ద్వారా రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్‌పిఒ) ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ ఎఫ్‌పిఒ ఏర్పాటుపై ఈ నెల 25 తర్వాత పెదవేగి మండలం విజయరాయిలో రాష్ట్ర స్థాయి అవగాహనా సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. కోకో రైతు ఉత్పత్తిదారుల సంస్థలో కోకో రైతులంతా భాగస్వాములు కావాలని కోరారు. రాష్ట్రంలో సంపదను సృష్టించే పంటగా కోకో ఉందని, ఈ నేపథ్యంలో కొబ్బరి బోర్డులా రాష్ట్ర కోకో బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎపి కోకో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ.. కిలో కోకో గింజలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ధర రూ.500ను క్రమేపీ తగ్గిస్తూ రూ.350కు కొనుగోలు చేయడం వల్ల రైతులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కంపెనీలు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకొని విదేశీ కోకో గింజల దిగుమతులు నిలుపుదల చేసి, దేశీయంగా కోకో గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ధర వచ్చేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కోకో గింజల ధర తగ్గింపుపై అన్ని జిల్లాల్లో కలెక్టర్లకు, ఉద్యాన శాఖ జిల్లా అధికారులకు వినతిపత్రాలిచ్చి ఆందోళనలు చేపట్టాలని సమావేశం నిర్ణయించిందని తెలిపారు. ధర తగ్గింపుపై జరుగుతున్న ఆందోళనల్లో కోకో రైతులందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఎపి కోకో రైతు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు సింహాద్రి గోపాలకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగంటి అచ్యుతరామయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శులు కొప్పిశెట్టి ఆనంద వెంకటప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎపి కోకో రైతు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎబి.వెంకటేశ్వరరావు

సునీతతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి

తప్పు చేసిన వారికి శిక్ష పడాలి

- మాజీ మంత్రి వివేకా కుమార్తె సునీత

ప్రజాశక్తి-పులివెందుల టౌన్ (వైఎస్ఆర్ జిల్లా)

కడప ఎంపి వైఎస్.అవినాష్‌రెడ్డిని చిన్నపిల్లాడిగా చూశామని, అతనే వివేకానందరెడ్డి హత్యకు కారణమవుతాడని ఊహించలేదని, సాక్షులను లేకుండా చేయడానికి ప్రయత్నిస్తున్నారని, తప్పు చేసిన వారికి శిక్ష పడాలని వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె సునీత పేర్కొన్నారు. వివేకా 74వ జయంతి సందర్భంగా వైఎస్ఆర్ జిల్లా పులివెందులలో ఆయన సమాధి వద్ద సునీత దంపతులు శుక్రవారం నివాళులర్పించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. వివేకా హత్యకు ఆదినారాయణరెడ్డి, సతీష్‌రెడ్డి, బిటెక్ రవి కారణమని ఒక లేఖను రాసి సంతకం పెట్టమని వైఎస్.అవినాష్ అడిగారన్నారు. అప్పుడు పోలీసులను బెదిరించి సాక్ష్యాలన్నీ తుడిపేసింది మీరు కాదా? అని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సిట్ అధికారులను మార్చారన్నారు. న్యాయస్థానం చొరవతో కేసును సిబిఐకి అప్పగించడం జరిగిందని తెలిపారు. సిబిఐ అధికారులు విచారణ చేయకుండా అడ్డుకొని వారిపైనే కేసులు పెట్టారన్నారు. ఇప్పుడు జడ్‌పిటిసి ఎన్నికల సందర్భంగా మళ్లీ బెదిరించాలని చూస్తున్నారని తెలిపారు.

సునీతతో ఆదినారాయణరెడ్డి భేటీ

వైఎస్.వివేకానందరెడ్డి కుమార్తె సునీతతో జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి భేటీ అయ్యారు. జడ్‌పిటిసి ఉప ఎన్నికల సందర్భంగా శుక్రవారం పులివెందులకు ప్రచార నిమిత్తం వచ్చిన ఆదినారాయణరెడ్డి... వైఎస్.వివేకా ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం సునీతతోపాటు ఆమె భర్త రాజశేఖర్‌రెడ్డి, తల్లి సౌభాగ్యమ్మతో భేటీ అయ్యారు. జడ్‌పిటిసి ఉప ఎన్నికల్లో కూటమి అభ్యర్థి గెలుపు కోసం మద్దతు ఇవ్వాలని కోరారు. ఉప ఎన్నికల నేపథ్యం, వివేకా హత్య కేసు న్యాయస్థానంలో విచారణ చివరి దశలో ఉన్న సమయంలో వీరిద్దరి భేటీ చర్చనీయాంశమైంది.

టారిఫ్‌లతో మార్కెట్ల తిరోగమనం

- 2020 నాటి స్థాయి వరస నష్టాలు
- సెన్సెక్స్765 పాయింట్ల పతనం

ముంబయి: ట్రంప్ టారిఫ్ లతో భారత మార్కెట్లు బెంబె లెత్తుతున్నాయి. వరుస నష్టాలతో ఇన్వెస్టర్లను కలవరపెడుతున్నాయి. మరోవైపు ఎఫ్ఐఐ లు వరుసగా తరలిపోతున్నాయి. ఈనేపథ్యంలోనే శుక్రవారం సెషన్ లో బీఎస్ఈ సెన్సెక్స్ ఏకంగా 765.47 పాయింట్లు (0.95 శాతం) తగ్గి 79,857.79 కు పడిపోయింది. నిఫ్టీ 232.85 పాయింట్లు (0.95 శాతం) పతనమై 24,363.30 వద్ద ముగిసింది. దీంతో వరసగా ఆరవ వారం లోను నష్టాలు నమోదయ్యాయి. ఇది 2020 కోవిడ్ కాలం తర్వాత అత్యధిక వరస నష్టాల రికార్డు నమోదయ్యింది. భారత ఎగుమతులపై ట్రంప్ 50 శాతం సుంకాలను విధించడం ఇన్వెస్టర్ల ను తీవ్ర ఆందోళనకు గురి చేసింది. వారాంతం సేషన్ లో రూ. 5 లక్షల కోట్ల సంపదఆవిరయ్యింది. ఎన్టీపీసీ, టైటాన్, ట్రెంట్ సూచలు సానుకూలంగా నమోదయ్యాయి. భారతి ఎయిర్‌టెల్, టాటా మోటార్స్, ఎంఅండ్ ఎం అధిక నష్టాలను చవి చూశాయి.

సంపాదకీయం

భూ సంతర్పణ!

మహిళలు రాష్ట్రంలో కొన్ని కేటగిరీల బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చునన్న విషయం తప్ప బుధవారంనాడు జరిగిన మంత్రిమండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ప్రజలకు హానికరమైనవీ, జనం సొత్తును సంపన్నులకు కట్టబెట్టేవి కావడం దారుణం. ఒకవైపు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతుండగానే రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లు, వాటికి అవసరమైన లైన్లు ఏర్పాటుకోసం రుణం తీసుకోవాలని నిర్ణయించడం ప్రజాభిప్రాయాన్ని తృణీకరించడమే! స్మార్ట్‌మీటర్ల ఏర్పాటుతో పాటు, అందుకు అవసరమైన ఇతర పనులను పూర్తి చేసేందుకు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుండి ఎపిఎస్‌పిడిసిఎల్ రూ.3,544.57 కోట్లు, ఎపిసిపిడిసిఎల్ రూ.1,029.37 కోట్ల రూపాయల రుణం తీసుకునేందుకు కేబినెట్ అనుమతించింది. తద్వారా ఆర్‌డిఎస్‌ఎస్ అమలు వేగవంతం అవుతుందని మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారంటే దాని అర్థం స్మార్ట్ మీటర్ల బిగింపు ఇంకా వేగంగా జరుతుందనే! రాష్ట్రంలో ఐటీ, ఐటిఇఎస్ కంపెనీలకు ఎకరం 99 పైసలకే భూములు అప్పగించేందుకు ఎపి ల్యాండ్ ఇన్సెంటివ్ ఫర్ టెక్ హబ్(లిఫ్ట్) పాలసీని ఆమోదించడం భూ పందేరానికి గేట్లెత్తడమేగాక సంపన్నులకు జనం సొత్తును అప్పనంగా అప్పగించడం తప్ప వేరు కాదు. 99 పైసలకు కనీసం చాక్లెట్ కూడా లభించకపోయినా పారిశ్రామికవేత్తలకు మాత్రం ఎకరం భూమిని సర్కారు అందజేయడం ప్రపంచంలోని ఎనిమిదో వింతే అవుతుంది. దాన్ని సమర్థించుకోవడానికి బెంగళూరు,హైదరాబాద్, గుర్గావ్ వంటి నగరాల్లో భూముల ధరలు విపరీతంగా పెరిగాయని, ట్రాఫిక్ రద్దీ, వ్యయాలు పెరుగుతున్నందున ఐటీ కంపెనీలు ఇతర చోట్ల ఏర్పాటు చేసుకోవాలని ఆలోచన చేస్తున్నాయని చెప్పుకొచ్చారు. ఎపిఐఐసి ద్వారా 30 వేల ఎకరాల భూములను సేకరించడం కోసం రూ.7500 కోట్ల రుణాన్ని సేకరించాలని నిర్ణయించడం మరీ విచిత్రమైన విషయం. అంటే ప్రభుత్వం అప్పు చేసి సన్న చిన్నకారు రైతులను అదిలించి, బెదిరించి భూములు గుంజుకొని వాటిని కంపెనీలకు కట్టబెడుతుందన్నమాట. కాకుల్ని కొట్టి గద్దలకు వేయడమంటే ఇదే కదా! ఒక గుడిసె వేసుకుని జీవిస్తామంటే పేదలకు ఇంటి జాగా కానీ, పొట్ట నింపుకోవడానికి కొద్దిగా సాగు భూమికానీ ఇవ్వడానికి మనసొప్పని ప్రభుత్వం ధనికులపట్ల మాత్రం ఉదారంగా వ్యవహరిస్తోంది. అలాగే రాష్ట్రంలో 22 చోట్ల పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న హోటళ్లు, రిసార్ట్స్ నిర్వహణ, కార్యకలాపాలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించడమూ సంపన్నులకు అది కూడా తమ అనుయాయులకు మేలు చేయడానికే!

మహిళలకు స్వాతంత్ర్య దినోత్సవం నాటి నుంచి ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామనడం హర్షణీయం. 'స్త్రీ శక్తి'గా నామకరణం చేసిన ఈ పథకం ద్వారా పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మాత్రమే పరిమితం చేశారు. మహిళలకు ఉచిత ప్రయాణ నిర్ణయం చేసిన సమయంలోనే మంత్రివర్గం మద్యం దుకాణాల్లో పర్మిట్ రూమ్స్‌కు అనుమతినివ్వడం, బార్లు తెరిచే సమయాన్ని కూడా రాత్రి అదనంగా గంట పెంచుతూ నిర్ణయం తీసుకోవడం సమాజానికి నష్టదాయకం. చేనేత కార్మికులకు సంబంధించిన మగ్గాలకు 200, పవర్ లూమ్‌కు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, చేనేత ఉత్పత్తులపై 5 శాతం జిఎస్టి రాయితీ, హెయిర్ కటింగ్ సెలూన్లకు అందించే ఉచిత విద్యుత్‌ను 150 నుంచి 200 యూనిట్ల వరకు పెంచడం, మీడియా ప్రతినిధులకు అక్రిడిటేషన్ అందించేందుకు కొత్త మార్గదర్శకాలు రూపొందించడం వంటివి కొన్ని సానుకూల నిర్ణయాలు. రాష్ట్రంలోని ప్రకృతి వనరులు ప్రజలందరివీ. అలాగే రాష్ట్ర ఖజానాకు చేరే సొమ్ము ప్రజలనుండి వసూలు చేసిందే. కనుక రాష్ట్ర మంత్రివర్గం ప్రజలందరికీ మేలు చేసే నిర్ణయాలు చేయాలి. ప్రత్యేకించి పేదలకు ప్రయోజనకరమైన రీతిలో వ్యవహరించాలి. లేకపోతే ఈ ప్రభుత్వం 'కొందరిదే'నని ప్రజలు తప్పక అర్థం చేసుకుంటారు.

మహనీయుల మాట

పెట్టుబడిదారీ వ్యవస్థ బలపడే కొద్దీ ఆర్థిక సంక్షోభాలు ఏర్పడతాయి. నిరుద్యోగం, దారిద్ర్యం పెరుగుతాయి.

- కారల్ మార్క్స్

Karl Marx

బీహార్‌లో ఎన్నికల సంఘం ఘరానా మోసం

వ్యాఖ్య

ఎన్నికల సంఘం (ఎలక్షన్ కమిషన్–ఇ.సి) తాజాగా విడుదల చేసిన అడ్వర్టయిజ్‌మెంట్ల హడావుడి పచ్చి కపటత్వానికి పరాకాష్టగా వుంది. బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందుగా తాను చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓట్ల పరిశీలన(సర్)లో అందరినీ కలుపుకుని పోతున్నట్టు చాటుకునేందుకే అది ఉద్దేశితమైంది. ఈ ప్రక్రియలో అన్ని రాజకీయ పార్టీలూ పాల్గొంటున్నాయని ఆ అడ్వర్టయిజ్‌మెంట్ చెబుతున్నది. ఇప్పటి వరకూ దేశంలో తీసుకువచ్చిన ఎన్నికల సంస్కరణలన్నీ ఇ.సి, రాజకీయ పార్టీల భాగస్వామ్యంతోనే జరిగాయి. ఆఖరుకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎం.సి.సి) కూడా రాజకీయ పార్టీల ఏకాభిప్రాయం ప్రాతిపదికతోనే రూపొందింది. ఎం.సి.సి కి ఎలాంటి రాజ్యాంగ ఆధారం లేకున్నా ఈ పద్ధతికి వున్న బలం, ధృఢత్వం వల్ల దాని అమలుకు సవాళ్లు లేకుండా పోయాయి.

బీహార్‌లో సర్ నేపథ్యంలో జాతీయ పార్టీలన్నీ ఇ.సి తో చర్చలు జరిపినా ఈ భారీ కసరత్తు చేపట్టబోతున్నట్టు కనీస సూచనగా కూడా చెప్పింది లేదు. కనుక ఇ.సి చెబుతున్నట్టు ఇది అందరి భాగస్వామ్యంతో నడుస్తున్నదనడం కన్నా సత్యదూరం మరేమీ వుండదు.

ఏమైనా, ఈ విషయంలో మొదటి దశలో ఇ.సి ఒక బూటక లక్ష్యం వెల్లడించిన తీరులోనే తేలిపోయింది. ఇది అత్యంత ఆందోళన కలిగించేదని. ఇది ఏ విధంగానూ పున:పరిశీలన కానే కాదు. నిజానికిది మొత్తం తిరగదోడే తతంగం. స్వతంత్ర భారత దేశంలో ప్రజాస్వామ్యాన్ని పాదుకొల్పిన తీరు మౌలికంగా వయోజన ఓటింగు హక్కు ప్రాతిపదిక పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి గొప్ప నమూనాగా తీర్చిదిద్దబడింది. మొదటి ఎన్నికల కమిషనర్ దీనికి రెండు ప్రాథమిక కొలబద్దలపై వాస్తవ రూపమిచ్చారు. మొదటిది–సర్వజనులకూ ఓటు హక్కు ఇవ్వడం. రెండవది–ఓటర్ల జాబితా రూపకల్పన బాధ్యత ఎన్నికల సంఘానిది తప్ప వ్యక్తిగతంగా ఆ ఓటర్లపై వుంచకపోవడం. రాజ్యాంగంలోని 326వ అధికరణం సార్వత్రిక ఓటు హక్కు కల్పించాలని స్పష్టంగా చేస్తున్న నిర్దేశం వల్లనే ఇది జరిగింది.

ప్రస్తుత ఇ.సి పరమ పవిత్రమైందిగా చెబుతున్న 2003 ఓట్ల సవరణలో కూడా ఓటర్ల నుంచి పౌరసత్వ ఆధారం ప్రత్యక్షంగా అడిగింది లేదు. ఇ.సి పాత రికార్డులు, ఆ కాలపు మీడియా నివేదికలు ఈ వాస్తవానికి నిదర్శనంగా వున్నాయి. కానీ సర్ ప్రక్రియ కృత్రిమంగా సృష్టించిన పేరు గనకే ఈ రికార్డులలో ఎక్కడా కనిపించదు. అది సమగ్రమైంది కాదు, స్థూలమైందీ కాదు. ఇది పౌరసత్వాన్ని నిరూపించే బాధ్యత ఓటరుపై మోపుతున్నది. మొదటి నుంచి అనుసరిస్తున్న ప్రాథమిక సూత్రాలకే ఇది వ్యతిరేకం.



బీహార్‌లో సర్ కసరత్తు ఇప్పటి వరకూ అస్తవ్యస్తంగా జరిగినట్టు మీడియా కథనాలు చెబుతున్నాయి. సరైన విశ్వసనీయ ఆధారాలు కూడా లేకుండానే జరిపించేశారు. అకస్మాత్తుగా పారదర్శకత లేకుండా ముగించేశారు. ఈ నేపథ్యంలో చూస్తే సర్ ఒక మోసపూరిత వ్యవహారంగా చెప్పవలసి వుంది. ఇదే సందర్భంలో ఒక్క కొత్త ఓటైనా చేరినట్లు ఇ.సి చెప్పలేదు. ఇది ఏ విధంగా చూసినా అడ్డగోలు తతంగమే. సుప్రీం కోర్టు చెప్పినట్టు విస్తృతంగా ఓట్ల చేర్పు గాక 'సామూహిక తొలగింపు' కోసమే చేసిందన్న మాట. కనుక బీహార్‌లో ఓటు చేసే హక్కు అన్న రాజ్యాంగ హక్కును కాపాడుకోవడం కోసం పోరాటం సాగించేందుకు ముందుకు సాగండి.

PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

పౌరసత్వ బాధ్యత ఎక్కడ?

పౌరసత్వాన్ని నిరూపించుకోవాల్సిన బాధ్యత ఏ సమయంలోనూ ఓటరుపై పెట్టింది లేదు. 326వ అధికరణాన్ని గనక లోతుగా పరిశీలిస్తే ఓటు హక్కు సార్వత్రిక కల్పనపై తప్ప పౌరసత్వంపై వక్కాణింపు ఇవ్వలేదు. ఓటర్ జాబితాల పరిశీలన నిరంతరం జరుగుతుంటుంది. ఆ విధంగా తాజా పర్చే ప్రక్రియకూ భరోసా వుంటుంది. ప్రస్తుత ఇ.సి పరమ పవిత్రమైందిగా చెబుతున్న 2003 ఓట్ల సవరణలో కూడా ఓటర్ల నుంచి పౌరసత్వ ఆధారం ప్రత్యక్షంగా అడిగింది లేదు. ఇ.సి పాత రికార్డులు, ఆ కాలపు మీడియా నివేదికలు ఈ వాస్తవానికి నిదర్శనంగా వున్నాయి. కానీ సర్ ప్రక్రియ కృత్రిమంగా సృష్టించిన పేరు గనకే ఈ రికార్డులలో ఎక్కడా కనిపించదు. అది సమగ్రమైంది కాదు, స్థూలమైందీ కాదు. ఇది పౌరసత్వాన్ని నిరూపించే బాధ్యత ఓటరుపై మోపుతున్నది. మొదటి నుంచి అనుసరిస్తున్న ప్రాథమిక సూత్రాలకే ఇది వ్యతిరేకం.

జులై 27న ఇ.సి విడుదల చేసిన పత్రికా ప్రకటన మేరకు 7.24 కోట్ల నమోదు (ఎన్యూమరేషన్) పత్రాలు సేకరించబడ్డాయి. ఈ పేర్లు మాత్రమే రిజిస్టర్‌లో చోటు పొందుతాయి. కానీ 2025 జూన్ 24న సర్ ప్రారంభించిన రోజున రాష్ట్ర ఓటర్ల జాబితాలో 7.89 కోట్ల ఓట్లు వున్నాయి. మిగిలిన వారు చనిపోయారనీ (22 లక్షల మంది) తమ నివాసాన్ని శాశ్వతంగా మార్చుకోవడమో లేక ఆచూకీ తెలియకపోవడమో (36 లక్షలు) జరిగిందనీ, ఒకటి కన్నా ఎక్కువ చోట్ల నమోదైనారనీ (7 లక్షలు) ఇ.సి చెబుతున్న మాట. తక్కిన వారు కారణమేదైనా ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఇష్టపడటం లేదని (వీరి సంఖ్య చెప్పడం లేదు) అంటున్నది. సర్ ఉత్తర్వు ప్రకారం ఈ 65 లక్షల మందికి ఓటర్ల జాబితా డి.ఇ.ఆర్ లో చోటు వుండదు.

అంత వేగంగా ఎలా తేల్చారు?

నిజంగా ఇంత పెద్ద సంఖ్య చాలా ఆందోళన కలిగిస్తుంది. 2020 ఎన్నికలలో బీహార్ ఓటర్ల సంఖ్య 7.36 కోట్లయితే 2025లో అంతకన్నా తక్కువగా వుంటుందన్న మాట. గత రికార్డులను బట్టి చూస్తే ఇది అత్యంత అసాధారణ పరిణామం. అదే అనేక ప్రశ్నలు లేవనెత్తుతుంది. ఎవరైనా సరే శాశ్వతంగా రాష్ట్రం నుంచి వలస వెళ్లిపోయారని నిర్ధారించే ముందు ఒక్కొక్కరి విషయమై క్షుణ్ణంగా విచారణ జరపాల్సిన అవసరం వుండదా? కేవలం 30 రోజులలో 36 లక్షల మంది వ్యక్తులు శాశ్వతంగా వలస పోయారని విచారణ చేయడం ఎలా సాధ్యమవుతుంది? బీహార్‌కు చెందిన వలస కార్మికులపై చేసిన ఒక అధ్యయనం ప్రకారం వారిలో 90 శాతం మందికి ఈ ఫారాలు సమర్పించడం మాట అటుంచి అసలు సర్ గురించి తెలియనే తెలియదు.

ఇక పెద్ద సంఖ్యలో చనిపోయినట్టుగా ప్రకటించిన వారి విషయానికి వస్తే 2025 సంపూర్ణ జాబితాలో ప్రస్తావనే లేకుండా దీన్ని ఎలా నిర్ధారిస్తారన్నది కూడా ప్రశ్న. ఒక్కసారి గనక అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా మొత్తం డి.ఇ.ఆర్ ప్రచురించినట్టయితే ఇది మరింత స్పష్టమవుతుంది. తీవ్రమైన తేడాలున్నట్టు అర్థమవుతుంది.

ఇ.ఆర్ లెక్క తీవ్ర తేడా

జాబితా ప్రామాణికత గురించి ఒక అంచనాకు రావడానికి వీలుగా ప్రముఖ సెఫాలజిస్టు యోగేంద్ర యాదవ్ ఓటరు జనాభా నిష్పత్తి (ఇ.ఆర్) అనేది రూపొందించారు. జులై నెల మొదట్లోనే బహుళ పార్టీల ప్రతినిధివర్గం కలుసుకున్నప్పుడు బీహార్ ఓటర్ల జాబితాలో 20 శాతం బూటకమని సి.ఇ.సి ప్రకటించారు. ఆ కారణంగా వాటిని తొలగించాలని సి.ఇ.సి చెప్పిన నేపథ్యంలో ఈ లెక్క అవసరమవుతుంది. అసలు మొత్తం ప్రక్రియ ముగియకుండానే ఇలాంటి నిర్ధారణ ప్రకటించడమంటే దాన్ని ముందే నిర్ణయించారనీ, ఇష్టానుసారం నిర్ణయించారని భావించాల్సి వుంటుంది. జనాభా అంచనాలపై సాంకేతిక బృందం నివేదిక (2019) లోనూ, ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖలు రాష్ట్రాల వారీగా సంవత్సరాలు, వయస్సుల వారీగా జనాభా లెక్కల ప్రాతిపదికన తయారు చేసిన అంచనాలు ఇందుకు అత్యుత్తమమైన ఆధారవనరుగా వుంటాయి. ఇటీవల అంటే జనవరి 2025లో కూడా భారత ప్రభుత్వం, ఇ.సి.ఐ లు ఈ అంకెలనే ఉపయోగించుకున్నాయి. డి.ఇ.ఆర్ లో అర్హులైన ఓటర్ల సంఖ్యను ఆ వయస్సుల వారీ సంఖ్యతో భాగిస్తే ఇ.ఆర్ నిష్పత్తి వచ్చేస్తుంది.

ఈ స్కోరు వంద శాతం వస్తే బాగా చక్కగా సరిపోయినట్టు భావించాలి. 2024లో చూస్తే ఈ అఖిల భారత స్కోరు 99 శాతం వుంది. తేడా ఒక్క శాతమే గనక ఇది ఆరోగ్యకరమైన పరిస్థితి. 97 శాతం స్కోరుతో బీహార్ జాతీయ సగటు కంటే కొంత వెనకబడి వుంది. అంటే ఆ ఓటర్ల జాబితా పెంచడంగాక కొంచెం తగ్గించబడిందని భావించాలి. జూన్ 24న సర్ ప్రకటన వెలువడిన రోజున బీహార్‌లో ఇ.ఆర్ నిష్పత్తి 97 శాతం. అప్పటికి ఇ.సి చెప్పినట్టు సర్ ప్రకారం మరింత కుదించక ముందే అంత తక్కువగా వుందన్నమాట. గత అయిదు ఎన్నికలతో పోలిస్తే ఇది చాలా ఆకస్మికమైన తీవ్రమైన తగ్గుదల. అంతేగాక మిగిలిన అన్ని రాష్ట్రాల కన్నా తక్కువగా వుంది.

సర్‌పై పోరాటమే

సర్ ప్రక్రియ మధ్యలో వుండగా ఇ.సి పున:పరిశీలన నిబంధనలు మార్చింది. తను అడిగిన 11 పత్రాలు ఇవ్వకపోయినా కేవలం తానిచ్చిన దరఖాస్తు ఫారాలు తిరిగి సమర్పించినా సరిపోతుందని మార్చింది. అయితే ఇప్పుడు ఈ తొలగింపులకు కారణాలు వెల్లడించే సమయంలో మనం కోరితే ఆ వివరాలతో పాటు ఆ పత్రాలన్నీ వెల్లడిస్తుందో లేదో చూడాలి.

బీహార్‌లో సర్ కసరత్తు ఇప్పటి వరకూ అస్తవ్యస్తంగా జరిగినట్టు మీడియా కథనాలు చెబుతున్నాయి. సరైన విశ్వసనీయ ఆధారాలు కూడా లేకుండానే జరిపించేశారు. అకస్మాత్తుగా పారదర్శకత లేకుండా ముగించేశారు. ఈ నేపథ్యంలో చూస్తే సర్ ఒక మోసపూరిత వ్యవహారంగా చెప్పవలసి వుంది. ఇదే సందర్భంలో ఒక్క కొత్త ఓటైనా చేరినట్లు ఇ.సి చెప్పలేదు. ఇది ఏ విధంగా చూసినా అడ్డగోలు తతంగమే. సుప్రీం కోర్టు చెప్పినట్టు విస్తృతంగా ఓట్ల చేర్పు గాక 'సామూహిక తొలగింపు' కోసమే చేసిందన్న మాట.

కనుక బీహార్‌లో ఓటు చేసే హక్కు అన్న రాజ్యాంగ హక్కును కాపాడుకోవడం కోసం పోరాటం సాగించేందుకు ముందుకు సాగండి. ఒకవేళ ఇ.సి గనక దాన్ని ఇతర రాష్ట్రాలలో కూడా అమలు చేస్తానని పట్టు పట్టేట్టయితే ఈ పోరాటం దేశ వ్యాపిత పోరాటం అవుతుంది.

/ ఆగస్టు 5 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం /

విద్యా రంగాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

విశ్లేషణ

పోరాడి సాధించుకున్న ప్రాథమిక హక్కులు ప్రమాదంలో పడుతున్నాయి. ప్రభుత్వ బడిలో ఉపాధ్యాయులు మాత్రమే ప్రాథమిక హక్కులపై విద్యార్థులకు అవగాహన కలిగించే పని చేయగలరు. ఈ సమాజం పట్ల బాధ్యతలు పెంచగలరు. కనుక ప్రభుత్వ బడి ద్వారానే రాజ్యాంగ విలువలను రక్షించగలం. ఎస్.టి.ఎఫ్.ఐ. ఇచ్చిన నినాదాన్ని రాబోయే కాలంలో ఉపాధ్యాయులందరూ అందిపుచ్చుకోవాలి. ఉపాధ్యాయులుగా కులం, మతం, ఇతర సంప్రదాయాలను ఇంటికే పరిమితం చేసుకుందాం. బడిలో రాజ్యాంగ విలువలను బోధించి... సమైక్య భారతాన్ని నిర్మించే భావి భారత పౌరులను తయారు చేద్దాం.

విద్య ఒక తరం నుండి మరొక తరానికి జ్ఞానాన్ని, నైపుణ్యాన్ని అందిస్తుంది. అందరికీ విద్య ఎలాంటి తారతమ్య భేదాలు లేకుండా అందించడం పాలకవర్గాల బాధ్యత. కానీ దీనికి భిన్నంగా కొన్ని వర్గాలకు విద్యను దూరం చేసే విద్యారంగ సంస్కరణలను అమలు చేస్తున్నారు. విద్యకు దూరమయ్యే వర్గాలు సైతం ఈ సంస్కరణలు బాగున్నాయని చెప్పడం వెనక సంస్కరణలు అమలు చేస్తున్న వారు విజయం సాధించారా! లేక సంస్కరణ వల్ల దూరవుతున్న వర్గాలు భ్రమలో ఉన్నాయా! జాగ్రత్తగా ఆలోచించాలి.

దేశంలో ఉన్న అభ్యుదయ భావజాలం కలిగిన ఉపాధ్యాయ సంఘాలన్నీ కలిపి స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్.టి.ఎఫ్.ఐ.) స్థాపించాయి. ఎస్.టి.ఎఫ్.ఐ 25 సంవత్సరాలు పూర్తిచేసుకుని రజతోత్సవ మహాసభలను కలకత్తా వేదికగా ఆగస్టు 8,9,10 తేదీల్లో జరుపుకొంటున్నది. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందాం, తద్వారా భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం అనే నినాదంతో ఈ రజతోత్సవ మహాసభలు జరుగుతున్నాయి.

విద్యారంగ కమిషన్‌లు



ఎన్. వెంకటేశ్వర్లు

మన దేశానికి స్వాతంత్ర్యం రావడానికి ముందు ప్రధానంగా మెకాలే విద్యా విధానం అమల్లో ఉన్నది. రంగులో, రూపంలో భారతీయులుగా వున్నా ఆచరణలో బ్రిటిష్ వాళ్ళ లాగా ఉండాలనేది ఈ విద్యా విధానం సారాంశం.

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1948లో రాధాకృష్ణ కమిషన్ ఉన్నత విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని సిఫార్సు చేసింది. 1956 లక్ష్మణ స్వామి మొదలియార్ కమిషన్ వృత్తి విద్యా కోర్సులకు ప్రాముఖ్యత ఇచ్చింది. 1966 కొఠారి కమిషన్ కామన్ స్కూల్ సిస్టమ్, ప్రభుత్వ విద్యా రంగ బలోపేత ఆవశ్యకతను చెప్పింది. 1986 నూతన విద్యా విధానం ఐ.టి రంగానికి ప్రాముఖ్యత ఇచ్చింది. దీనితో పాటు విదేశీ నిధులకు, ప్రైవేటీకరణను బాటలు వేసింది. 1992 రాధాకృష్ణన్ కమిషన్ తర్వాత వచ్చిన సుబ్రమణ్యం కమిషన్ పూర్తి స్థాయిలో అమల్లోకి రాలేదు. 2020 జాతీయ విద్యా విధానం విద్య కార్పొరేటీకరణ, విద్య కేంద్రీకరణ, విద్య మతతత్వీకరణ చేస్తున్నది. కొఠారి కమిషన్ తప్ప మిగిలిన అన్ని కమిషన్లను పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నారు. కామన్ స్కూల్ సిస్టమ్, ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని చెప్పిన కొఠారి కమిషన్‌ని పూర్తిగా అమలు చేయలేదు. కారణం పాలక వర్గాలకు ఉపయోగపడే విద్యా కమిషన్ సిఫార్సులను చాలా వేగవంతంగా, అవసరమైతే నిర్బంధంగా అమలు చేయడానికి పూనుకుంటున్నారు. పాలిత వర్గాలకు ప్రయోజనం చేకూర్చే విద్యా కమిషన్లను అమలు చేయడం లేదు. పాలకవర్గ ప్రయోజనాల కోసమే విద్యా రంగంలో మార్పులు జరుగుతున్నాయి.

లోకజ్ఞానంతో పాటుగా అక్షర జ్ఞానం

స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయింది. ప్రస్తుతం రాష్ట్ర అక్షరాస్యత 67.4 శాతం. ఎస్.సి ల అక్షరాస్యత 60 శాతం. ఎస్.టి ల అక్షరాస్యత 57 శాతంగా ఉంది. మహిళల అక్షరాస్యతా శాతం ఇంకా తక్కువగా ఉంది. చుట్టూ ఉన్న పరిస్థితిని అర్థం చేసుకునే అవగాహన, లోకజ్ఞానంతో పాటు అక్షర జ్ఞానాన్ని కూడా కలిగి ఉండటమే చదువనే నానుడి పోయి, సంతకం పెడితే చాలు. చదువుకున్న వారి కింద లెక్కేస్తున్నారు. జాతీయ విద్యా విధానం–2020 గణాంకాల ప్రకారం రెండు కోట్ల మంది బడి ఈడు కలిగిన పిల్లలు బడి బయట ఉన్నారు. ఇప్పుడు ఐదవ తరగతిలో పరీక్ష పెడతారట. ఫెయిల్ అయితే మెయిన్ స్ట్రీమ్ నుండి పక్కకి పెట్టి, వృత్తి విద్యాకోర్సుల వైపు తరలిస్తారట. అంటే భవిష్యత్తులో చదువుకునే వారి సంఖ్య పెరుగుతుందా, తగ్గుతుందా ఆలోచించండి. ఒకటైతే వాస్తవం. గతంలో ఉన్న మంచిని కాపాడుకోవాలి. చెడుని త్యజించాలి. అలా కాకుండా గతమంతా మంచే అని చెప్పే దుర్మార్గాన్ని ఖండించాలి.

సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామ్య దేశం

1950 జనవరి 26 నుంచి మన దేశంలో రాజ్యాంగం అమలులో ఉంది. దీనికంటే ముందు బ్రిటిష్ వారి ధర్మాలు, న్యాయ సూత్రాలు అమలులో ఉన్నాయి. అంతకంటే ముందు మొఘలుల రాజ్యాంగం, న్యాయ సూత్రాలు అమల్లో ఉన్నాయి. అంతకంటే ముందు గుప్తుల కాలం నాటి రాజ్యాంగం, న్యాయ సూత్రాలు అమలులో ఉన్నాయి. అంతకు ముందు శాతవాహనుల ధర్మాలు, సూత్రాలు అమలులో ఉన్నాయి. ఇవన్నీ లేనప్పుడు ఆటవిక న్యాయం అమలులో ఉంది. ఇప్పుడు భారత దేశంలో ఏ ధర్మాన్ని అమలు చేయాలి? అంటే 1950 జనవరి 26 నుండి అమల్లో ఉన్న రాజ్యాంగ ధర్మాన్ని, న్యాయ సూత్రాలను అమలు చేయాలి. రాజ్యాంగ పీఠికలో సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం ఉండాలని చెప్పుకున్నాం. ఈ ధర్మం అమలు కావాలి. 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా లౌకిక, సామ్యవాద పదాలు చేర్చారు. కనుక వీటిని పట్టించుకోవాల్సిన పని లేదంటారు కొందరు. అయితే ఈ దేశంలో లౌకికత్వంతో పాటు అందరికీ సమాన అవకాశాలు ఉండాలి. ఈ దేశ సంపద ఏ ఒక్క కులం, ఏ ఒక్క మతం ఉత్పత్తి చేసినవి కావు. అందరూ కలిసి కట్టుగా సంపాదించుకున్న సొత్తు. రాజ్యాంగ ధర్మం అమలులో లేకపోతే మరింత స్వేచ్ఛగా కార్పొరేట్లు, సామ్రాజ్యవాద దేశాలు ఈ దేశాన్ని దోచుకోవటానికి అవకాశం ఇచ్చిన వారమవుతాము. 29 రాష్ట్రాలు, భిన్న జాతులు, మతాలు కులాలు కలిగిన భారతదేశాన్ని ఐక్యంగా ఉంచగలిగిన ఏకైక సాధనం భారత రాజ్యాంగం. భారత రాజ్యాంగ ధర్మాన్ని అమలు చేయడం ద్వారా మాత్రమే ఈ దేశం సమిష్టిగా, సమైక్యంగా ఉంటుంది.

విద్య ప్రభుత్వ బాధ్యత

జాతీయ విద్యా విధానం–2020 అమల్లోకి వచ్చిన తర్వాత వేగంగా ఈ విద్యా కమిషన్ అమలు చేసిన రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ అగ్ర భాగాన ఉంది. తమిళనాడు, కేరళ లాంటి రాష్ట్రాలు అందరికీ చదువుకునే అవకాశాన్ని, ప్రశ్నించే తత్వాన్ని, శాస్త్రీయ దృక్పథాన్ని బలహీనపరిచే విద్యా విధానం మాకు అవసరం లేదని తెగేసి చెబుతున్నాయి. కానీ మన రాష్ట్రంలో ప్రభుత్వాలు, పాలకులు ఎవరైనా విద్యారంగ సంస్కరణలు వేగంగా అమలు చేస్తున్నారు. దీని పర్యవసానంగా 12,572 ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారిపోయాయి. 5000 ఫౌండేషన్ స్కూళ్లలో కూడా ఒక్క ఉపాధ్యాయుడే పని చేస్తున్నారు. అంటే 20 వేల ప్రాథమిక పాఠశాలలో ఒక్క ఉపాధ్యాయుడితోనే బోధన జరుగుతుంది. ఇక్కడ చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య వచ్చే అవకాశం లేదు. రెండు లక్షల మంది ఉపాధ్యాయుల కేడర్ స్ట్రెంత్‌లో నేడు 1లక్ష 52 వేల మంది మాత్రమే పని చేస్తున్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో 9.8 శాతం నుండి 11 శాతం వరకు నిధులు మాత్రమే విద్యా రంగానికి కేటాయిస్తున్నారు. సంస్కరణలు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నాయా? పిల్లలకు చదవడం, రాయటం, గణితం చేయడంలో 60 శాతం లోపు మాత్రమే నైపుణ్యం వుందని వివిధ రిపోర్టులు తేల్చేస్తున్నాయి. పిల్లలకు చదువు రాకపోవటానికి కారణం ఉపాధ్యాయులే అని ప్రభుత్వం చెబుతుంది. బడి సమయంలో ఉపాధ్యాయుల చేత పిల్లలకు అక్షరాలు చెప్పకుండా...యాప్‌ల పేరుతో, ఫోటోల అప్‌లోడ్ పేరుతో వారి కాలాన్ని ప్రభుత్వాధికారులు హరించివేస్తున్నారు. ప్రపంచ బ్యాంకు పథకమైన 'సాల్ట్'ను అమలు చేస్తూ పాఠశాల సమయంలోనే ట్రైనింగ్ ఇస్తున్నారు. బడిలో స్వేచ్ఛాయుత వాతావరణాన్ని హరించి నిర్బంధాలను ప్రయోగిస్తున్నారు. విద్యారంగ బడ్జెట్‌ను మిగుల్చుకునే విధంగా సంస్కరణలు ఉన్నాయి. ప్రభుత్వం విద్యారంగ బాధ్యత నుంచి తప్పుకొనే విధంగా ఉంది.

రాజ్యాంగ విలువలు బోధిద్దాం

ప్రపంచ బ్యాంకు ఆదేశిత విధానాలను దేశంలో, మన రాష్ట్రంలో అమలు చేయడం వల్ల అన్ని రంగాల బాధ్యత నుండి ప్రభుత్వం తప్పుకుంటున్నది. దీని పర్యవసానం కార్పొరేట్ శక్తుల స్వైర విహారానికి దారితీస్తుంది. వారికి అడ్డుగా ఉన్న కార్మిక చట్టాలు, న్యాయ చట్టాలు, ప్రాథమిక హక్కులు, అవసరమైతే రాజ్యాంగాన్ని కూడా పక్కన పెట్టే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

పోరాడి సాధించుకున్న ప్రాథమిక హక్కులు ప్రమాదంలో పడుతున్నాయి. ప్రభుత్వ బడిలో ఉపాధ్యాయులు మాత్రమే ప్రాథమిక హక్కులపై విద్యార్థులకు అవగాహన కలిగించే పని చేయగలరు. ఈ సమాజం పట్ల బాధ్యతలు పెంచగలరు. కనుక ప్రభుత్వ బడి ద్వారానే రాజ్యాంగ విలువలను రక్షించగలం. ఎస్.టి.ఎఫ్.ఐ. ఇచ్చిన నినాదాన్ని రాబోయే కాలంలో ఉపాధ్యాయులందరూ అందిపుచ్చుకోవాలి. ఉపాధ్యాయులుగా కులం, మతం, ఇతర సంప్రదాయాలను ఇంటికే పరిమితం చేసుకుందాం. బడిలో రాజ్యాంగ విలువలను బోధించి... సమైక్య భారతాన్ని నిర్మించే భావి భారత పౌరులను తయారు చేద్దాం.

/ వ్యాసకర్త యు.టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు /

కవిత్వం

కర్ర పెత్తనం సాగనివ్వం

పల్లవి : శ్రమ దోపిడి సహించాం
అసమానత భరించాం
నేడు పొట్ట కొట్ట చూస్తున్నావ్
నేలమ్మను చెరబడుతున్నావ్

అ.ప : మీ దుష్టత్వం మమ్మొక్కటి చేసింది
ప్రజాగ్రహం మీ భరతం పడుతుంది

చరణం:
కడలి అంచున కరేడు మత్స్య సంపదకు నిలయం
ఊరికి పడమర జాతీయ రహదారి సౌకర్యం
ఎక్కడ తవ్వితే అక్కడ పెల్లుబికే భూగర్భజలం
ముక్కారు పంటలతో నిత్యం సిరులొలికే గ్రామం
కార్పొరేట్ల కన్ను పడి కరేడు అయ్యింది కకావికలం

చరణం 2
పూలు పండ్లు కూరగాయ సకల పంటలకు నిలయం
పుడమి తనువంతా పచ్చదనం పైరగాలి ఆహ్లాదం
అందాలొలికే కరేడు ఆంధ్ర మాతకు ఆభరణం
నేడు అదానీకి కట్టబెట్ట చూస్తున్నది పాలకవర్గం

చరణం 3
తల్లి ఒడిని వదిలి క్షణం బతకలేని ఊరి జనం
పేద ధనిక భేదం వదలి చేశారు సింహనాదం
మట్టి బంధం తెగిందా మడుగును వదిలిన చేపలే
ప్రాణమైన భూమి కోసం ప్రాణాలొదల సిద్ధమే

చరణం 4
తెగించి బరిలో నిలిచిన వారికి లాఠీ తూట లెక్కలేదు
గొడవలు పెట్టి ప్రజలను చీల్చే పాలక కుట్ర నిలవలేదు
అధికారం ఉందని అణిచేస్తే చవిచూస్తారు ప్రజాగ్రహం
మీ కర్ర పెత్తనం సాగనివ్వం నేలమ్మను మేం వదలం.

- బి. దశరథ

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @gmail.com

భాకరాపేట ఘాట్ ఫ్లైఓవర్ నిర్మాణానికి లైన్ క్లియర్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

చంద్రగిరి నియోజకవర్గం భాకరాపేట ఘాట్ రోడ్డు లో ఫ్లైఓవర్ నిర్మాణానికి కేంద్ర పర్యావరణ, అటవీ వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ నుండి ఫైనల్ లైన్ క్లియరెన్స్ అనుమతులు లభించాయని తిరుపతి జిల్లా అటవీ శాఖ అధికారి వివేక్ ఆనంద్ తెలిపారు. తిరుపతి-బళ్లారి జాతీయ రహదారి పీలేరు - కాలూరు సెక్షన్ జాతీయ రహదారి 71 లో నాలుగు లేన్ల రహదారిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారతమాల పరియోజన కింద వన్యప్రాణులు దాటడానికి, వాహనాల రాకపోకలు సాగించడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి కోరింది. 2021 నవంబర్ 25న నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా వారి ప్రతిపాదనకు ఇటీవల కేంద్ర పర్యావరణ అటవీ వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ నిర్మాణంకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ అనుమతులు ఇచ్చిందన్నారు. భాకరాపేట ఘాట్ అత్యంత ప్రమాదకరమైన మలుపులతో కూడి నిత్యం ప్రమాదాలు జరుగుతూ ప్రాణాలు కోల్పోవడం జరుగుతోంది. దీనిపై గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయంలో 150 మీటర్ల రక్షణ గోడను నిర్మించారు. ప్రస్తుతం ప్రమాదాలను నివారించాలని తలచిన కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు చేసి సురక్షితమైన ప్రయాణాల సౌకర్య కల్పనలో భాగంగా, 15 అడుగుల ఎత్తులో ఫ్లైఓవర్ భాకరాపేట ఘాట్ రోడ్డులో నిర్మించనున్నారు. ఈ ఫ్లైఓవర్ నిర్మాణం ద్వారా వన్యప్రాణులకు వాహనాల వలన ఎటువంటి ఇబ్బంది కలగకుండా వెళ్లే అవకాశం ఉంది.

భారీ వాహనాలకు చెక్!

- దిండి-చించినాడ బ్రిడ్జి నిర్వహణ అధ్వానం
- పూర్తిగా ధ్వంసమైన 26 బేరింగ్లు, గడ్డర్లు

ప్రజాశక్తి- రాజోలు

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ - పశ్చిమ గోదావరి జిల్లాల పరిధిలో వశిష్ట గోదావరిపై ఉన్న దిండి - చించినాడ వంతెన ప్రమాదంలో ఉందని జాతీయ రహదారుల శాఖ ఇంజినీర్లు గుర్తించారు. బేరింగులు దెబ్బతినడంతో కూలిపోయే ప్రమాదం ఉందని గుర్తించారు. దీంతో దాదాపు మూడు నెలల పాటు భారీ వాహనాల రాకపోకలను నిషేధించారు. కేవలం మూడు టన్నుల లోపు లైట్ వెహికల్స్ మాత్రమే అనుమతి ఉంది. అయితే పరిస్థితిని బట్టి పూర్తిగా వాహనాలను నిలుపుదల చేసే అవకాశం కనిపిస్తోంది. ఈ వంతెన నిర్మాణానికి 1995లో శంకుస్థాపన చేశారు. రూ.150 కోట్లతో రెండున్నర కిలోమీటర్ల మేర ఈ ప్రీ స్ట్రెస్ కాంక్రీట్ వంతెన (పిఎస్‌సి బిడ్జి)ని 2001 నాటికి పూర్తి చేశారు. దీంతో గోదావరిని దాటేందుకు ప్రత్యక్ష కనెక్టవిటీ రోడ్డు ఏర్పడింది. రెండు జిల్లాల మధ్య రవాణా అభివృద్ధి జరిగింది. సాధారణంగా వంతెన నిర్మించిన 20 ఏళ్లకు బేరింగులను మార్చాల్సి ఉంటుంది. అయితే కోస్తా తీరంలోని ఉప్పునీటి గాలులు, పర్యావరణ మార్పులకు ఈ బేరింగుల్లో సాంకేతిక లోపాలు వచ్చి ముందుగానే బలహీనపడ్డాయి. ఇన్నేళ్ల వరకూ అధికారులు దీన్ని తనిఖీ చేయకపోవడమే నేటి ఈ పరిస్థితికి కారణమని పరిశీలకులు భావిస్తున్నారు.

216 హైవేతో రాకపోకలు ముమ్మరం

ఆర్అండ్ బి నుంచి నేషనల్ హైవేకు ఈ వంతెన బదిలీ కావడం, కత్తిపూడి - ఒంగోలు సాగరమాల 216 జాతీయ రహదారి అందుబాటులోకి రావడంతో రాకపోకలు ముమ్మరం అయింది. రాష్ట్ర విభజన అనంతరం టిడిపి ప్రభుత్వం 216 జాతీయ రహదారి నిర్మాణానికి పచ్చ జెండా ఊపింది. కత్తిపూడి నుంచి ఒంగోలు వరకు సుమారు 250 కిలోమీటర్ల మేర జాతీయ రహదారి విస్తరించింది. రూ.3 వేల కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్టు 2023లో పూర్తి చేశారు. జిల్లాలో చించినాడ నుంచి లోసరి వరకు 51 కిలోమీటర్ల మేర ఈ రహదారి విస్తరించారు. గతంలో ఒంగోలు నుంచి విశాఖ వెళ్లడానికి విజయవాడ మీదుగా ఒక్కటే మార్గంగా ఉండేది. ఈ రహదారి పూర్తి కావడంతో కోల్‌కత్తా, ఒడిశా, విశాఖ నుంచి వచ్చే వాహనాలన్నీ కత్తిపూడి మీదుగా ఈ మార్గంలో ఒంగోలు వెళుతున్నాయి. దీంతో ఈ మార్గంలో రేయింబవళ్లు ట్రాఫిక్ రద్దీ అంచనా కంటే భారీగా పెరిగింది.

నిర్వహణ కరువు

2001లో నిర్మాణం పూర్తి చేసి ఇప్పటికి పాతికేళ్లు అవుతోంది. అయినప్పటికి ఒకటి, రెండు సందర్భాల్లో ఏదో అరకొరగా పైపై పూతలు పూశారు తప్ప. అంతకు మించి ఏమీ చేయలేదు. గడ్డర్లు ఎలా ఉన్నాయి ? బేరింగ్స్ పరిస్థితి ఏమిటి ?అని పరిశీలించిన దాఖలాలు లేవనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రస్తుతం వంతెనపై పగుళ్లు ఏర్పడడం, గోతులు పడడం, పైకి లేచిన ఇనుప చువ్వలు ప్రమాదకరంగా మారాయి. మరోవైపు బ్రిడ్జి గడ్డర్లతోపాటు 26 బేరింగ్లు పూర్తిగా దెబ్బ తిన్నాయి. రెగ్యులర్ నిర్వహణ లేకపోతే బ్రిడ్జి మనుగడ ఎలా సాగుతుందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పూర్తిస్థాయిలో పనులు చేపట్టి, ఎప్పటికప్పుడు నిర్వహణ చేపట్టాలనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

భారీ వాహనాలు రాకపోకలు నిలిచిపోయిన దిండి-చించినాడ బ్రిడ్జి

వెలవెలబోయిన వంతెన

చించినాడ బ్రిడ్జికి మరమ్మతులతో భారీ వాహన రాకపోకలు నిలిచిపోవడంతో ప్రధాన రహదారి వెలవెలబోయింది. గతంలో ఈ రహదారిలో రేయింబవళ్లు వాహనాల రద్దీ కనిపించేది. వందలాది వాహనాల రాకపోకలతో చిరు వ్యాపారులకు ఉపాధి లభించేది. మూడు రోజుల నుంచి భారీ వాహనాలకు మినహా బైక్‌లు, ఆటోలు, కార్లు వంటి చిన్న వాహనాలను మాత్రమే అనుతిస్తున్నారు. ఆర్‌టిసి బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. పశ్చిమ నుంచి కోనసీమ జిల్లాల మధ్య భారీ వాహనాలను రావులపాలెం మీదుగా మళ్లించారు. కోనసీమ జిల్లా నుంచి భీమవరం, నరసాపురం కాలేజీలకు వచ్చే విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. గతంలో మాదిరి భారీ వాహనాలు విజయవాడ మీదుగా తరలి వెళుతున్నాయి.

మూడు నెలలపాటు రాకపోకలు బంద్

దిండి - చించినాడ వంతెనపై మూడు నెలలపాటు రాకపోకలు బంద్ కానున్నాయి. మరమ్మతులు పూర్తయ్యే వరకు, ఈ వంతెనపై గరిష్ఠంగా గంటకు 30 కిలోమీటర్ల వేగంతో కేవలం లైట్ మోటార్ వెహికల్స్ ప్రయాణించడానికి మాత్రమే అనుమతి ఇచ్చారు.. మూడు నెలలపాటు ఈ వారధిపై భారీ వాహనాలు పూర్తిగా నిలుపుదల చేశారు.

రూ.5 కోట్లతో మరమ్మతు పనులు

ఆర్ అండ్ బి పరిధిలోని చించినాడ వంతెన 216 జాతీయ రహదారి నిర్మాణంతో ఎన్‌హెచ్ పరిధిలోకి వచ్చింది. వంతెనపై గడ్డర్లు, బేరింగ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. 26 బేరింగ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. నిపుణులు అంచనా ప్రకారం నిర్మాణ పనులు పూర్తి కావడానికి మూడు నెలలు పడుతుంది. బేరింగ్, గెడ్డర్ల తయారీకి ఆర్డర్స్ ఇచ్చాం. అవి రాగానే చిన్న వాహనాల రాకపోకలు నిలిపివేస్తాం. రూ.5 కోట్ల ప్రాథమిక అంచనాతో పనులు చేపడుతున్నాం.

- శ్రీనివాసరావు, ఎన్‌హెచ్ ప్రాజెక్టు డైరెక్టర్

DhanlaxmiBank established 1927
కార్పొరేట్ ఆఫీస్ : త్రిసూర్
రీజనల్ ఆఫీసు: రోడ్ నం.2, గ్రౌండ్ ఫ్లోర్, ట్రెండ్ సెట్ టవర్స్, బంజారాహిల్స్, హైదరాబాద్-500034

గోల్డ్ లోన్ వేలం ప్రకటన

దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు ధనలక్ష్మి బ్యాంక్ లిమిటెడ్ (బ్యాంక్) నుండి పొందిన బంగారు వస్తువులపై (రుణాలు) రుణాల కోసం వారి బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా నోటీసులు జారీ చేయబడ్డాయి. రుణగ్రహీతలు తమ రుణాలలోని బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, HTTP://GOLD.SAMIL.IN ద్వారా ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్ (ఇ-వేలం) ద్వారా దిగువ వివరించిన తాకట్టు పెట్టిన బంగారు వస్తువుల వేలం నిర్వహించాలని బ్యాంక్ నిర్ణంధించబడింది. 21/08/2025న మధ్యాహ్నం 12:00 నుండి మధ్యాహ్నం 3:30 వరకు ఎక్కడ ఎలా ఉన్నది, అక్కడ అలా పద్ధతిన, స్వచ్ఛతపై ఎటువంటి హామీ లేకుండా, స్పష్టమైన లేదా సూచించిన షరతు లేదా బరువు లేదా దానితో అనుసంధానించబడిన ఏదైనా విషయం, బ్యాంక్ యొక్క స్వంత అభీష్టానుసారం, బ్యాంక్ బకాయిల రికవరీ కోసం. ఈ క్రింది ఖాతాలలో దేనినైనా వేలం నుండి తీసివేయడానికి మరియు ముందస్తు సమాచారం లేకుండా వేలం తేదీ మరియు సమయాన్ని మార్చడానికి బ్యాంక్ హక్కును కలిగి ఉంది.

బ్రాంచి: గుంటూరు

క్ర. సం.	రుణగ్రహీత/ల పేరు	రుణ ఖాతా నెం.	బకాయి మొత్తం రూ.
1	రవి రామ మోహన్ రావు	017156100057878	86,25,238

బరువు, స్వచ్ఛత, కనీస అంచనా ధర, వివరణాత్మక నిబంధనలు మరియు షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి నమోదు చేసుకోవడం మొదలైన వాటికి సంబంధించి మరింత సమాచారం కోసం, ఆసక్తిగల బిడ్డర్లు పైన పేర్కొన్న వెబ్‌సైట్‌కి లాగిన్ చేయవచ్చు లేదా వేలం పోర్టల్ / బ్యాంక్‌ని సంప్రదించవచ్చు. సమయ పరిమితి కారణంగా లేదా మరేదైనా కారణాల వల్ల అదే రోజున వేలం పూర్తి కాకపోతే, వేలం వేసిన తేదీ నుండి 7 పని దినాలలోపు లేదా బ్యాంకు యొక్క అభీష్టానుసారం ఏదైనా తేదీలోపు వేలం నిర్వహించే హక్కును బ్యాంక్ కలిగి ఉంది. బ్యాంక్ నోటీసు బోర్డులో అటువంటి చర్య యొక్క తేదీ మరియు సమయాన్ని ప్రచురించడం ద్వారా అదే నిబంధనలు మరియు షరతులు వర్తిస్తాయి. రుణగ్రహీత మరణించినట్లయితే, వేలం యొక్క అన్ని నిబంధనలు అతని చట్టపరమైన వారసులకు కూడా వర్తిస్తాయి. రుణగ్రహీత/లు తమ తాకట్టు పెట్టిన బంగారు వస్తువులను వేలం తేదీ వరకు మాత్రమే రీడీమ్ చేసుకునే హక్కు కలిగి ఉంటారు.

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 09-08-2025
సం/-, రీజనల్ హెడ్, ధనలక్ష్మి బ్యాంక్ లిమిటెడ్

నా భర్త ఫోన్‌లో సమాచారాన్ని

లీక్ చేసింది సిట్ ఆఫీసరే..

- మద్యం కేసులో వెంకటేష్ నాయుడు భార్య మహిత పిటిషన్

ప్రజాశక్తి-అమరావతి

మద్యం అక్రమాలపై సిట్ అధికారులు మీడియాకు అనధికారిక లీకేజీలు ఇస్తున్నందున ఈ కేసును స్వతంత్ర దర్యాప్తునకు అప్పగించేలా ఉత్తర్వులివ్వాలంటూ చెరుకూరు వెంకటేష్ నాయుడు భార్య వాసిరెడ్డి మహిత హైకోర్టులో పిటిషన్ వేశారు. తన భర్త నుంచి తీసుకున్న ఫోన్‌లోని సమాచారాన్ని మీడియాకు లీక్ చేశారన్నారు. అధికారులు అనధికారికంగా లీక్ చేసిన ఆ సమచారాన్ని ప్రచురించకుండా, ప్రసారం చేయకుండా ఉత్తర్వులివ్వాలని కోరారు.

పత్రికలు, టివిలు, డిజిటల్ మీడియా, వెబ్‌సైట్లలో వచ్చిన సమాచారాన్ని వెంటనే డిలీట్ చేసేలా ఉత్తర్వులివ్వాలని కోరారు. తన భర్త వెంకటేష్ నాయుడు గురించి ఏవిధమైన వ్యాఖ్యలు చేయకుండా మీడియా, పేపర్లకు ఆదేశాలివ్వాలని కోరారు. సిట్ అదనపు ఎస్‌పి ఆర్ శ్రీహరి బాబు ఇవన్నీ చేశారన్నారు. దర్యాప్తు అధికారులే తన భర్త ఫోన్‌లోని వివరాల్ని లీక్ చేయడం వెనుక శ్రీహరిబాబు ఉన్నట్లు తెలిసిందన్నారు. తన భర్త వ్యక్తిగత హక్కులను దర్యాప్తు అధికారిగా శ్రీహరి బాబు హరిస్తున్నారని చెప్పారు.

సాయంత్రమూ విఐపి బ్రేక్..?

- 'శ్రీవాణి' దర్శనం.. ఏరోజుకారోజే..

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోంది. విఐపిల తాకిడి పెరగడంతో వారిని బుజ్జగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం దర్శన వేళల్లోనూ మార్పులు చేపట్టాలని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచించినట్లు సమాచారం. ఈ మేరకు సాయంత్రం వేళల్లోనూ విఐపి బ్రేక్ దర్శనాన్ని ప్రవేశపెట్టేందుకు సిద్ధం చేస్తోంది. తొలితగా 'శ్రీవాణి' ట్రస్టు టికెట్ పొందిన భక్తులకు ఈనెల ఒకటో తేదీ నుంచి ఏరోజుకారోజే శ్రీవారి దర్శనం చేసుకునేందుకు అవకాశం కల్పించింది. అయితే సాయంత్రం 5.30 గంటల నుంచి 7 గంటల వరకూ ఒక విడత, రాత్రి ఏడు గంటలకు శ్రీవారికి నైవేద్యం తరువాత మరో విడత 'శ్రీవాణి' ట్రస్టు యాత్రికులకు అవకాశం కల్పిస్తున్నారు. ఇది సక్సెస్ కావడంతో సిఫార్సు లేఖల ద్వారా వచ్చే వారికి ఉదయం పూటే కాకుండా సాయంత్రం వేళల్లోనూ వారికి అవకాశం కల్పించే యోచన చేస్తున్నారు.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది) | CIN : L65110TN2014PLC097792
IDFC FIRST Bank
రిజిస్టర్డు ఆఫీసు:- కెఆర్ఎం టవర్స్, 8వ అంతస్తు, హరింగ్టన్ రోడ్, చెట్పెట్, చెన్నై-600031.
Tel : +91 44 4564 4000 | Fax: +91 44 4564 4022

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు

దిగువ రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)** నుండి దిగువ పేర్కొనబడిన సెక్యూర్డ్ రుణాలు పొందియున్నారు. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు రుణాలకుగాను హామీగా వారి సదరు ఆస్తులు తాకట్టుపెట్టబడినవి. సదరు రుణ ఒప్పందాల నియమాలను పాటించుటలో వారు విఫలంచెందినందున, ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం వారి రుణాలు ఇరెగులర్‌గా మారినందున ఎన్‌పిఏగా వర్గీకరించబడినవి. **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)**కు వారిచే ఉన్న బకాయి మొత్తాలు దిగువ పట్టికలో మరింత వివరంగా జారీచేయబడిన సదరు నోటీసుల ప్రకారం పేర్కొనబడినవి మరియు సదరు మొత్తాల పై తదుపరి వడ్డీ కూడా వర్తించబడుతుంది మరియు దానిని సదరు తేదీల నుండి వర్తించుతూ కాంట్రాక్చువల్ రేటు ప్రకారం చార్జ్‌చేయబడుతుంది.

క్ర. సం.	రుణ ఖాతా నం.	రుణం విధానం	రుణగ్రహీతల మరియు సహ-రుణగ్రహీత పేరు	సెక్షన్ 13(2) నోటీసు తేది	సెక్షన్ 13(2) ప్రకటనల ప్రకారం బకాయి మొత్తాలు
1	36017431	ఇంటి రుణం	తలారి నిర్మల	19.11.2024	INR 31,04,319.83/-

ఆస్తి చిరునామా: కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-520015 యొక్క ఎస్.ఆర్.ఓ. విజయవాడ పరిధుల్లో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధుల్లో పయకపురం లోగల డోర్ నం.77-133-1 దగ్గరలో ఆర్.ఎస్.నం.18/1, 19/2బి, 19/2సి లో ప్లాట్ నం.లు 105, 105ఎ, 105బి పై నిర్మించిన "ఎ.ఎస్.ఆర్.ప్లాజా" పేరు& స్టైల్ తో నిర్మించిన ఏదైతే అపార్టుమెంట్స్‌లో పూర్తి విస్తీర్ణం 760.16చ.గ.లు లేదా 635.92చ.మీ.లలో నిర్మించిన 38.0చ.గ.లు లేదా 31.77చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని భాగం మరియు అన్ని ఇతర ఉమ్మడి సదుపాయాలు మరియు నీరు, డ్రైనేజి, మెట్లు, మోటర్ మొ॥వంటి అన్ని ఇతర వసతులతోపాటు పార్కింగ్ ఏరియా కొరకు 80.0చ.అ.లు మరియు ఉమ్మడి ఏరియాతో కలిపి 900.0చ.అ.ల ప్లింత్ ఏరియాతో 2వ అంతస్తులోని ఫ్లాట్ నం.301 యొక్క మొత్తం భాగం. మరియు సరిహద్దులు: ఎ.ఎస్.ఆర్. ప్లాజా లో 2వ అంతస్తులోని ఫ్లాట్ నం.301 సరిహద్దులు: **తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: కారిడార్, ఫ్లాట్ నం.302, దక్షిణం: ఓపెన్ టు స్కై.**
పూర్తి ల్యాండ్ 760.16చ.గ.ల్లో 38.0చ.గ.ల విడదీయలేని భాగంలో సరిహద్దులు: **తూర్పు: 33.0"అ.ల వెడల్పు రోడ్డు, పడమర: ఇతరుల ఆస్తి, ఉత్తరం: ఇతరుల ఆస్తి, దక్షిణం: 60.0"అ.ల వెడల్పు రోడ్డు.**

ఇందుమూలంగా మిమ్ములను కోరబడునది ఏమనగా, **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్, (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)**కు పై పట్టికలో వివరించినట్లుగా, కాంట్రాక్చువల్ రేటున దానిపై తదుపరి వడ్డీతో వారి సదరు తేదీ నుండి మరియు ఇతర ఖర్చులు మరియు చార్జీలతో మొ॥వాటితో ఈ ప్రచురణ తేది నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా పేర్కొనబడినది, విఫలం చెందిన ఏదైతే, క్రింది సంతకందారు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్, (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)**కు బకాయి వున్న మొత్తాల రియలైజేషన్‌కు ఇందు పై పేర్కొనబడిన తాకట్టుపెట్టిన ఆస్తులపై షార్ఫసీ యాక్ట్, యొక్క సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14 క్రింద చర్యలను తీసుకొనుట ప్రారంభించారు. తదుపరి మీరు అమ్మకం/లీజు లేదా ఇతర విధానాల ద్వారా కాని సదరు సెక్యూర్డ్ అసెట్స్‌ను బదిలీచేయుట నుండి సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) క్రింద నిషేదింపబడినారు.

తేది: 09.08.2025
ప్రదేశం: కృష్ణా. ఆం.ప్ర.
సం/- అధీకృత అధికారి, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది).

ఆసుపత్రుల్లో రేడియాలజిస్టుల కొరత

ప్రజాశక్తి - పార్వతీపురం

పార్వతీపురం మన్యం జిల్లాలో ప్రధానమైన ప్రభుత్వ ఆసుపత్రుల్లో రేడియాలజిస్టుల కొరత వెంటాడుతూనే ఉంది. స్కానింగ్ సేవలు అందుబాటులో ఉన్నా రేడియాలజీ డాక్టర్లు లేక నిరుపేద రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో ప్రయివేటు డయాగ్నస్టిక్ సెంటర్లకు వెళ్లి చేతి చమురు వదిలించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కడుపు, ఇతర విభాగాలకు సంబంధించిన శస్త్ర చికిత్సలకు ముందు వైద్యులు స్కానింగ్ చేయించుకోవాలని సూచిస్తున్నారు. ఆ మేరకు ఉచితంగా స్కానింగ్ సేవలు పొందడానికి జిల్లా కేంద్రాసుపత్రిలో గానీ, సాలూరు ఏరియా ఆసుపత్రిలో గానీ వైద్యుల్లేని పరిస్థితి కనిపిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వాసుపత్రుల్లో రేడియాలజిస్టుల కొరత ఉంది. ప్రధానంగా మన్యం జిల్లాలో గల ఆసుపత్రుల్లో పని చేయడానికి రేడియాలజీ డాక్టర్లు ముందుకు రావడం లేదు. పార్వతీపురం జిల్లా కేంద్ర ఆస్పత్రిలో గత నెల రోజులుగా రేడియాలజీ డాక్టర్ లేరు. ఇక్కడ పని చేసిన రేడియాజిస్టు డాక్టర్ జయరాంను సాలూరు ఏరియా ఆసుపత్రికి బదిలీ చేశారు. ఆయన సాలూరు ఏరియా ఆసుపత్రిలో చేరి ఒకరోజు మాత్రమే విధులు నిర్వహించి దీర్ఘకాలిక సెలవు పెట్టారు. ఆ తర్వాత ఉద్యోగానికి రాజీనామా చేశారు. గతంలో మూడేళ్ల క్రితం కూడా పార్వతీపురం ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న రేడియాలజిస్టు డాక్టర్ విజయ కిశోర్‌ను సాలూరు ఏరియా ఆసుపత్రికి బదిలీ చేయడంతో ఆయన కూడా ఉద్యోగానికి రాజీనామా చేశారు. ఫలితంగా ప్రభుత్వాసుపత్రుల్లో నిరుపేద రోగులకు స్కానింగ్ సేవలందడం లేదు. ప్రధానంగా గర్భిణులు ప్రసవమయ్యేంత వరకు తరచూ స్కానింగ్ పరీక్షలు నిర్వహిస్తారు. గర్భంలో బిడ్డ కదలికలు, ఆరోగ్య పరిస్థితిని అంచనా వేయడానికి వైద్యులు ఎక్కువగా స్కానింగ్ పరీక్షకు సిఫార్సు చేస్తున్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో సేవలు అందకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో పేద రోగులు, గర్భిణులు ప్రయివేటు డయాగ్నోస్టిక్ సెంటర్లకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఒకసారి స్కానింగ్ పరీక్ష చేసుకుంటే రోగికి వెయ్యి రూపాయల నుంచి 1500 రూపాయల వరకు ఖర్చు అవుతోంది. తొమ్మిది నెలల కాలంలో పేద గర్భిణులు ఎక్కువ సార్లు స్కానింగ్ చేయించుకోవాల్సిన అవసరం ఉంది. దీనివల్ల ఒక్కో గర్భిణిపై సగటున పదివేల రూపాయల వరకు ఆర్థిక భారం పడుతోంది. స్కానింగ్ సౌకర్యాలు కల్పించినా ప్రభుత్వం వైద్యులను అందించలేని పరిస్థితి కనిపిస్తోంది. దీంతో నిరుపేద రోగులకు ఆర్థిక కష్టాలు తప్పడం లేదు. పార్వతీపురం జిల్లా కేంద్రాస్పత్రికి రోజూ 700 మంది అవుట్ పేషెంట్లు వైద్యం కోసం వస్తున్నారు. వీరిలో స్కానింగ్ అవసరం ఉన్న రోగులు కనీసం 50మంది నుంచి 100 వరకు ఉంటారు. సాలూరు ఏరియా ఆసుపత్రిలో రోజువారీ రోగుల తాకిడి పెరిగింది.

SMFG IndiaCredit Pragati Ki Nayi Pehchaan
ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం : 10వ అంతస్తు, కార్యాలయం నం.101, 102 మరియు 103, 2 నార్త్ అవెన్యూ, మాకెర్ మాక్సిటీ, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఇ), ముంబై- 400051.

స్థిరాస్తుల అమ్మకం కొరకు విక్రయ నోటీసు
సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 మరియు 9 నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల ఇ వేలం విక్రయ నోటీసు.
ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు హామీదారులు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, సెక్యూర్డ్ క్రెడిటార్ కు తనఖా/ఛార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తులను **ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్/ సెక్యూర్డ్ క్రెడిటార్** యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడం జరిగింది. క్రింద పేర్కొన్న తేది మరియు సమయంలో "ఏది ఉంటే అదే" "ఏమి ఉన్నాయో వాటినే" మరియు "ఎక్కడ ఉన్నాయో అక్కడే" ద్వారా విక్రయించబడును. రియలైజేషన్ తేది వరకు క్రింద పేర్కొన్న బకాయిల రికవరీ కొరకు దానిపై తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు. ఇక్కడ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి **ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్/ సెక్యూర్డ్ క్రెడిటార్** సెక్యూర్డ్ క్రెడిటార్‌కు రావల్సిన బకాయి.

రుణగ్రహీతలు/హామీదారుల పేరు/ లోన్ అకౌంట్	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్థిరాస్తి వివరణ	రిజర్వు ధర, ఇఎమ్‌డి మరియు ఇఎమ్‌డి సమర్పణ తేది	ఇ-వేలం తేది మరియు సమయం
1. బర్నబసు కిరాణా షాప్, 2. పలిపె బర్నాబసు, 3. పలిపె బిందు లోన్ అకౌంట్ నం.: **212120911233855**	16.10.2023 రూ.22,02,176/- (ఇరవై రెండు లక్షల రెండు వేల ఒక వందా డెభై ఆరు రూపాయలు మాత్రమే) 16.10.2023 నాటికి	ఎ.పి., కృష్ణాజిల్లా, ఉయ్యూరు ఎస్.ఆర్.ఓ. పరిధి మరియు ఉయ్యూరు మున్సిపాలిటీలో ఉన్న మూల్యాంకనం నం.1144010504 ఆస్తి ట్యాక్స్ (స్థలం పై) ప్రకారం డో.నం.6-454 వద్ద, ఆర్.ఎస్.నం.697/1 లో ఖాళీ రెసిడెన్షియల్ సైట్ పరిధి 142.38 చ.గ.లు. లేదా 11902 చ.మీ.లు. ఉన్న హద్దులు : షెడ్యూల్ : తూర్పు : పరంగి గ్రేసమ్మ ఆస్తి 30.7 అ.లు., దక్షిణం : షేక్ సలీమున్నిసా ఆస్తి 44.6 అ.లు., పడమర : 30.0 అ.లు. వెడల్పు జిల్లా పరిషద్ రోడ్డు 28.0 అ.లు., ఉత్తరం : షేక్ అబ్దుల్ జబ్బార్ ఆస్తులు 43.0 అ.లు.	రిజర్వు ధర : రూ.33,41,250/- (ముప్పై మూడు లక్ష నలభై ఒక్క వేల రెండు వందల యాభై రూపాయలు మాత్రమే) ఇఎమ్‌డి : రూ.3,34,125/- (మూడు లక్షల ముప్పై నాలుగు వేల ఒక వందా ఇరవై ఐదు రూపాయలు మాత్రమే) ఇఎమ్‌డి డిపాజిట్ చివరి తేది : 29.08.2025	తేది : 30.08.2025 ఉ. సమయం : 11.00 గం. నుండి మ.02.00 గం. (ప్రతీదానికి 5 నిమిషముల అపరిమిత పొడిగింపులతో)

విక్రయం యొక్క వివరణాత్మక షరతులు మరియు నిబంధనల వివరాల కొరకు 1. శ్రీ.ఎస్.కిరణ్ : +91- 9247330922, 2. శ్రీ.కె. ప్రవీణ్ : +91- 9884776478, 3. శ్రీ. వినాయక్ కె : +91- 9900817064, 3. శ్రీ.ఎ.జగదీష్ : +91- 9597959562 లేదా ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్/ సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ అనగా... Www.smfgindiacredit.com లో అందించబడిన లింక్‌ను సందర్శించగలరు.

తేది : 9-అగస్టు-2025
ప్రదేశం : విజయవాడ
సం/- **అధీకృత అధికారి**
ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్

టిడిపి ఫ్లెక్సీలను తగలబెట్టిన దుండగులు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పులివెందుల జడ్‌పిటిసి ఉప ఎన్నికల్లో భాగంగా ఏర్పాటు చేసిన టిడిపి ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు తగలబెట్టారు. పులివెందుల మండలంలోని ఇ .కొత్తపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచార సందర్భంగా టిడిపి ఇన్‌ఛార్జి బిటెక్ రవి, అభ్యర్థి లతారెడ్డితో పాటు జిల్లా నాయకుల పోస్టర్లతో వెలసిన ఫ్లెక్సీలను శుక్రవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తులు తగలబెట్టారు. ఈ ఘటనపై టిడిపి శ్రేణులు పులివెందుల పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొంతమంది అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.

సగం కాలిపోయిన ఫ్లెక్సీ

SMFG IndiaCredit Pragati Ki Nayi Pehchaan
ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం : 10వ అంతస్తు, కార్యాలయం నం.101, 102 మరియు 103, 2 నార్త్ అవెన్యూ, మాకెర్ మాక్సిటీ, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఇ), ముంబై- 400051.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8&9కు నియమాలతో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు 30 రోజుల ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు& హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టు/చార్జ్‌చేయబడినవి, ఏవైతే ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కం.లిమిటెడ్/ సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారిచేత స్వాధీనంచేసుకోబడినవి, మరియు ఇందు దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు& హామీదారుల నుండి ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కం. లిమిటెడ్/ సెక్యూర్డ్ క్రెడిటర్‌కు బాకీగా ఇందు దిగువ పేర్కొన్న బకాయిలు మరియు రియలైజేషన్ తేదీ వరకు దానిపై తదుపరి వడ్డీ& దానిపై వ్యయాలును రియలైజ్‌చేయుటకు "ఎక్కడ ఉన్నది అది అక్కడ అలాగే ఉంటుంది" ప్రాతిపదికన విక్రయించబడుతుంది. రిజర్వు ధర, ధరావత్తు (ఇఎండి) మరియు ధరావత్తు డిపాజిట్‌చేయుటకు చివరి తేది అనునవి ఇందు దిగువ ఇవ్వబడినవి.

రుణగ్రహీతలు/ హామీదారులు/ రుణఖాతా	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్థిరాస్తి వివరణ	రిజర్వు ధర, ఇఎమ్‌డి మరియు ఇఎమ్‌డి సమర్పణ తేది	ఇ-వేలం తేది మరియు సమయం
1. శ్రీలక్ష్మి గణపతి ఎంటర్‌ప్రైజెస్, 2. మల్లూరు అలేఖ్య, 3. మల్లూరు నాగ వెంకట సత్య ఆంజనేయ సురేశ్, రుణ ఖాతా నం.: 212120911710744, 212120911404299	10.10.2024, **08.10.2024 నాటికి రూ.40,85,466/- (రూపాయలు నలభై లక్షల ఎనభై ఐదు వేల నాలుగు వందల అరవై ఆరు మాత్రమే)**	కృష్ణా జిల్లా పాత (ప్రస్తుతం ఏలూరు జిల్లా), నూజివీడు ఎస్ఆర్ఓ, నూజివీడు రెవెన్యూ మండలం, అన్నవరం గ్రామం, ఆర్.ఎస్.నం.160/3 (విస్తీర్ణం: ఎక.0.15 1/2 సెంట్లులో), ఆర్.ఎస్.నం.160/3ఎ (విస్తీర్ణం: ఎక.0.06 1/2 సెంట్లులో), అన్ని ఈజిమెంట్ హక్కులతో ఆస్తి యొక్క పూర్తి విస్తీర్ణం 1064.8చ.గ.లు. సరిహద్దులు: తూర్పు: మల్లూరు లక్ష్మినారాయణ రావు, రాజపుత్ర శోభారాణి, లక్ష్మిఫణి శ్రీ దుర్గ దేవిల సైటు, పడమర: 19 లింకుల వెడల్పు ఉమ్మడి నడక బాట, ఉత్తరం: చర్చి & ఇతరుల సైటు, దక్షిణం: మల్లూరు నాగ వెంకట సత్య ఆంజనేయ సురేశ్, మల్లూరి లక్ష్మినారాయణ రావు ఉమ్మడి రైస్ మిల్ సైటు.	రిజర్వు ధర: **రూ.97,24,050/- (రూపాయలు తొంబై ఏడు లక్షల ఇరువై నాలుగు వేల యాభై మాత్రమే)**, ధరావత్తు: **రూ.9,72,405/- (రూపాయలు తొమ్మిది లక్షల డెబ్బై రెండు వేల నాలుగు వందల ఐదు మాత్రమే)**, ధరావత్తు డిపాజిట్‌చేయుటకు చివరి తేది: 29.08.2025	తేది: 30.08.2025, సమయం: ఉ॥ 11:00గం.లు నుండి మ॥ 02:00గం.లు (ప్రతి సారి 5నిమిషాల అపరిమిత పొడిగింపుతో)

అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు& షరతుల కొరకు, దయచేసి సంప్రదించండి: 1) శ్రీ కె. ప్రవీణ్: **+91-9884776478, 2) శ్రీ వి. రమేశ్: +91-9886468902, 3) శ్రీ వినాయక్ కె.: +91-9900817064, 3) శ్రీ ఎ. జగదీష్: +91-9597959562 లేదా ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్/ సెక్యూర్డ్ క్రెడిటర్ వెబ్‌సైట్ అనగా.,** Www.smfgindiacredit.com**లో ఇవ్వబడిన లింకును పరిశీలించండి.**
తేది: 09.08.2025
ప్రదేశం: నూజివీడు
సం/- **అధీకృత అధికారి**
ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్

ఫైల్ నెం.అడ్మిన్-12011(16)/11/2024-ఇఆఫీసు
భారత ప్రభుత్వం
ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ
డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీస్
సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (డ్రగ్స్ సెక్షన్)
*****

డిప్యుటేషన్ ప్రాతిపదికన హైదరాబాద్‌లోని సెంట్రల్ డ్రగ్స్ టెస్టింగ్ ల్యాబొరేటరీలో దిగువ పేర్కొన్న పోస్టులను భర్తీ చేయడానికి ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. దరఖాస్తులను స్వీకరించడానికి చివరి తేదీ ఎంప్లాయ్‌మెంట్ న్యూస్‌లో ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 50 రోజులలోపు ఉంటుంది.
2) మరిన్ని వివరాల కోసం దయచేసి మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్ https://mohfw.gov.in లేదా CDSCO వెబ్‌సైట్: https://cdsco.gov.in ని సందర్శించండి.

క్ర.సం	పోస్ట్ పేరు	7వ సిపిసి ప్రకారం చెల్లింపు	పోస్ట్ సంఖ్య	పోస్ట్ భర్తీ చేయబడు కార్యాలయం
1.	జూనియర్ సైంటిఫిక్ ఆఫీసర్	7వ సిపిసి యొక్క పే లెవల్ 8 (రూ. 47600-151100) 1 (ఒకటి)	1 (ఒకటి)	సెంట్రల్ డ్రగ్స్ టెస్టింగ్ లాబోరేటరీ, హైదరాబాద్
2.	సీనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్	7వ పీపిసి యొక్క పే లెవల్ 7 (రూ. 44900-142400)	1 (ఒకటి)	సెంట్రల్ డ్రగ్స్ టెస్టింగ్ లాబోరేటరీ, హైదరాబాద్

డిప్యూటీ డైరెక్టర్ (అడ్మిన్), CDSCO HQ
ఎఫ్‌డిఏ భవన్, కోట్ల రోడ్, న్యూఢిల్లీ-110002
Cbc 17194/11/0003/2526

MANAPPURAM HOME FINANCE LTD.
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923K12010PIC039179, యూనిట్ నెం.301 నుండి 315, మూడవ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబై 400093

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువసంతకందారు అయిన మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("యంఎహెచ్ఎఫ్ఐయన్") అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9 తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ రుణగ్రహీతలను మరియు సహ-రుణగ్రహీతలను పిలుస్తు నోటీసులో పేర్కొన్న మొత్తం సదరు నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా మొత్తాన్ని చెల్లించవలసిందిగా డిమాండ్ నోటీసు జారీచేయబడింది. రుణగ్రహీత మొత్తాన్ని చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్ లోని రూల్ 9 తో చదువుతూ సదరు చట్టం లోని సెక్షన్ 13 (4) క్రింద అతను/ఆమెకి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారుడు ఇందులో దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమైనది. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదని జరిపే ఏవేని లావాదేవీలు మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు లోబడి ఉంటాయని తెలియపరుచుచున్నాము.

క్ర. సం	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత పేరు/ రుణ ఖాతా నెంబరు/ బ్రాంచ్	సృష్టించబడిన వడ్డీకి సంబంధించి సెక్యూర్డ్ అస్సెట్ యొక్క వివరణ	డిమాండ్ నోటీసు పంపబడిన తేది & బాకీపడిన మొత్తం	స్వాధీనతా తేది
1	బత్తుల గంగ గౌరి, బత్తుల హనుమాన్ శివ శంకర్ ప్రసాద్ /ఎంహెచ్ఎల్00310014869/ విజయవాడ	ఆర్‌సిసి దాబాతో కూడిన 57చ.గ.ల నివాస స్థలం, అసిస్ట్ నెం.889, డోర్ నెం.7-102, ఆర్.ఎస్.నెం.144, పెద్ద అవుటపల్లి గ్రామం, పెద్ద అవుటపల్లి ఏరియా, గన్నవరం మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్:521286. తూర్పు: పంచాయతీ బజార్, పడమర: పంచాయతీ బజార్, దక్షిణం: బత్తుల విజయలక్ష్మి ఆస్తి, ఉత్తరం: పంచాయతీ బజార్.	20-05-2025 & RS.554778/-	06-08-2025
2	పులిపాక విమల కుమారి, పులిపాక మల్లికరాజునరావు /ఎంహెచ్ఎల్00310022841/ విజయవాడ	ఆర్.ఎస్.నెం.168/3, డోర్ నెం.5-69, అసిస్ట్ నెం.718, విస్తీర్ణం145.88 చ.గ.లు, పెదపులిపాక గ్రామం, పెదపులిపాక గ్రామ పంచాయితీ బోర్డు ఏరియా, పెనమలూరు మండలం, పి.ఓ పెదపులిపాక, జిల్లా-కృష్ణా, ఆంధ్రప్రదేశ్, పిన్-511137. తూర్పు: ఆలపాటి వెంకటేశ్వరరావు స్థలం, పడమర: 15 అడుగుల వెడల్పు ఉమ్మడి మార్గం, దక్షిణం: పులిపాక మధుసూధనరావు ఆస్తి, ఉత్తరం: పులిపాక భారతి యొక్క మిగిలిన భూమి.	20-05-2025 & RS.498216/-	06-08-2025
3	నవ్య బోకినాల, ఉన్నం కనకరాజు/ MHL00310024022/ విజయవాడ	ఆర్.ఎస్.నెం.396-3, డోర్‌నెం.1-79, అసిస్ట్ నెం.79, విస్తీర్ణం 96 చ.గ.లు, ఆర్‌సిసిదాబా, దిగవల్లి గ్రామం, దిగవల్లి గ్రామ పంచాయితీ, నూజివీడు మండలం, ఏలూరు జిల్లా, పిఓనుజివీడ్ హెచ్ఓ, ఆంధ్రప్రదేశ్, పిన్-521201. తూర్పు: కొలుకులూరి మారేశ్వరమ్మ ఆస్తి, పశ్చిమం: పంచాయితీ రోడ్డు, దక్షిణం: మారుమూడి బాయమ్మ ఆస్తి, ఉత్తరం: మేకపోతుల శ్రీ రామమూర్తి ఖాళీ స్థలం.	20-05-2025 & RS.443064/-	06-08-2025
4	బత్తుల వీరవెంకమ్మ, బత్తుల నాగేంద్రరావు/ MHL00310022789/ విజయవాడ	ఆర్.ఎస్.నెం.77, అసిస్ట్ నెం.621, డోర్ నెం.3-198, విస్తీర్ణం 121 చ.గ.లలోని నివాస గృహం, ముక్కోల్లుపాడు గ్రామం & పంచాయితీ, నూజివీడు మండలం, నూజివీడు, పి.ఓనూజివీడు హెచ్ఓ, జిల్లా-ఏలూరు, ఆంధ్ర ప్రదేశ్, పిన్-521201, తూర్పు: గూడూరు ధన లక్ష్మి యొక్క స్థలం, పశ్చిమం: బత్తుల వెంకట్రావు నివాస స్థలం, దక్షిణం: దురంశెట్టి సత్యనారాయణ నివాస స్థలం, ఉత్తరం: పంచాయితీ రోడ్డు.	20-05-2025 & RS.323573/-	06-08-2025
5	తెల్లూరి వరమ్మ, తెల్లూరి శ్యామ్ ప్రసాద్/MHL00310028619/ విజయవాడ	ఆర్.ఎస్.నెం.419/8, వార్డ్ నం.12, డోర్ నెం.6-149, అసిస్ట్ నెం.899, ఆర్‌సిసి దాబా ఇల్లు 242 చదరపు గజాల విస్తీర్ణం, రామచంద్రపురం గ్రామం, కలగ్రా గ్రామపంచాయితీ, కలగర శివారు, విస్సన్నపేట మండలం, విస్సన్నపేట్ రెవెన్యూ గ్రామం, పి.ఓ రామచంద్రాపురం జిల్లా-ఎన్‌టిఆర్, ఆంధ్ర ప్రదేశ్, పిన్: 521227. తూర్పు : తెల్లూరి ప్రకాష్ స్థలం, పడమర: బొల్లిపోగు జయపాల్, దక్షిణం: తెల్లూరి ఇజ్రాయెల్ స్థలం, ఉత్తరం:పంచాయత్ రోడ్.	20-05-2025 & RS.543287/-	06-08-2025
6	కోట కృష్ణవేణి, కోట లక్ష్మణరావు/ MHL00310022322/ విజయవాడ	ఆర్.ఎస్.నెం.318/3, డోర్ నెం.1-122, అసిస్ట్ నెం.140, విస్తీర్ణం 242 చదరపు గజాలు, మేడూరు రెవెన్యూ గ్రామం, మేడూరు గ్రామం గ్రామ పంచాయితీ ప్రాంతం, గంపలగూడెం మండలం, పి.ఓ.గంపలగూడెం, జిల్లా-ఎన్‌టిఆర్, ఆంధ్రప్రదేశ్, పిన్: 521403. తూర్పు: గ్రామ పంచాయితీ సిసి రోడ్డు, పడమర: నాగోలు పెద్ద వెంకటేశ్వర్లు ఇంటి స్థలం, దక్షిణం: నల్లగట్ల పెద్ద వెంకటేశ్వర్లు ఇల్లు మరియు స్థలం, ఉత్తరం: కోట రాంబాబు ఇల్లు మరియు స్థలం.	20-05-2025 & RS.731444/-	06-08-2025
7	పెనుమత్స అనిత, పెనుమత్స యేసురత్నం/ MHL0031031047/ విజయవాడ	ఆర్.ఎస్.నెం.196, డోర్ నెం.3-13, అసిస్ట్ నెం.956, విస్తీర్ణం 120 చదరపు గజాల విస్తీర్ణం, భట్ల పెనుమర్రు గ్రామం, భట్ల పెనుమర్రు గ్రామ పంచాయితీ, మొవ్వ మండలం, జిల్లా-కృష్ణా, పి.ఓ.భట్లపెనుమర్రు, కృష్ణ, ఆంధ్రప్రదేశ్:521138. తూర్పు: పెనుముస్తా యువన్ ఆస్తి, పడమర: పంచాయితీ రోడ్డు, దక్షిణం: మట్ట బాపమ్మ ఆస్తి, ఉత్తరం: ఉద్దగిరి కోటేశ్వరరావు ఆస్తి.	20-05-2025 & RS.526190/-	06-08-2025
8	మండల సువార్త, మండల రవి కుమార్ /MHL00310032397/ విజయవాడ	ఆర్.ఎస్.నెం.494/8, డోర్ నెం.10-70, అసిస్ట్ నెం.1454, విస్తీర్ణం 96.8 చదరపు గజాల విస్తీర్ణం, వెల్వడం గ్రామం, వెల్వడం గ్రామం పంచహాయత్ ఏరియా, మైలవరం మడలం, పి.ఓ.మైలవరం, జిల్లా-ఎన్టీఆర్, ఆంధ్ర ప్రదేశ్: పిన్-521230. తూర్పు: ప్రత్తిపాటి బుజ్జి ఇల్లు & స్థలం, పడమర: సిమెంట్ రోడ్, దక్షిణం: నిమ్మకూరి సుబ్బారావు ఇల్లు & స్థలం, ఉత్తరం: నల్లమోతు తిరుపతమ్మ ఇల్లు.	20-05-2025 & RS.516710/-	06-08-2025
9	దొండపాటి ఝాన్సీ, దొండపాటి రమేష్/MHL00310034461/ విజయవాడ	ఆర్.ఎస్.నెం.384-8, అసిస్ట్ నెం.1463, డోర్ నెం.9-152/4, విస్తీర్ణం 145.2 చదరపు గజాలు, రెడ్డిగూడెం గ్రామం & గ్రామ పంచాయితీ, పి.ఓ.రెడ్డిగూడెం మండలం, పి.ఓ.విస్సన్నపేట బజార్, జిల్లా-ఎన్టీఆర్, ఆంధ్రప్రదేశ్, పిన్: 521215. తూర్పు: బాడిపాటి యసమ్మ ఆస్తి, పడమర: పలిటిమల్ల మరియమ్మ ఆస్తి, దక్షిణం: రోడ్డు, ఉత్తరం: చిత్రల సంశ్యాసి ఆస్తి.	20-05-2025 & RS.543306/-	06-08-2025
10	మద్దాల యశోద, మద్దాల ఇస్రాయేలు/ MHL00310035775/ విజయవాడ	డి.నెం.895/3, డోర్ నెం.5-195, అసిస్ట్ నెం.1002, విస్తీర్ణం 169.4 చ.గ.లు, తూర్పుబాపట్ల గ్రామం, తూర్పు బాపట్ల గ్రామపంచాయితీ, హైదర్ పేట్, బాపట్ల మునిసిపాలిటీ, బాపట్ల మండలం, జిల్లా-బాపట్ల, పి.ఓ.బాపట్ల, ఆంధ్రప్రదేశ్, పిన్-522101, తూర్పు: కాంద్రు గాబ్రియేలు ఆస్తి, పడమర: పంచాయితీ రోడ్డు, దక్షిణం: పంచాయితీ రోడ్డు, ఉత్తరం: కత్తుల సారమ్మ ఆస్తి.	20-05-2025 & RS.535757/-	06-08-2025
11	మల్లెల శోభాదేవి, మల్లెల ఏడుకొండలు/ MHL00310035571/ విజయవాడ	ఆర్.ఎస్.నెం.110/1ఏ, డోర్ నెం.2-228, అసిస్ట్ నెం.428, విస్తీర్ణం145.2 చదరపు గజాల, పినపాక గ్రామం, పినపాక గ్రామ పంచాయితీ ప్రాంతం,జి కొండూరు మండలం, జి.కొండూరు, పి.ఓ.పినపాక, జిల్లా-ఎన్టీఆర్, ఆంధ్రప్రదేశ్-521228, తూర్పు: సిమెంట్ రోడ్డు, పడమర: బొర్రా యేసు ఇల్లు మరియు స్థలం, దక్షిణం: వేముల కొండ యేసు స్థలం, ఉత్తరం: గుణమాల శ్రీనివాస్ ఇల్లు మరియు స్థలం.	20-05-2025 & RS.530831/-	06-08-2025
12	పాసం లక్ష్మి, పాసెం కిషోర్/ MHL00310036137/ విజయవాడ	ఆర్.ఎస్.నెం.143/13, డోర్ నెం.13/183, అసిస్ట్ నెం..1146005188, విస్తీర్ణం 80.66 చదరపు గజాల తిరువూరు గ్రామం, తిరువూరు నగర పంచాయితీ, తిరువూరు మండలం, తిరువూరు, పి.ఓ.తిరువూరు, జిల్లా-ఎన్టీఆర్, ఆంధ్రప్రదేశ్: పిన్-521235. తూర్పు: సిమెంట్ రోడ్డు, పడమర: కంభంపాటి పుల్లయ్య స్థలం, దక్షిణం: కంభంపాటి పుల్లయ్య ఇల్లు మరియు స్థలం, ఉత్తరం: పాసం రామ కృష్ణ ఇల్లు మరియు స్థలం.	20-05-2025 & RS.535324/-	06-08-2025
13	మోదుగు రాములమ్మ, మోదుగు కృష్ణయ్య/ MHL00310034105/ విజయవాడ	ఆర్.ఎస్.నెం.141/6, డోర్ నెం.2-07, అసిస్ట్ నెం.207, విస్తీర్ణం 242 చదరపు గజాలు, పెదకొమిర గ్రామం, పెదకొమిర గ్రామ పంచాయితీ ప్రాంతం, గంపలగూడెం మండలం, పి.ఓ గంపలగూడెం, జిల్లా-ఎన్టీఆర్, ఆంధ్ర ప్రదేశ్, పిన్: 521403. తూర్పు: మోదుగు వెంకటేశ్వర్లు ఆస్తి, పడమర: ఆరుకుంట్ల ముత్తయ్య ఆస్తి, దక్షిణం: రోడ్డు, ఉత్తరం: తాళ్లూరి యేసోబు ఆస్తి.	20-05-2025 & RS.538864/-	06-08-2025
14	అబ్బదాసు ఎలిషా, అబ్బదాసు నాగమణి, అబ్బదాసు రాజశేఖర్/ NHL00310038053/ విజయవాడ	ఆర్.ఎస్.నెం.138/1ఏ, డోర్ నం.4-50, అసిస్ట్ నెం.492, విస్తీర్ణం 216 చదరపు గజాలు, భోగాపురం గ్రామం, భోగాపురం గ్రామ పంచాయితీ ప్రాంతం, పెదవేగి మండలం, పెదవేగి, పి.ఓ.భోగపురం బి.ఓ, జిల్లా-ఏలూరు, ఆంధ్రప్రదేశ్-పిన్-34007, తూర్పు: అబ్బదాసు లాజరు ఆస్తి, పడమర: పంచాయితీ రోడ్డు, దక్షిణం: పంచాయితీ రోడ్డు, ఉత్తరం: అబ్బదాసు రత్నం ఆస్తి.	20-05-2025 & RS.388956/-	06-08-2025
15	తొమ్మండ్రు శ్రీరాములు, తొమ్మండ్రు తిరుపతమ్మ, ఒంగ అంజయ్య/ NLAP0031016366/ విజయవాడ	ఆర్.ఎస్.నెం.26/1, డోర్ నెం.5/18, అసిస్ట్ నెం.360, విస్తీర్ణం 774.4చ.గ.ల ఆర్‌సిసి దాబాతో కూడిన నివాస స్థలం, దేవరగుంట గ్రామం & గ్రామ పంచాయితీ, నూజివీడు మండలం, ఎల్లూరు జిల్లా, పి.ఓ.నూజివీడు, ఆంధ్రప్రదేశ్, పిన్-521201. తూర్పు: పాసేజ్, పడమర: తొమ్మండ్రు ప్రభాకరరావు ఆస్తి, దక్షిణం: పంచాయితీ రోడ్డు, ఉత్తరం: తొమ్మండ్రు ప్రసాద రావు ఆస్తి.	16-05-2025 & Rs.973606/-	06-08-2025
16	బత్తుల నాగలక్ష్మి, బత్తుల శ్రీనివాసరావు/ MHL00310022587/ విజయవాడ	ఆర్.ఎస్.నెం.77, అసిస్ట్ నెం.137, డోర్ నెం.1/137, నివాస గృహం 96.8 చదరపు గజాల విస్తీర్ణం, ముక్కోల్లుపాడు గ్రామం & పంచాయితీ, నూజివీడు మండలం, పి.ఓ.నూజివీడు హెచ్.ఓ. ఏలూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్, పిన్: 421201, తూర్పు: పసుపులేటి సత్యానారాయణ, పశ్చిమం: దూరిశెట్టి శోభాచారి, దక్షిణం: పంచాయితీ రోడ్డు, ఉత్తరం: వక్కలగడ్డ మాణిక్యం.	16-05-2025 & Rs.522141/-	06-08-2025
17	చొప్పవరపు బాల సౌరి, చొప్పవరపు లుర్ధురాణి, కుందా మరియన్నా / NHL00310024419/ విజయవాడ	ఆర్ఎస్ నెం.83/2, డోర్ నెం.1-73, అసిస్ట్ నెం96, విస్తీర్ణం 193.6 చదరపు గజాలు, అల్లపురం గ్రామం & పంచాయితీ, గన్నవరం మండలం, పి.ఓ.అల్లపురం, జిల్లా-కృష్ణా, ఆంధ్రప్రదేశ్, పిన్-521101. తూర్పు: పంచాయితీ రోడ్డు, పడమర: పంచాయితీ రోడ్డు, దక్షిణం: దియ్యాల జోజిబాబు ఆస్తి, ఉత్తరం: చొప్పవరపు బాల స్వామి ఆస్తి.	16-05-2025 & Rs.839037/-	06-08-2025
18	ఇస్లావత్ సైదా నాయక్, ఇస్లావత్ క్రాంతి కుమార్, అజ్మీరా రమేష్ /NLAP0031026743/ విజయవాడ	ఆర్.ఎస్.నెం.554-2, డోర్ నెం.9-185, అసిస్ట్ నెం.1785, విస్తీర్ణం 242 చదరపు గజాలు, జుజ్జూరు శివారు, రంగపురం గ్రామం, జుజ్జూరు గ్రామ పంచాయితీ ప్రాంతం, జుజ్జూరు గ్రామ రెవెన్యూ ప్రాంతం, వీరలపాడు మండలం, ఎన్టీఆర్ జిల్లా, పి.ఓ జుజ్జూరు, ఆంధ్రప్రదేశ్, పిన్: 521181. తూర్పు: పంచాయితీ సిమెంట్ రోడ్డు, పడమర: ఇతరుల ఆస్తి, దక్షిణం: ఇస్లావత్ సైదా ఇల్లు, ఉత్తరం: ఇస్లావత్ దుబ్లా ఇల్లు.	16-05-2025 & Rs.993542/-	06-08-2025

తేది: 08-08-2025, ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

సిబిఎస్‌ఇ చైర్మన్ పదవీకాలం పొడిగింపు

న్యూఢిల్లీ : సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్‌ఇ) చైర్‌పర్సన్ రాహుల్ సింగ్ పదవీకాలాన్ని కేంద్రం పొడిగించింది. బీహార్ కేడర్‌కు చెందిన 1996 బ్యాచ్ ఐఎఎస్ అధికారి రాహుల్‌సింగ్ పదవీకాలాన్ని రెండేళ్లు పొడిగించినట్లు శుక్రవారం విడుదలైన అధికారిక ఉత్తర్వులు తెలిపాయి. గతేడాది మార్చి 13న సిబిఎస్‌ఇ చైర్మన్‌గా నియమితులయ్యారు. ఆయన పదవీకాలాన్ని 2025 నవంబర్ 11 నుండి 2027 నవంబర్ 11 వరకు రెండు పొడిగించడానికి క్యాబినెట్ నియామకాల కమిటీ (ఎసిసి) ఆమోదం తెలిపింది.

అమెరికా నుంచి ఆయుధాల కొనుగోళ్లు నిలిపివేయలేదు

- రక్షణ శాఖ ప్రకటన

న్యూఢిల్లీ : అమెరికా నుండి ఆయుధాల కొనుగోళ్లకు సంబంధించిన చర్చలను భారత్ నిలిపివేసిందంటూ వచ్చిన వార్తలను రక్షణ శాఖ శుక్రవారం ఖండించింది. ఆయుధాలు, యుద్ధ విమానాల కొనుగోళ్లు ప్రస్తుత విధానాలను అనుసరించి ముందుకు సాగుతున్నాయని తెలిపింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన అధిక సుంకాలతో భారత్ అమెరికా నుండి ఆయుధాలు, యుద్ధ విమానాలను కొనుగోలు చేయాలనే ప్రణాళికను నిలిపివేసిందని ముగ్గురు అధికారులు పేర్కొన్నట్లు జాతీయ మీడియా పేర్కొంది.

అలహాబాద్ హైకోర్టు జడ్జి కేసులో..

సిజెఐ లేఖతో సుప్రీంకోర్టు ఆదేశాలు వెనక్కి

న్యూఢిల్లీ : అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్‌కు క్రిమినల్ కేసులు అప్పగించవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. దీనిపై జస్టిస్ జెబి పార్దీవాలా నేతృత్వంలోని ధర్మాసనానికి భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ ఓ లేఖ రాశారు. అందులో జస్టిస్ ప్రశాంత్ కుమార్ విషయంలో ఇచ్చిన ఆదేశాలను పునఃపరిశీలించాలని కోరారు. దీంతో ఈ నెల 4న తాము ఇచ్చిన ఆదేశాల్లోని 2 పేరాలను సర్వోన్నత న్యాయస్థానం తొలగించింది. ఏ స్థాయిలోనైనా న్యాయమూర్తులు అందరూ సమర్ధవంతంగా పనిచేయాలని, తమ విధులను శ్రద్ధగా నిర్వర్తించాలని, రాజ్యాంగపరమైన మంచిని నెరవేర్చడానికి ఎల్లప్పుడూ ప్రయత్నించాలని సుప్రీంకోర్టు సూచించింది. తమ ఉత్తర్వు కాపీని అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి పంపాలని ధర్మాసనం తన రిజిస్ట్రీని ఆదేశించింది.

5న లా వర్సిటీ స్నాతకోత్సవం

ప్రజాశక్తి-సబ్బవరం (అనకాపల్లి జిల్లా)

స్థానిక దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం 8, 9, 10, 11, 12వ స్నాతకోత్సవాలు సెప్టెంబర్ 5న నిర్వహించనున్నట్లు ఉపకులపతి ప్రొఫెసర్ డి.సూర్యప్రకాశరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్సిటీలో ఆయా సంవత్సరాలలో లా కోర్సు పూర్తి చేసిన విద్యార్థులందరూ స్నాతకొత్సవంలో డిగ్రీలు అందుకునేందుకు ఈ నెల 23వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు యూనివర్సిటీ వెబ్ సైట్‌ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

సిఎం పర్యటనకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

ప్రజాశక్తి-మాడుగుల (అనకాపల్లి జిల్లా)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 9న పాడేరులో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా విమాడుగుల మండలం తాటిపర్తి గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటనకు అవసరమైన ప్రత్యామ్నాయ భద్రతా ఏర్పాట్లు చేపట్టడానికి అనకాపల్లి జిల్లా పోలీసులు పటిష్టమైన ప్రణాళికను రూపొందించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా నర్సీపట్నం ఆర్డీవో శ్రీ వి.వి. రమణలు హెలిప్యాడ్ ప్రదేశం, కీలక ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, హెలిప్యాడ్ వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు, అగ్నిమాపక సదుపాయాలు, బారికేడింగ్, వైద్య సేవలు, రూట్ మ్యాప్, ట్రాఫిక్ నియంత్రణ, జనసమూహ నియంత్రణ వంటి అంశాలపై సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు ఇచ్చారు. తాటిపర్తి గ్రామానికి సమీపంలో ఏర్పాటు చేస్తున్న ప్రత్యామ్నాయ హెలిప్యాడ్, రహదారి మార్గాలు, ఇతర ముఖ్య ప్రదేశాలను అధికారులు పరిశీలించారు. సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని ఆయా శాఖల అధికారులకు జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వి.వి.రమణ, అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, అడ్వాన్స్ సెక్యూరిటీ లైసెన్ ఆఫీసర్ ఆర్.పి.ఎల్.శాంతి కుమార్, డీఎస్పీలు ఎం.శ్రావణి, పి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు కదిరిదేవరపల్లి-తిరుపతి రైలు రద్దు

ప్రజాశక్తి-రాయదుర్గం (అనంతపురం జిల్లా)

కదిరిదేవరపల్లి నుంచి తిరుపతి వెళ్లే ప్యాసింజర్(57406) రైలు సర్వీసును ఈ నెల 9వ తేదీ (శనివారం) రద్దు చేసినట్లు నైరుతి రైల్వే అసిస్టెంట్ ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ బిఎల్.శివకుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మైసూరు-బాగల్‌కోట్ ప్రత్యేక రైలు సర్వీసుకు కోచ్, కంపార్ట్‌మెంట్ అవసరమైనందున కదిరిదేవరపల్లి-తిరుపతి రైలును ఒక రోజు రద్దు చేయనున్నట్టు రైల్వే వర్గాలు తెలిపాయి. రైలు ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

ట్రంప్ వద్దు

- అమెరికా కంపెనీలను బాయ్‌కాట్ చేయాలి
- 'ట్రంప్ టారిఫ్'లపై ఇంటర్నెట్‌లో భారతీయుల ఆగ్రహం

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యవహారశైలిపై భారతీయుల్లో వ్యతిరేకత పెరిగిపోతున్నది. భారత్‌తో పాటు ఇతర దేశాలపై ఎడాపెడా సుంకాలు విధిస్తున్న ఆయన తీరును వారు తప్పుబడుతున్నారు. ఒకప్పుడు ట్రంప్‌నకు మద్దతిచ్చినవారు, అమెరికాకు ఆయనే మళ్లీ అధ్యక్షుడు కావాలని కోరుకున్నవారు సైతం ఇప్పుడు ఆయన వద్దంటే వద్దు అని తెగేసి చెప్తున్నారు. ఈ మేరకు ఆన్‌లైన్ వేదికగా పలు సామాజిక మాధ్యమాల్లో ట్రంప్‌నకు, అమెరికా ఉత్పత్తులు, కంపెనీలకు వ్యతిరేకంగా ప్రచారం తీవ్రమైంది. అమెరికా కంపెనీలను బాయ్‌కాట్ చేయాలని, ట్రంప్ చర్యలను ప్రతిఘటించాలని కొందరు భారతీయులు పిలుపునిస్తున్నారు. ప్రముఖ ఆంగ్ల వార్త సంస్థ ఇండియాటుడేకు చెందిన ఓపెన్ - సోర్స్ ఇంటెలిజెన్స్ (ఓఎస్ఐఎన్‌టి) బృందం నిర్వహించిన విశ్లేషణలో భారత్‌లో 'ఎక్స్' వేదికగా ట్రంప్ వ్యతిరేక (యాంటీ ట్రంప్) సెంటిమెంట్ పెరిగిపోయిందని గుర్తించింది. ఇందులో భాగంగా ఈనెల 1 నుంచి 7 మధ్య వచ్చిన పోస్టులను పరిగణలోకి తీసుకున్నది. రష్యా నుంచి చమురు ఉత్పత్తుల కొనుగోలు చేస్తున్నదన్న కారణంతో భారత్‌పై ట్రంప్ ఇప్పటికే 25 శాతం సుంకాన్ని విధించారు. పెనాల్టీగా పేర్కొంటూ ఈనెల 28న మరో 25 శాతం టారిఫ్‌ను విధించేందుకు ట్రంప్ యంత్రాంగం సిద్ధమైన విషయం తెలిసిందే. తాజా విశ్లేషణ ప్రకారం.. భారత్‌పై ఆయన విధించిన టారిఫ్ పెరుగుదల భారతీయుల్లో ఈ ఆగ్రహానికి కారణమైంది. అమెరికా కంపెనీలను టార్గెట్ చేసుకుంటూ వాటిని బాయ్‌కాట్ చేయాలన్న క్యాంపెయిన్ 'ఎక్స్'లో తీవ్రమైంది. అమెరికాకు చెందిన ప్రముఖ వ్యాపారాలే లక్ష్యంగా వాటిని 'నిషేధించటం (బ్యాన్)', 'బాయ్‌కాట్' చేయాలనే కీలక పదాలను కలిగి ఉన్న 47 వేలకు పైగా ఎక్స్ పోస్టులు గత ఏడు రోజుల్లో పబ్లిష్ అయ్యాయి. ఇందులో పది వేల వరకు పోస్టులు కోకా - కోలాను బ్యాన్ చేయాలన్నాయి. 9,100కు పైగా పోస్టులు మెటాకు చెందిన ప్రముఖ సామాజిక మాధ్యమం ఫేస్‌బుక్‌ను టార్గెట్ చేసుకున్నాయి. స్టార్‌బక్స్‌ను బాయ్‌కాట్ చేయాలని 5,200కు పైగా పోస్టులు డిమాండ్ చేశాయి. ఇక 2,700 పోస్టులు పిజ్జాహట్‌ను, ఐదువేలకు పైగా పోస్టులు కెఎఫ్‌సిని టార్గెట్ చేశాయి. కనీసం పదివేల పోస్టులు 'బాయ్‌కాట్ యుఎస్ఎ', 'బాయ్‌కాట్ యుఎస్', 'బాయ్‌కాట్ అమెరికా' అనే కీలక పదాలను కలిగి ఉన్నాయి. ఈనెల 1 నుంచి 7 (మధ్యాహ్నం 3 గంటల వరకు) భారత్‌లోని ఎక్స్ వినియోగదారులు ఈ పోస్టులను చేశారు. ఆగస్టు 7న భారత్‌పై ట్రంప్ తొలిదశలో విధించిన 25 శాతం సుంకాలు అమల్లోకి వచ్చిన విషయం విదితమే.

ట్రంప్‌నకు వ్యతిరేకంగా ఆన్‌లైన్ క్యాంపెయిన్లు

ట్రంప్ తీరుపై ఆగ్రహంతో ఉన్న భారతీయులు ఆయనకు వ్యతిరేకంగా నిర్వహించిన ఆన్‌లైన్ క్యాంపెయిన్లలో భాగస్వాములయ్యారు. 1500కు పైగా పోస్టులు 'ట్రంప్ ఈజ్ అన్‌ఫిట్ ఫర్ ఆఫీస్' అనే హ్యాష్‌ట్యాగ్‌తో, 'అరెస్ట్ ట్రంప్' అనే హ్యాష్‌ట్యాగ్, కీలక పదాలతో కూడిన పోస్టులు 1900 ఉన్నాయి. దాదాపు 300 మంది నెటిజన్లు వ్యక్తిగత దూషణలు, అవమానపర్చే పదాలతో 3000కు పైగా పోస్టులు చేశారు. అమెరికా అధ్యక్షుడిని టార్గెట్ చేసుకుంటూ ఇలాంటి పదాలను వినియోగించే ధోరణి ఇటీవల ప్రపంచవ్యాప్తంగా విపరీతంగా పెరిగిపోయింది. గత ఏడు రోజుల్లో అంతర్జాతీయంగా 2.84 లక్షలకు పైగా ఎక్స్ పోస్టులు అలాంటి పదాలను కలిగి ఉన్నాయి.

ఇప్పటికే కెనడా, యూరప్ దేశాల్లో ట్రంప్ తీరుపై ఆగ్రహం

అమెరికా ఉత్పత్తులు, వ్యాపారాలను బహిష్కరించాలంటూ భారత్ నుంచి విస్తృతస్థాయిలో పిలుపులు రావటం బహుశా ఇదే మొదటిసారి అని విశ్లేషకులు చెప్తున్నారు. ట్రంప్ టారిఫ్ వార్‌పై భారత్ మాత్రమే కాదు.. ప్రపంచంలోని పలు దేశాలు సైతం ఇదే వైఖరిని అవలంభిస్తున్నాయి. ఈ ఆగ్రహం కెనడాలో మూడు నెలల క్రితమే ప్రారంభమైంది. అమెరికా ఆధిపత్యానికి చెక్ పెట్టాలని నిర్ణయించుకున్నది. ఈ మేరకు అత్యంత ప్రాచుర్యం కలిగిన అమెరికానో కాఫీని 'కెనడియానో'గా పేరు మార్చింది. ఇటు యూరప్‌లో సైతం అక్కడి వినియోగదారులు యూఎస్ అవలంభిస్తున్న విదేశాంగ విధానంపై కూడా ఇదే స్థాయిలో ఆగ్రహం వ్యక్తమవుతున్నది.

'ట్రంప్ టవర్‌పై అధిక పన్ను విధించాలి'

సుంకాలతో గందరగోళం సృష్టిస్తున్న ట్రంప్ వ్యవహారం విషయంలో ఆయనకు చెందిన 'ట్రంప్ టవర్'పై చర్చ నడుస్తున్నది. ట్రంప్ విధిస్తున్న సుంకాలకు ప్రతిగా హైదరాబాద్‌తో పాటు గురుగ్రామ్, కోల్‌కతా, ముంబయి, పూణేలలో గల 'ట్రంప్ టవర్' రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లో విలాసవంతమైన అపార్ట్‌మెంట్ల కొనుగోళ్లపై భారీ పన్నులు విధించాలని పలువురు సోషల్ మీడియా యూజర్లు అభిప్రాయపడుతున్నారు.

ఎస్‌సిఒ సదస్సుకు మోడీ!

- స్వాగతించిన చైనా

షాంఘై: ఈ నెలాఖరులో తియాంజిన్ వేదికగా జరగనున్న షాంఘై సహకార సదస్సుకు ప్రధాని మోడీ హాజరవుతారని వచ్చిన వార్తలను బీజింగ్ స్వాగతించింది. ఈ శిఖరాగ్ర సమావేశం సభ్యదేశాల మధ్య సంఘీభావం, స్నేహం, ఫలవంతమైన ఫలితాలకు వేదిక కానుందని ఆశాభావం వ్యక్తం చేసింది. ద్వైపాక్షిక వార్షిక సదస్సులో భాగంగా ప్రధాని మోడీ ఈ నెల 30న జపాన్‌లో పర్యటించనున్నారు. ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో షాంఘై సహకార సంస్థ సదస్సులో పాల్గొనేందుకు చైనా వెళ్లనున్నారు. ఇదే విషయంపై చైనా విదేశాంగ అధికార ప్రతినిధి గువా జియాకున్ స్పందిస్తూ.. ఎస్‌సిఒ సభ్యదేశాలు సహా 20 దేశాల నేతలు, 10 అంతర్జాతీయ సంస్థల అధిపతులు హాజరుకానున్నారని చెప్పారు. ప్రధాని జపాన్, చైనా పర్యటనలకు సంబంధించి అధికారికంగా ఇప్పటివరకు ఎటువంటి ప్రకటన వెలువడలేదు. ప్రధాని మోడీ చైనాలో చివరిసారిగా 2018లో పర్యటించారు. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ 2019లో భారత్‌లో పర్యటించారు. గతేడాది రష్యాలో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో చైనా అధ్యక్షుడితో ప్రధాని మోడీ భేటీ అయ్యారు.

ద్విభాషా విధానమే

- తమిళనాడు రాష్ట్ర విద్యా ప్రణాళికను ప్రకటించిన స్టాలిన్

చెన్నై : ద్విభాషా విధానమే తమిళనాడు రాష్ట్ర విద్యావిధానమని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ స్పష్టం చేశారు. తమిళం, ఆంగ్లం మాత్రమే బోధించాలనే తమ విధానాన్ని పునరుద్ఘాటించారు. చెన్నైలోని అన్నా సెంటినరీ లైబ్రరీ ఆడిటోరియంలో శుక్రవారం జరిగిన ఒక కార్యక్రమంలో స్టాలిన్ రాష్ట్ర విద్యా విధానాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బట్టీపట్టడానికి బదులుగా, విద్యార్థులు ఆలోచించడానికి, పనిచేయడానికి తోడ్పడటమే ఈ పాలసీ ఉద్దేశమని పేర్కొన్నారు. విద్యార్థులను సృజనాత్మకంగా తీర్చి దిద్దడం, విద్యను శారీరక్ష శిక్షణతో అనుసంధానించడం, తమిళ భాష ప్రాముఖ్యతను స్పష్టం చేయడం ఈ పాలసీ లక్ష్యమని అన్నారు. ఈ ఏడాది 12వతరగతి పరీక్షలు పూర్తి చేసిన వారిలో సుమారు 72శాతం మంది ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని, వంద శాతం సాధించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని చెప్పారు. ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ విద్యను తిరిగి రాష్ట్ర జాబితాలోకి తీసుకురావాలని అన్నారు. జస్టిస్ డి. మురుగేశన్ కమిటీ చేసిన సిఫారసుల ఆధారంగా ప్రత్యేక రాష్ట్ర విద్యా విధానాన్ని రూపొందించారు. ఈ కమిటీలో విద్యావేత్తలు, క్రీడలు, సంగతం వంటి రంగాలకు చెందిన నిపుణులు ఉన్నారు. త్రిభాషా సూత్రాన్ని తప్పనిసరి చేస్తూ జాతీయ విద్యావిధానం అమలు చేయాలన్న కేంద్రం ఒత్తిడికి తలొగ్గకుండా, రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా ద్విభాషా విధానాన్ని స్టాలిన్ ప్రభుత్వం పునరుద్ఘాటించడం గమనార్హం.

కార్పొరేషన్ రుణాలు ఇచ్చేనా..!

- ఎస్‌సి, బిసి, కాపు కార్పొరేషన్ రుణాల మంజూరుపై అయోమయం
- దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించి అర్ధాంతరంగా నిలిపివేత
- ఉపాధి కోసం వేలాది మంది అర్హుల ఎదురుచూపు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ప్రభుత్వం ఎస్‌సి, బిసి, కాపు కార్పొరేషన్ రుణాలపై వ్యవహరిస్తున్న తీరు జనాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కార్పొరేషన్ రుణం మంజూరైతే ఉపాధి దొరుకుతుందని ఎదురుచూస్తున్న వేలాది మంది పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. గత వైసిపి ప్రభుత్వం కార్పొరేషన్ రుణాలు ఇవ్వకుండా ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ, బిసి, కాపు సామాజిక తరగతులను మోసం చేసిందంటూ కూటమి నేతలు ఎన్నికల్లో విమర్శలు గుప్పించారు. తాము అధికారంలోకి వస్తే మళ్లీ కార్పొరేషన్ రుణాలు పునరుద్ధరిస్తామని కూటమి నేతలు ఎన్నికల్లో హామీ ఇచ్చారు. ఈ ఏడాది మార్చిలో బిసి, కాపు కార్పొరేషన్ రుణాలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేశారు. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో బిసి కార్పొరేషన్ కింద 3,600 యూనిట్లు, కాపు కార్పొరేషన్ కింద 1,387 యూనిట్లు, ఇడబ్ల్యూఎస్ కోటా కింద 215 యూనిట్లు మంజూరు చేసినట్లు ప్రకటనలు సైతం ఇచ్చారు. మార్చి పదో తేదీ నుంచి 20వ తేదీ వరకూ దరఖాస్తుల స్వీకరణ సైతం చేపట్టారు. దాదాపు 25 వేలకుపైగా దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తేల్చారు. దరఖాస్తుదారులకు మండల పరిషత్ అధికారులు ఇంటర్వ్యూల ప్రక్రియ సైతం పూర్తి చేశారు. ఇంకేముంది కార్పొరేషన్ రుణం వచ్చేసినట్లే అని అంతా అనుకున్నారు. అదే సమయంలో ఎస్‌సి కార్పొరేషన్ రుణాలకు నోటిఫికేషన్ ఇచ్చారు. మే పదో తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించారు. దాదాపు మూడు వేల దరఖాస్తులు వరకూ వచ్చినట్లు లెక్కలు వేశారు. ఏం జరిగిందో, ఏమో తెలీదు హఠాత్తుగా కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తుల స్వీకరణను ప్రభుత్వం నిలిపివేసింది. ఎందుకు నిలిపివేశారో కారణాలు సైతం చెప్పలేదు. సాంకేతిక కారణాల వల్ల నిలిపివేసినట్లు చెబుతూ మసిపూసి మారేడు కాయ చేస్తున్న పరిస్థితి ఉంది. కార్పొరేషన్ రుణాల ప్రక్రియను నిలిపివేసి దాదాపు మూడు నెలలు కావస్తోంది. ఇప్పటికీ ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందనా లేకుండాపోయింది.

రుణాలిచ్చేనా అంటూ అనుమానాలు

గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ఒక్క కార్పొరేషన్ రుణమూ ఇవ్వలేదు. ఎస్‌సి, బిసి, కాపులకు అందిన సంక్షేమ పథకాల సొమ్మును లెక్కలు చెబుతూ మభ్యపెట్టేందుకు ప్రయత్నించింది. దీంతో ఆయా సామాజిక తరగతుల నుంచి వైసిపి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. కార్పొరేషన్ రుణాలపై సోషల్ మీడియాలో పెద్దఎత్తున విమర్శలు సైతం వెల్లువెత్తాయి. 2019కు ముందు పాలించిన ప్రభుత్వాలు కార్పొరేషన్ రుణాలకు పెద్దపీట వేస్తూ వచ్చాయి. దీంతో ఎన్నో కుటుంబాలు వ్యాపారాలకు సంబంధించిన యూనిట్లు ఏర్పాటు చేసుకుని ఉపాధి పొందాయి. ఇన్నోవా కార్లు వంటివి సైతం కార్పొరేషన్ రుణాల కింద మంజూరు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ కార్పొరేషన్ రుణాలపై అంతా ఆశలు పెట్టుకున్నారు. నోటిఫికేషన్ ఇచ్చినట్లే ఇచ్చి ప్రభుత్వం నిలిపివేసింది. సబ్సిడీపై కార్పొరేషన్ రుణం వస్తే యూనిట్ ఏర్పాటు చేసుకుని ఉపాధి పొందవచ్చునని వేలాది మంది కళ్లుకాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటిపోయింది. ఇప్పటి వరకూ కార్పొరేషన్ రుణాల వ్యవహారం ముందుకు సాగని పరిస్థితి ఉంది. కార్పొరేషన్ రుణాలపై ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకుని మంజూరు చేయాలని వేలాది మంది కోరుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఎస్‌సి, బిసి, కాపు సామాజిక తరగతుల్లోని యువతకు న్యాయం చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటుందో, లేదో వేచిచూడాలి.

గాజా స్వాధీన ప్రణాళికకు ఇజ్రాయిల్ సెక్యూరిటీ క్యాబినెట్ ఆమోదం

- ప్రణాళికను తక్షణమే విరమించుకోవాలి : ఐరాస

టెల్ అవీవ్ : గాజా నగరాన్ని మొత్తంగా స్వాధీనం చేసుకునే ప్రణాళికకు ఇజ్రాయిల్ సెక్యూరిటీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ విషయాన్ని ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నిర్ణయంతో ఇప్పటికే 22 నెలలుగా గాజాపై సాగుతున్న ఇజ్రాయిల్ దురాగతాలు మరింత తీవ్రస్థాయికి చేరుకుంటాయని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. గురువారం రాత్రి ప్రారంభమైన సెక్యూరిటీ క్యాబినెట్ సమావేశం శుక్రవారం తెల్లవారుజాము వరకూ కొనసాగింది. ఈ సమావేశం ప్రారంభానికి ముందు ప్రధాని నెతన్యాహూ మాట్లాడుతూ హమాస్‌ను నాశనం చేయడానికి గాజా స్ట్రిప్‌ను పూర్తిగా నియంత్రణలోకి తీసుకోవాలని ఇజ్రాయిల్ భావిస్తున్నట్లు తెలిపారు. ఇజ్రాయిల్ భద్రత కోసం గాజాను స్వాధీనం చేసుకుంటామని చెప్పారు. ఆ తరువాత దానిని అరబ్ దళాలకు అప్పగించాలనుకుంటున్నామని తెలిపారు. గాజాను పూర్తిగా ఆక్రమించాలనుకుంటున్న ఇజ్రాయిల్ ప్రణాళికపై స్వదేశంలోనే ఆందోళనలు, నిరసనలు వ్యక్తమవుతున్నాయి. గాజాలో బందీలుగా ఉన్న ఇజ్రాయిలీలకు ఇది ముప్పు కలిగిస్తుందని భయపడుతున్నారు. జెరూసలేంలో ఈ క్యాబినెట్ సమావేశం జరిగిన భవనం వెలుపల కొంతమంది నిరసన తెలిపారు. ఇజ్రాయిల్ మాజీ అత్యున్నత భద్రతాధికారులు కూడా ఈ ప్రణాళికను వ్యతిరేకించారు. సైన్యంపై మరింత ఒత్తిడి తీసుకొస్తుందని ఇజ్రాయిల్ సైనిక చీఫ్ ఆఫ్ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఇయాల్ జమీర్ హెచ్చరించారు.

ఆ ప్రణాళికను విరమించుకోవాలి : ఐరాస

గాజాను పూర్తిగా స్వాధీనం చేసుకోవాలనే ప్రణాళికను ఇజ్రాయిల్ వెంటనే విరమించుకోవాలని ఐరాస విజ్ఞప్తి చేసింది. ఈ ప్రణాళికపై ఐరాస మానవహక్కుల చీఫ్ వోల్కర్ టర్క్ స్పందిస్తూ ఇజ్రాయిల్ తన ఆక్రమణను వీలైనంత త్వరగా నిలిపివేయాలని అన్నారు. ఈ ప్రణాళిక రెండు దేశాల పరిష్కారం, పాలస్తీనియన్ల స్వయం నిర్ణయాధికార హక్కును సాధించాలనే తీర్పునకు విరుద్ధంగా ఉందని టర్క్ విమర్శించారు. అడ్డంకులు లేకుండా పూర్తిస్థాయిలో మానవతా సాయాన్ని గాజాలోకి అనుమతించాలని స్పష్టం చేశారు. హమాస్ బేషరతుగా బందీలను విడుదల చేయాలని, ఇజ్రాయిల్ కూడా ఏకపక్షంగా నిర్బంధించిన పాలస్తీనియన్లను విడుదల చేయాలని అన్నారు.

ముమ్మాటికీ తప్పే : బ్రిటన్ ప్రధాని

ఈ ప్రణాళికపై బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ స్పందిస్తూ.. బెంజమిన్ నిర్ణయం ముమ్మాటికీ తప్పేనని అన్నారు. జెరూసలెం ప్రభుత్వం దీనిపై పునః సమీక్షించాలని కోరారు. దీనివల్ల ఘర్షణలు మరింతగా పెరిగి, రక్తపాతానికి దారితీసే ప్రమాదం ఉందన్నారు.

సైనిక పరికరాల ఎగుమతుల నిలిపివేత : జర్మనీ ఛాన్సలర్

ఇజ్రాయిల్‌కు ఆయుధాలు, సైనిక పరికరాల ఎగుమతులను నిలిపివేస్తున్నట్లు జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్ ప్రకటించారు. గాజాను స్వాధీనం చేసుకోవడం హమాస్‌ను నిరాయుధీకరణ చేయడం, బందీలను విడిపించడం అన్న లక్ష్యాలను ఏ విధంగా సాధిస్తుందో అర్థం కావడం లేదని అన్నారు.

భారత్ నుంచి కొనుగోళ్ల నిలిపివేత

- అమెజాన్, వాల్‌మార్ట్ తదితర సంస్థల నిర్ణయం

వాషింగ్టన్ : ట్రంప్ సుంకాల రెట్టింపు ప్రకటన తర్వాత అమెజాన్, వాల్‌మార్ట్, టార్గెట్, గ్యాప్ వంటి ప్రధాన సంస్థలు భారతదేశం నుంచి ఆర్డర్లను నిలిపివేసినట్లు సంబంధిత వర్గాలు శుక్రవారం ప్రకటించాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారతీయ వస్తువులపై 50శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. తదుపరి నోటీసు వచ్చే వరకు వస్త్రాలు, ఫ్యాషన్ ఉత్తతులను నిలిపివేయాలని కోరుతూ అమెరికా సంస్థలు భారత ఎగుమతిదారులకు లేఖలు, మెయిల్స్ పంపినట్లు తెలిపాయి. అదనపు సుంకాల భారాన్ని భారత కొనుగోలుదారులు చెల్లించాలా లేదా అమెజాన్, వాల్‌మార్ట్ సంస్థలు భరించాలా అన్న అంశంపై స్పష్టత రావాల్సి వుందని పేర్కొన్నాయి. అధిక సుంకాల ఖర్చులను 30శాతం నుండి 35 శాతం వరకు పెంచవచ్చని, దీంతో ఆర్డర్లు 40శాతం నుండి 50శాతం తగ్గే అవకాశం ఉందని, సుమారు 4 - 5 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లవచ్చని తెలిపాయి. భారత్‌లో వెల్స్పన్ లివింగ్, గోకల్దాస్ ఎక్స్‌పోర్ట్స్, ఇండో కౌంట్, ట్రైడెంట్ వంటి ప్రధాన ఎగుమతిదారు సంస్థలు అమెరికా అమ్మకాలతో 40 శాతం నుండి 70శాతం వరకు లాభాలను ఆర్జిస్తున్నాయి. సుంకాల పెంపుతో అమెరికా నుండి ఆర్డర్లు నిలిచిపోయే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. భారతీయ దుస్తులు, ఫ్యాషన్ ఉత్పతులకు అమెరికా అతిపెద్ద దిగుమతిదారుగా ఉంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత్ నుండి 36.61 బిలియన్ డాలర్ల ఎగుమతులు వెళ్లగా, వాటిలో 28 శాతం అమెరికాకే వెళ్లాయి. బంగ్లాదేశ్, వియత్నాం వంటి దేశాలపై అమెరికా 20శాతం మాత్రమే సుంకాలు విధించడంతో .. ఈ ఉత్పత్తుల కోసం భారత్‌కు ప్రత్యామ్నాయాన్ని ఎంచుకునే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

భారత్‌తో ఎలాంటి వాణిజ్య చర్చలు ఉండవ్ : ట్రంప్

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారత్‌పై కఠిన వైఖరి అవలంభిస్తున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌తో ఎలాంటి వాణిజ్య చర్చలు ఉండవని తాజాగా స్పష్టం చేశారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై ట్రంప్ భారీగా సుంకాలు విధించిన విషయం విదితమే. ఇప్పటిదాకా అమెరికాపై ఆధారపడిన భారత్.. తప్పని పరిస్థితుల్లో చైనా, రష్యా, బ్రెజిల్‌తో జతకట్టడానికి సిద్ధమవుతోందనే చర్చ నడుస్తోంది.

భారత తయారీ రంగానికి దెబ్బే

- ట్రంప్ టారిఫ్‌లపై మూడీస్ రేటింగ్స్ హెచ్చరిక

న్యూఢిల్లీ : భారత దిగుమతులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన అధిక సుంకాలు తయారీ రంగాన్ని తీవ్రంగా దెబ్బతీయవచ్చని, ఆర్థిక వృద్ధిని నెమ్మదిస్తాయని మూడీస్ రేటింగ్స్ శుక్రవారం హెచ్చరించింది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందంటూ ట్రంప్ భారత్ దిగుమతులపై అదనంగా 25శాతం సుంకాలను విధించిన సంగతి తెలిసిందే. మార్చి 2026తో ముగిసే ఆర్థిక సంవత్సరానికి భారతదేశ వాస్తవ జిడిపి వృద్ధి ప్రస్తుతం అంచనా వేసిన 6.3 శాతంలో నుంచి సుమారు 0.3శాతం మందగించవచ్చని తెలిపింది. 2025 తర్వాత, ఇతర ఆసియా పసిఫిక్ దేశాలతో పోలిస్తే చాలా విస్తృతమైన టారిఫ్ అంతరం భారతదేశ తయారీ రంగాన్ని ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్ వంటి అధిక విలువ కలిగిన రంగాలను అభివృద్ధి చేయాలనే ఆశయానికి తీవ్రంగా నష్టం కలిగిస్తుందని పేర్కొంది. సుంకాల భారాన్ని తప్పించుకునేందుకు రష్యా చమురు దిగుమతులను తగ్గిస్తే.. అదే స్థాయిలో చమురు దిగుమతులను పొందడం భారత్‌కు కష్టతరం అవుతుందని సూచించింది. పెట్టుబడుల ప్రవాహాలకు ఆటంకం ఏర్పడటంతో దిగుమతుల విలువ పెరిగి లోటు పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ రెండు అంశాల దృష్ట్యా చర్చలతో పరిష్కారం లభించే అవకాశం ఉందని భావిస్తున్నామని మూడీస్ తెలిపింది.

త్వరలో పంచాయతీల నిధులు జమ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్

2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మూడో విడత కేంద్ర ప్రభుత్వం 15 శాతం నిధులు రూ.1120 కోట్లు వెంటనే విడుదల కానున్నాయని, అవి సెప్టెంబర్ నెలాఖరులోగా పంచాయతీల ఖాతాలో జమ అవుతాయని రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ తెలిపారు. శుక్రవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో విశాఖ జిల్లా పంచాయతీరాజ్ ఛాంబర్, సర్పంచుల సంఘం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం ద్వారా పంపిన నిధులు గత ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా సర్పంచుల ఖాతాలో జమ చేయకుండా సుమారు రూ.8669 కోట్లు దారి మళ్లించి పంచాయతీలను, సర్పంచులను భ్రష్టు పట్టించారని గుర్తు చేశారు. 2024- 25 వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రెండో విడత నిధులు రూ.1120 కోట్లు వెంటనే విడుదల చేసి సర్పంచుల ఖాతాలో జమ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్‌లకు వినతి పత్రం అందించామని వారు స్పందిస్తూ సెప్టెంబర్ నెలాఖరులోపల సర్పంచ్‌ల ఖాతాలో జమ చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు, పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.వినోద్‌రాజు, ఉమ్మడి విశాఖజిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు చింతకాయల ముత్యాలు, పంచాయతీరాజ్‌ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వానపల్లి ముత్యాలరావు, చిత్తూరు జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు చుక్కా ధనుంజయ యాదవ్ లు పాల్గొన్నారు.

రాయదుర్గం పరిసరాల్లో ఎలుగుబంటి సంచారం

ప్రజాశక్తి-రాయదుర్గం (అనంతపురం జిల్లా)

రాయదుర్గం పట్టణంలోని కురాకుల గుట్ట శివాలయం వద్ద శుక్రవారం సాయంత్రం స్థానికులకు ఎలుగుబంటి కనిపించింది. బైపాస్ రోడ్డు పక్కన కురాకుల గుట్టపై శివాలయం మెట్ల వద్ద ఎలుగుబంటి సంచరి స్తుండగా స్థానికులు గుర్తించారు. కొంతకాలంగా ఎలుగుబంటి కురాకుల గుట్టలో నివసిస్తూ తరచూ బైపాస్ రోడ్డు, జాతీయ రహదారి, దుగ్గిలమ్మ ఆలయం, తదితర ప్రాంతాల్లో సంచరిస్తోంది. ఆయా ప్రాంతాల్లో ఎలుగుబంటి సంచరిస్తుండడాన్ని స్థానికులు పలుమార్లు గమనించారు. కురాకుల గుట్ట వద్ద గ్యాస్ గోడౌన్‌తో పాటు ముత్రాసు కాలనీ, రాజీవ్ గాంధీ కాలనీ ఉండగా చాలామంది నివాసం ఉంటున్నారు. ఆ పరిసరాల్లో పట్టపగలే ఎలుగుబంటి సంచరిస్తుండడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటికి రావడానికి భయపడుతున్నారు. ఇకనైనా అటవీశాఖ అధికారులు స్పందించి ఎలుగుబంటిని బంధించి నివాస ప్రాంతాలకు దూరంగా అడవుల్లోకి తరలించాలని ఈ ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

టమోటాకు తెగుళ్లు!

- వర్షాల రాకతో తెగుళ్ల ఉధృతి
- కళ్యాణదుర్గం డివిజన్‌లో 15వేల ఎకరాలు సాగు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

అనంతపురం జిల్లాలో టమోటా రైతులను తెగుళ్ల కష్టాలు వెంటాడుతున్నాయి. ప్రస్తుతం టమోటా ధర ఆశాజనకంగా ఉన్నా తెగుళ్లతో రైతులు కుదేలవుతున్నారు. పంట సాగు ప్రారంభం నుంచి వేలాది రూపాయల పెట్టుబడులను ఖర్చు చేశారు. తీరా కోత సమయానికి టమోటా కాయలకు మచ్చతెగుళ్లు రావడంతో పంట ఎందుకూ పనికి రాకుండా పోతోంది. ఈ మచ్చతెగుళ్లతో 70 శాతం పంట నష్టం జరుగుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మచ్చతెగుళ్ల సోకిన కాయలను వ్యాపారులు కొనుగోలు చేయడం లేదు. పండిన పంటలో 70 శాతం కాయలకు ఈ తెగుళ్లు ఉండడంతో రైతులకు కనీసం పెట్టు బడులకు కూడా వెనక్కు రావడం లేదు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఈ తెగుళ్ల ఉధృతి మరింత ఎక్కువ అవుతోంది.

కళ్యాణదుర్గం డివిజన్‌లో అత్యధికంగా సాగు

పండ్ల తోటల సాగులో అనంతపురం జిల్లాలో కళ్యాణదుర్గం డివిజన్ రైతులు ముందు వరుసలో ఉన్నారు. టమోటా పంట జిల్లా వ్యాప్తంగా 10 డివిజన్‌లలో 18,750 ఎకరాలలో సాగైంది. ఇందులో సుమారు 15,220 ఎకరాలు కళ్యాణదుర్గం డివిజన్‌లోని ఆరు మండలాల్లో సాగు జరిగినట్లు జిల్లా ఉద్యానవన అధికారులు చెబుతున్నారు.

ధరా ఆశాజనకంగా ఉన్నా నష్టమే..

ప్రస్తుతం దిగుబడి అందుతున్న టమోట 15కిలోల బాక్సు రూ.300 నుంచి రూ.500 వరకు ధర పలుకుతోంది. మచ్చతెగుళ్ల లేని కాయలు నాణ్యతగా ఉంటే బాక్సు రూ.500 తగ్గకుండా ధర వస్తోంది. ధర బాగా ఉండడంతో రైతులు ఆనంద పడ్డారు. మచ్చతెగుళు రావడంతో ఒక్కసారిగా రైతుల ఆశలు ఆవిరయ్యాయి. మచ్చ తెగుళ్లు ఉన్న కాయలను వ్యాపారులు కొనేందుకు కూడా ముందుకు రావడం లేదు. కళ్యాణదుర్గం మార్కెట్, అనంతపురం, కడప, బెంగళూరు, హైదరాబాదు, కోలార్ పట్టణానికి టమోటాను రైతులు తరలించి అమ్మకాలు చేస్తున్నారు. అంతదూరం రవాణా ఛార్జీలు, కూలీల ఖర్చులు పోను రైతులకు నామమాత్రపు ఆదాయమే లభిస్తోంది. ఎలాంటి తెగుళ్లు రాకుంటే 15 కిలోల బాక్సులు ఒకఎకరాకు వెయ్యిదాక దక్కుతాయి. ప్రస్తుత రేటు ప్రకారం సరాసరి బాక్సుధర రూ.350 వేసుకున్నా ఎకరాకు రూ.3లక్షలకు పైగానే ఆదాయం వస్తుంది. మచ్చతెగుళ్ల కారణంగా 70 శాతం పంటను వ్యాపారులు బయట పడేయడంతో రూ.70 వేలకు మించి రైతుకు రావడం లేదు.

3 సిలిండర్లు కట్

- ఉజ్వల యోజనలో ఇక 9 గ్యాస్ బండలే

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

గ్యాస్ సబ్సిడీలో ఏడాదికి 3 సిలిండర్లకు కేంద్రం కోత విధించింది. ఇక ఏడాదికి 9 సిలిండర్లకే రాయితీ ఇవ్వాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించింది. ప్రస్తుతం ప్రధాన మంత్రి ఉజ్వల యోజన (పిఎంయువై) లబ్ధిదారులకు 14.2 కేజీల సిలిండర్‌పై రూ.300 చొప్పున ఏడాదికి 12 రీఫిల్స్‌కు గానూ సబ్సిడీని ప్రభుత్వం అందిస్తుంది. తాజా నిర్ణయం ప్రకారం 12 సిలిండర్ల నుంచి 9 సిలిండర్లకు సబ్సిడీని తగ్గించింది. శుక్రవారం నాడిక్కడ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గం సమావేశమైంది. అనంతరం కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మంత్రివర్గ నిర్ణయాలను వెల్లడించారు. 2025 జులై ఒకటి నాటికి దేశవ్యాప్తంగా 10.33 కోట్ల పిఎంయువై కనెక్షన్లు ఉన్నాయన్నారు.

ప్రపంచ బ్యాంకు రుణంతో మెరిట్ పథకం

సాంకేతిక విద్యలో బహుళ విభాగ విద్య, పరిశోధన మెరుగుదల (మెరిట్) పథకానికి రూ.4,200 కోట్లతో బడ్జెట్ మద్దతును కేంద్ర మంత్రివర్గం ఆమోదించిందని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. రూ.4,200 కోట్లతో కూడిన ఈ పథకానికి, ప్రపంచబ్యాంకు నుండి రుణంగా రూ.2,100 కోట్లు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ఎల్‌పిజి సరఫరాకు సంబంధించి ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు ఐఒసిఎల్, బిపిసిఎల్, హెచ్‌పిసిఎల్‌లకు రూ.30 వేల కోట్ల నష్టపరిహారాన్ని ఇచ్చేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని మంత్రి చెప్పారు. తమిళనాడు, త్రిపురల్లో పలు రహదారుల నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. అమెరికా విధించిన 50 శాతం సుంకాలపై మంత్రివర్గ సమావేశంలో చర్చ జరిగినట్లు తెలిసింది.

ఇసి తీరుపై ప్రతిపక్షాల ఆగ్రహం

- 'మా ఓటు, మా హక్కు, మా పోరాటం' అంటూ నినాదాల హోరు

పార్లమెంట్ ఆవరణలో ఆందోళన చేస్తున్న ప్రతిపక్ష పార్టీల ఎంపీలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై పార్లమెంటు దద్దరిల్లింది. ఎస్ఐఆర్‌పై చర్చించాల్సిందేనని ప్రతిపక్షాలు పట్టు పట్టాయి. పార్లమెంటు లోపల, బయట ప్రతిపక్ష సభ్యులు ఆందోళన చేపట్టారు. చర్చకు అంగీకరించకుండా కేంద్రం మొండివైఖరి అవలంభించడంతో పార్లమెంటు ఉభయ సభలు వాయిదాపడ్డాయి. శుక్రవారం లోక్‌సభ ప్రారంభం కాగానే స్పీకరు ఓం బిర్లా ప్రశ్నోత్తరాలు నిర్వహించేందుకు ప్రయత్నించారు. ప్రతిపక్ష ఎంపిలు వెల్‌లోకి దూసుకెళ్లి, ప్లకార్డులు పట్టుకుని ఎస్ఐఆర్‌పై చర్చించాలని నినాదాలు హోరెత్తించారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. వెంటనే సభను స్పీకరు ఓం బిర్లా మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షాల ఆందోళన కొనసాగింది. దీంతో సభను మధ్యాహ్నం 3 గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షాల ఆందోళన కొనసాగింది. దీంతో సభను సోమవారానికి వాయిదా వేశారు. రాజ్యసభలోనూ ప్రతిపక్షాల ఆందోళన కొనసాగింది. సభ తొలుత మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలోనూ ప్రతిపక్షాల ఆందోళన కొనసాగడంతో సభ సోమవారానికి వాయిదా వేశారు. వివిధ అంశాలపై చర్చించాలని సభ్యులు 267 రూల్ కింద ఇచ్చిన 20 నోటీసులను రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ తిరస్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సభ అంతరాయాల వల్ల 56.49 గంటల కోల్పోయిందని అన్నారు.

పార్లమెంటు ఆవరణలో ప్రతిపక్షాల ఆందోళన

పార్లమెంటు ఆవరణలో బీహార్‌లో ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్)కు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. శుక్రవారం పార్లమెంటు ఆవరణలో మకరద్వారం వద్ద 'మా ఓటు, మా హక్కు, మా పోరాటం' అంటూ ప్రతిపక్ష ఎంపిలు ఆందోళన చేపట్టారు. ప్లకార్డులు పట్టుకుని మోడీ ప్రభుత్వానికి, కేంద్ర ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, సిపిఎం ఎంపిలు జాన్ బ్రిట్టాస్, వి శివదాసన్, డిఎంకె ఎంపి కనిమొళి, ఎ రాజా, ఎస్‌పి ఎంపి సుప్రియా సులే, ఎన్‌సిపి ఎంపి రాంగోపాల్ యాదవ్, ఆర్‌జెడి ఎంపి మనోజ్ కుమార్ ఝా ఇతర ప్రతిపక్ష ఎంపిలు పాల్గొన్నారు. ఎస్ఐఆర్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితాను సవరించి ఇటీవల ఎన్నికల సంఘం విడుదల చేసిన ముసాయిదా జాబితాలో లక్షల మంది ఓట్లు గల్లంతయ్యాయని ఆగ్రహించారు.

ఓట్ల అవకతవకల్లో ఇసి వైఖరిపై ప్రతిపక్షాల ఆగ్రహం

ఓట్ల అవకతవకల వ్యవహారంలో కేంద్ర ఎన్నికల సంఘం వైఖరిపై ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. శుక్రవారం పార్లమెంటు ఆవరణలో సిపిఎం ఎంపి జాన్ బ్రిట్టాస్ మాట్లాడుతూ.. 'బిజెపికి ఇసి బి టీమ్‌గా మారిందని, రెండు కార్యాలయాలను విలీనం చేసినట్లుంది. ప్రభుత్వం ప్రజాస్వామ్యం పట్ల సీరియస్‌గా ఉంటే, పార్లమెంటులో పూర్తిస్థాయి చర్చకు అనుమతించాలి' అని అన్నారు. కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా మాట్లాడుతూ.. 'ప్రభుత్వానికి ఎస్ఐఆర్ గురించి సభలో చర్చించే ధైర్యం లేదు. వారు ఈ అంశాన్ని సభలో ఎందుకు చర్చిస్తారు? ప్రభుత్వం చాలా బలహీనంగా ఉంది, సభను నడపలేకపోతోంది' అని విమర్శించారు. 'ఇసి అఫిడవిట్ ఎందుకు అడుగుతుంది? ఉద్దేశపూర్వకంగా తప్పు జరిగితే, వారు దానిపై దర్యాప్తు చేయాలి. మీరు మాకు ఓటరు జాబితాను ఎందుకు అందించడం లేదు? మీరు ఎందుకు దర్యాప్తు చేయడం లేదు? విధానసభ ఎన్నికల్లో ప్రతి ఓటరు ఎంత కీలకమో వారికి అర్థమైందా? దాదాపు లక్ష మంది ఫేక్ ఓటర్లతో ఎవరు గెలుస్తారో వారు స్పష్టంగా నిర్ణయించగలరు' అని అన్నారు. ఎన్‌సిపి ఎంపి సుప్రియా సూలే మాట్లాడుతూ.. 'రాహుల్ గాంధీ వివరణాత్మక ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఒక చర్చ జరిగింది. ప్రతి రాష్ట్రం, జిల్లా, తాలూకాలో ప్రజాస్వామ్యాన్ని విశ్వసించే వారందరి ముందు అలాంటి ప్రెజెంటేషన్‌ను ప్రదర్శించాలని శరద్ పవర్ సూచించారు. ఎన్నికల కమిషన్ స్వతంత్ర సంస్థ అయితే స్పందించాలి' అని అన్నారు. జెఎంఎం ఎంపి మహువా మాఝీ మాట్లాడుతూ 'రాహుల్ గాంధీ దేశం ముందు ఒక ప్రెజెంటేషన్ ఇచ్చారు. వాస్తవాలు వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఆయన అబద్ధం చెబుతున్నారని భావిస్తే, వారు దానిని నిరూపించాలి' అని పేర్కొన్నారు.

అనుమానాలను తొలగించాలి

- ఎన్నికల ప్రక్రియపై ప్రజావిశ్వాసాన్ని పునరుద్ధరించాలి
- ఇందుకు తక్షణ పరిష్కార చర్యలు తీసుకోవాలి
- ఎన్నికల కమిషన్‌ను కోరిన సిపిఎం పొలిట్‌బ్యూరో

న్యూఢిల్లీ : దేశంలో ఎన్నికల ప్రక్రియపై రాజకీయ పార్టీలు, ఇతరులు లేవనెత్తిన వివిధ ఆందోళనలు, అనుమానాలను తొలగించాలని భారత ఎన్నికల సంఘం (ఇసిఐ)ని సిపిఎం పొలిట్‌బ్యూరో కోరింది. ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు తక్షణ పరిష్కార చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. "ఇటీవలి కాలంలో ఎన్నికల నిష్పాక్షికత గురించి తీవ్రమైన ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఓటర్ల జాబితాను రూపొందించటంలో అవకతవకలు, ప్రత్యేకించి బీహార్‌లోని ఎస్ఐఆర్ ప్రక్రియలో చోటుచేసుకున్న లోపాల నుంచి మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో జరిగిన అనైతిక, అక్రమ చర్యల వరకు.. ఇవన్నీ అధికార పార్టీకి అనుకూలంగా కనిపిస్తున్నాయి. ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలపై సమగ్ర విచారణ జరిపించటం, తాను పారదర్శకమైన, నిష్పాక్షికమైన రాజ్యాంగ సంస్థ అని ప్రజలకు నిరూపించటం ఇసిఐ విధి, బాధ్యత." అని సిపిఎం పేర్కొంది.

ప్రజలను విశ్వాసంలోకి తీసుకోండి

- సరైన విధానాలు, పద్ధతులు పాటించండి
- ముగ్గురు ఎన్నికల కమిషనర్లకు ఇఎఎస్ శర్మ లేఖ

విశాఖపట్నం : కేంద్ర ఎన్నికల సంఘం (ఇసిఐ) ప్రజలను విశ్వాసంలోకి తీసుకోవాలని, సరైన విధానాలు, పద్ధతులను పాటించాలని కేంద్రప్రభుత్వ మాజీ కార్యదర్శి ఇఎఎస్ శర్మ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్బీర్ సింగ్ సంధు, వివేక్ జోషిలకు శుక్రవారం సంయుక్తంగా ఒక బహిరంగ లేఖ రాశారు. ఓటర్ల జాబితాలో భారీగా మోసాలు జరిగాయని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ విమర్శించిన ఒక రోజు తరువాత శర్మ ఈ లేఖ రాశారు. కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించిన వాస్తవ డేటా ఆధారంగానే రాహుల్ గాంధీ ఈ విమర్శలు చేయడాన్ని శర్మ ప్రముఖంగా ప్రస్తావించారు. 'ఎన్నికల కమిషనర్ల స్థానంలో నేను ఉంటే మీడియా సమావేశంలో రాహుల్‌గాంధీ వెల్లడించిన సమాచారం నిజమైనదో కాదో ధ్రువీకరణ కోసం విచారణకు ఆదేశాలు ఇచ్చేవాడను. ఎందుకంటే ఈ విమర్శలు నిజమైనవే అయితే.. ఓటర్ల జాబితా సమగ్రతకు తీవ్రమైన ముప్పును కలిగిస్తాయి' అని శర్మ లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల ప్రక్రియ విశ్వసనీయతను పెంపొందించడానికి ఎన్నికల కమిషనర్లే బాధ్యత వహిస్తారని, కాబట్టి ఇలాంటి విమర్శలను వెంటనే స్వయంగా స్వీకరించి విమర్శలు నిజమైనవో.. కావో.. ధ్రువీకరించాలని శర్మ సూచించారు. ఓటర్ల జాబితాలో అక్రమాలపై చేసిన విమర్శలు నిజమైనవే అంటూ ప్రమాణంతో కూడిన అఫిడవిట్ ఇవ్వాలని రాహుల్‌గాంధీకి కర్ణాటక ప్రధాన ఎన్నికల అధికారి (సిఇఒ) నోటీసు జారీ చేయడంపై శర్మ ఈ లేఖలో ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘానికి సమాచారం ఇవ్వకుండా సిఇఒ ఇంత త్వరగా స్పందించి ఉండరని అనుకుంటున్నట్లు తెలిపారు. ఈ నోటీసుతో కమిషన్, దాని అధికారులు ప్రతీ విమర్శకుడ్ని, ఫిర్యాదుదారుడ్ని ఒక శత్రువుగా పరిగణిస్తారని తనకు అభిప్రాయం కలిగినట్లు లేఖలో శర్మ వెల్లడించారు. శత్రువుగా పరిగణించడానికి బదులుగా ఓటర్ల జాబితా తయారీ సమగ్రతను పరిశీలించడానికి ఇలాంటి విమర్శలను ఒక మార్గంగా ఉపయోగించుకోవాలని శర్మ సూచించారు. కమిషన్, దాని అధికారులు ఫిర్యాదును తక్షణమే స్వాగతించడానికంటే ఫిర్యాదుదారుడు తప్పు అని నిరూపించడానికే ఎక్కువ ఆత్రుతను ప్రదర్శించినట్లు కనిపించిందని శర్మ తెలిపారు. ప్రజా ఫిర్యాదులకు, రాజకీయ పార్టీల నుంచి వచ్చే ఫిర్యాదులకు ఎన్నికల సంఘం తలుపులు మూసివేస్తే.. ఇలాంటి ఫిర్యాదులను పారదర్శకంగా, తన స్వంత అంతర్గత విధానాలను సరిదిద్దుకోవడానికి ఒక మార్గంగా ఉపయోగించుకునే ప్రయోజనాన్ని సంస్థ కోల్పోతుందని శర్మ తెలిపారు. ఈ విషయంపై కొంతకాలం కిందట తాను రాసిన లేఖను శర్మ ప్రస్తుత లేఖతో జత చేశారు. గత లేఖలో ఎన్నికల ప్రక్రియ యొక్క విశ్వసనీయతను దెబ్బతీసే అనేక అంశాల గురించి ఆందోళన వ్యక్తం చేసినట్లు శర్మ తెలిపారు. తనలాంటి ఒక సీనియర్ పౌరుడు రాసిన లేఖపై ఇసి స్పందిచకపోవచ్చునని, కానీ కమిషన్ కనీసం తాను వ్యక్తం చేసిన ఆందోళనలపై ఆలోచనలు చేసి, తగిన దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని శర్మ కోరారు. తనకు తెలిసినంతవరకు, కమిషన్ ఇలాంటి ఆందోళనలను విస్మరించడానికే నిర్ణయం తీసుకుందని, ఎందుకంటే ఇలాంటి ఫిర్యాదులను చికాకు కలిగించేవిగా ఇసి భావిస్తుందని తెలిపారు. ఒక రాజకీయేతర రాజ్యాంగ సంస్థగా ఎన్నికల కమిషన్ నిర్మాణాత్మకంగా స్పందించాలని ఆయన కోరారు.

ట్రంప్ టారిఫ్‌లపై వామపక్ష ఎంపిల ఆందోళన

పార్లమెంట్ ఎదుట ఆందోళన చేస్తున్న వామపక్ష పార్టీల సభ్యులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఇండియాపై అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ 50 శాతం సుంకాలను విధించడాన్ని వామపక్ష ఎంపిలు తీవ్రంగా వ్యతిరేకించారు. ట్రంప్ టారిఫ్‌లకు వ్యతిరేకంగా శుక్రవారం పార్లమెంటు ఆవరణలో సిపిఎం, సిపిఐ, సిపిఐఎంఎల్ పార్టీల ఎంపిలు ఆందోళన చేపట్టారు. 'అమెరికా సామ్రాజ్యవాదం నశించాలి' అంటూ ప్లకార్డులు పట్టుకుని నినాదాలు హోరెత్తించారు. ఈ ఆందోళనలో సిపిఎం ఎంపిలు అమ్రారామ్, కె రాధాకృష్ణన్, జాన్ బ్రిట్టాస్, ఎఎ రహీమ్, ఆర్ సచ్చిదానందం, సిపిఐ ఎంపిలు పిపి సునీర్, వి సెల్వరాజ్, పి సంతోష్ కుమార్, సిపిఐఎంఎల్ ఎంపిలు సుధామ ప్రసాద్, రాజా రామ్ పాల్గొన్నారు. దీనికి సంబంధించి పార్లమెంటు ఉభయ సభల్లో వామపక్ష ఎంపిలు వాయిదా తీర్మానాలు ఇచ్చారు. దేశంలో క్రైస్తవులు, మైనార్టీలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా వ్యతిరేకించారు. చత్తీస్‌గఢ్‌లో నన్స్ అరెస్టు తరువాత ఒడిశాలో బజరంగ్‌దళ్ నేతృత్వంలో క్రైస్తవులపై దాడులను వ్యతిరేకిస్తూ వామపక్ష ఎంపిలు ఆందోళన చేపట్టారు. పూజారులు, సన్యాసినులపై దాడులను ఖండించారు. ఉత్తర భారత రాష్ట్రాల్లో క్రైస్తవులపై వ్యవస్థీకృత దాడులు జరుగుతున్నాయన్నారు. చత్తీస్‌గఢ్‌లో సంఘటన ఒడిశాలో కూడా పునరావృతమైందన్నారు. కేరళకు చెందిన కేంద్ర మంత్రులు ఈ అంశంపై నోరు విప్పడం లేదని, సురేష్ గోపి, జార్జ్ కురియన్ క్రైస్తవ మైనారిటీలను ఉపయోగించుకుని మంత్రి పదవులను పొందారని విమర్శించారు. ఎంపిలు తమ మౌనాన్ని విడనాడి తమ వైఖరిని స్పష్టం చేయాలని, వామపక్ష పార్టీలు పార్లమెంటు లోపల, వెలుపల తీవ్రంగా నిరసన కొనసాగిస్తాయని అన్నారు.

రాజకీయ ప్రేరేపిత చర్య

- వెనిజులా విదేశాంగ మంత్రి

వెనిజులా : అమెరికా మదురోపై చేసిన ఏ ఒక్క ఆరోపణకూ ప్రత్యక్ష ఆధారాలు తెలపటంలేదని, ఇది రాజకీయ ప్రేరేపిత చర్య అని వెనిజులా విదేశాంగ మంత్రి ఇవాన్ గిల్ పేర్కొన్నారు. ప్రపంచంలో అతి పెద్ద చమురు నిల్వలున్న దేశం వెనిజులా. గత అధ్యక్షుడు చావేజ్ చమురు సంస్థలను జాతీయం చేశారు. దీనిపై వచ్చే ఆదాయమే ప్రదాన వనరు. అమెరికా ఈ వనరులపై కన్నేసింది. ఇటీవల వెనిజులాలో మదురోకు అనుకూలంగా జరిగిన రాజకీయ పరిణామాలు అమెరికాకు కంటగింపుగా మారాయి. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, అవినీతి పేరుతో రివార్డును ప్రకటించడం ద్వారా మదురో ప్రభుత్వాన్ని అస్థిరపరచడం, అంతర్గత వ్యవహారాలను రెచ్చగొట్టడం, ఆయన మద్దతుదారుల్లో భయాన్ని సృష్టించడమే అమెరికా లక్ష్యమని విశ్లేషకులు భావిస్తున్నారు.

పుతిన్‌కు మోడీ ఆహ్వానం

న్యూఢిల్లీ : రష్యా అధ్యక్షులు వ్లాదిమిర పుతిన్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం ఫోన్ ద్వారా సంభాషించుకున్నారు. ఇరుదేశాల మధ్య ఉన్న ప్రత్యేక, విశేష వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా వృద్ధి, బలోపేతం చేసుకోవడంపై దృష్టి పెట్టాలని ఇరు నాయకులు నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయాన్ని ప్రధానమంత్రి మోడీ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. అలాగే ఈ ఏడాది చివరల్లో భారత్‌లో జరిగే వార్షిక ద్వైపాక్షిక శిఖరాగ్ర సమావేశానికి హాజరుకావాలని పుతిన్‌ను ఆహ్వానించినట్లు చెప్పారు. అదేవిధంగా ఉక్రెయిన్‌పై తాజా పరిణామాలను తనతో పంచుకున్నందుకు పుతిన్‌కు కృతజ్ఞతలు తెలిపినట్లు మోడీ చెప్పారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై అమెరికా అధ్యక్షులు ట్రంప్ అదనపు సుంకాలను విధించిన కొన్ని రోజుల్లోనే మోడీ-పుతిన్ ఫోన్‌లో సంభాషించుకోవడం గమనార్హం. అలాగే జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఎ) అజిత్ దోవల్ కూడా గురువారం మాస్కోలో పుతిన్‌తో సమావేశమయ్యారు. పుతిన్ భారత్ పర్యటన షెడ్యూల్ ఖరారయిందని కూడా దోవల్ ప్రకటించారు. భారత్‌పై అమెరికా అదనపు సుంకాలను రష్యా తీవ్రంగా ఖండించింది. సార్వభౌమ దేశాలు తమ సొంత వాణిజ్య భాగస్వాములను ఎంచుకునే హక్కును కలిగిఉండాలని తాము విశ్వసిస్తున్నట్లు రష్యా తెలిపింది.

నలుగురు అదనపు న్యాయమూర్తులకు పదోన్నతి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్ర హైకోర్టులో ఉన్న నలుగురు అదనపు న్యాయమూర్తులకు పదోన్నతి లభించింది. వారిని పూర్తికాల న్యాయమూర్తులుగా నియమిస్తూ కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం ఆరు రాష్ట్రాల్లోని 16 మంది అదనపు న్యాయమూర్తులకు పదోన్నతలు ఇస్తూ రాష్ట్రపతి ఆమోదంతో కేంద్ర న్యాయశాఖ ఉత్తర్వులు విడుదల చేసింది.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తులు జస్టిస్ హరనాథ్ నూనెపల్లి, జస్టిస్ కిరణ్మయి, జస్టిస్ సుమతి, జస్టిస్ న్యాపతి విజయ్ పూర్తికాలం న్యాయమూర్తులుగా నియమితులయ్యారు.

చిన్న పరిశ్రమలకు శరాఘాతం

- అధిక టారిఫ్‌లపై చిన్న పరిశ్రమల్లో కలవరం
- భవిష్యతు గడ్డుకాలమే
- సగంపైగా ఉత్పత్తులపై 50 శాతం భారం
- ప్రమాదంలో లక్షలాది ఉద్యోగాలు

ప్రజాశక్తి - బిజినెస్ డెస్క్

భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన అధిక సుంకాలు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఇ)లకు శరఘాతంగా మారాయి. యుఎస్ విధించిన 50 శాతం భారీ సుంకాలతో ఎంఎస్ఎంఇ ఎగుమతిదారులు తీవ్ర ఆందోళనకు గురి అవుతోన్నారు. ఇప్పటికే వేసిన సుంకానికి మరో 25 శాతం పెంచడంతో మొత్తం 50 శాతానికి చేరిన విషయం తెలిసిందే. ట్రంప్ చర్యలు అత్యంత షాకింగ్‌గా ఉన్నాయని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్ఐఇఒ) పేర్కొంది.

"ట్రంప్ చర్యలు భారత ఎగుమతులకు తీవ్రమైన ఎదురుదెబ్బ. యుఎస్ మార్కెట్‌కు వెళ్తున్న మన ఎగుమతులలో దాదాపు 55 శాతం నేరుగా ప్రభావితమవుతాయి. ఎగుమతిదారులపై ఖర్చు భారం పెరగనుంది. దీనివల్ల తక్కువ సుంకాలను ఎదుర్కొనే దేశాల ఎగుమతిదారులతో పోలిస్తే మన ఎగుమతిదారులు 30-35 శాతం పోటీతత్వ నష్టాన్ని చవి చూడాల్సి ఉంటుంది.' ఎఫ్ఐఇఒ డైరెక్టర్ జనరల్ అజయ్ సహాయ్ తెలిపారు.

అధిక టారిఫ్‌లు ముఖ్యంగా టెక్స్‌టైల్స్, మెరైన్ ఉత్పత్తులు (రొయ్యలు), లెదర్ రంగాలను తీవ్రంగా దెబ్బతీయనున్నాయి. ఆగస్టు 7 నుంచే తొలి దశ 25 శాతం సుంకాలు అమల్లోకి రావడంతో ఇప్పటికే అనేక ఆర్డర్లు నిలిచిపోయాయని పారిశ్రామిక వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ కొత్త సుంకాలతో భారతీయ వస్తువులు అమెరికాలో అత్యధిక దిగుమతి సుంకం రేటును ఎదుర్కొంటున్నాయి. ఇది బ్రెజిల్‌తో సమానంగా ఉంది. "ఎంఎస్ఎంఇలు నడిపే అనేక రంగాలకు ఈ ఆకస్మిక వ్యయాలు, టారిఫ్‌ల పెరుగుదలను భరించడం సాధ్యం కాదు. లాభాలు ఇప్పటికే తక్కువగా ఉన్నాయి. ఈ అదనపు దెబ్బ వల్ల ఎగుమతిదారులు దీర్ఘకాల క్లయింట్‌లను కోల్పోయే ప్రమాదం ఉంది. ఈ అధిక సుంకాలతో దేశీయ ఎగుమతిదారులు ప్రత్యామ్నాయ మార్కెట్‌లను వెతుక్కోవాల్సి ఉంటుంది." అని అజయ్ సహాయ్ పేర్కొన్నారు. యుఎస్ సుంకాలు సుమారు 47.6 బిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులను నేరుగా ప్రభావితం చేస్తాయి. ఇది భారతదేశ ఎగుమతులలో 55 శాతానికి సమానం. అందులోనూ ఎంఎస్ఎంఇలపై అధిక ప్రభావం ఉండనుందని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి.

ప్రమాదంలో జీవనోపాధి

అధిక టారిఫ్‌లు టెక్స్‌టైల్స్, మెరైన్ ఉత్పత్తులు, లెదర్ రంగాల్లోని లక్షలాది మంది ఉపాధిపై తీవ్ర ప్రభావం చూపనుందని ఆ పరిశ్రమ వర్గాల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. టెక్స్‌టైల్ తయారీలో 40 లక్షల మంది, దుస్తుల ఉత్పత్తిలో 1.11 కోట్ల మంది ఉపాధి పొందుతున్నారని అంచనా. ఈ సుంకాల వల్ల ఆర్డర్లు నిలిచిపోవడానికి తోడు టారిఫ్‌లు పెరగడం వల్ల ఎంఎస్ఎంఇలు ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటాయి.

గత ఆర్థిక సంవత్సరం 2024-25లో 5.3 బిలియన్ డాలర్ల వస్త్రాలు, తోలు, పాదరక్షలకు సంబంధించి 1 బిలియన్ డాలర్ల విలువ చేసే ఎగుమతులు జరిగాయి.

రంగం	సుంకం రేటు (%)
దుస్తులు	64.0
రత్నాలు, ఆభరణాలు	55.5
ఆర్గానిక్ రసాయనాలు	54.0
కార్పెట్లు	52.9
తోలు, పాదరక్షలు	50.0
రొయ్యలు	50.0
స్టీల్, అల్యూమినియం	51.7
మెషనరీ	51.3
ఫర్నీచర్	52.3

ఆయా రంగాల్లో యుఎస్ చర్యలతో భారత్‌లోని లక్షలాది ఉద్యోగాలు ప్రమాదంలో పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సుంకాలు తగ్గకపోతే భారీగా ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఎఫ్ఐఇఒకు చెందిన ఓ ప్రతినిధి పేర్కొన్నారు. "అధిక సుంకాలు టెక్స్‌టైల్, దుస్తుల ఎగుమతి దారులకు భారీ ఎదురుదెబ్బ. అదే విధంగా వియత్నాం, బంగ్లాదేశ్‌లతో పోటీపడే సామర్థ్యాన్ని భారీగా బలహీన పర్చనుంది." అని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ (సిఐటిఐ) ఛైర్మన్ రాకేష్ మెహ్రా పేర్కొన్నారు. దీనిపై తక్షణ ప్రభుత్వ జోక్యం అవసరమని అన్నారు.

వామపక్షాల సమావేశంలో పాల్గొన్న నాయకులు

విద్యుత్ భారాలు, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా 28న ప్రతిజ్ఞా దినం

(మొదటిపేజీ తరువాయి)

విమర్శించింది. ఇప్పటికైనా ఈ ప్రయత్నాలను విరమించుకొని విశాఖ ఉక్కుకు గనులు కేటాయించాలని సమావేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో వి శ్రీనివాసరావు, వై వెంకటేశ్వరరావు, సిహెచ్ బాబురావు (సిపిఎం), కె రామకష్ణ (సిపిఐ), బి బంగార్రావు, ఉదయ్‌కిరణ్ సిపిఐ(ఎంఎల్) లిబరేషన్, పి ప్రసాద్, పోలారి (న్యూడెమొక్రసీ), శివయ్య, సుభానీ ఎంసిపిఐ(యు), రామకష్ణ (న్యూడెమొక్రసీ), సుధీర్ యస్‌యుసిఐ(సి) పాల్గొన్నారు. సమావేశంలో అనివార్య కారణాల వల్ల పాల్గొనలేక పోయిన సిపిఐ(ఎంఎల్), ఆర్‌ఎస్‌పి, ఫార్వర్డ్‌బ్లాక్ పార్టీలు సమావేశ నిర్ణయాలకు మద్దతు తెలిపాయి.

ప్రజలు ప్రశ్నిస్తారని వెబ్‌సైట్లు మూసేశారు

(మొదటిపేజీ తరువాయి)

సెంట్రల్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని మహాదేవపుర అసెంబ్లీ స్థానంలో 1,00,250 ఓట్లను కొత్తగా చేర్చారని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించడం కోసమే ఈ విధంగా చేశారని తెలిపారు. సాఫ్ట్ కాపీ ఓటరు జాబితాను డిమాండ్ చేస్తున్నామని, కానీ ఇసి ఇవ్వడం లేదని విమర్శించారు. ఈ విషయంపై కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ చేయాలని రాహుల్‌గాంధీ కోరారు. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కర్ణాటక ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఐదు మార్గాల్లో ఇసి ఓట్ల దొంగతానికి పాల్పడుతుందని రాహుల్‌గాంధీ విమర్శించారు. బిజెపి కోసం ఇసి పనిచేయకూడదని, రాజ్యాంగం కోసం పని చేయాలని సూచించారు. రాజ్యాంగాన్ని, దేశ పౌరుల హక్కులను పరిరక్షించడం ఎన్నికల కమిషన్ విధి అని తెలిపారు.

బీహార్‌లో ఎస్ఐఆర్ 'వ్యవస్థీకృత చోరీ'

బీహార్ ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ఒక 'సంస్థాగత దొంగతనం'గా రాహుల్ గాంధీ అభివర్ణించారు. 'పేదల ఓటు హక్కులను హరించే లక్ష్యంతో ఎన్నికల సంఘం, బిజెపితో బహిరంగంగా కుమ్మక్కు అవుతోంది' అని చెప్పారు. సభలో కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈ ఐదు ప్రశ్నలకు సమాధానమివ్వండి : ఎక్స్ వేదికగా ప్రశ్నించిన రాహుల్

'డిజిటల్ ఓటర్ల జాబితాను ఎందుకు దాచి పెడుతున్నారు, సిసి ఫుటేజీని ఎందుకు? ఎవరి ఆదేశాలతో తొలగిస్తున్నారు, నకిలీ ఓట్ల నమోదును ఎందుకు అడ్డుకోలేకపోతున్నారు?, ప్రతిపక్షాలను ఇసి ఎందుకు భయపెడుతోంది?, బిజెపి ఏజెంట్‌గా ఇసి మారిపోయిందా? అని ఎక్స్‌వేదికగా రాహుల్ ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. భారత ప్రజాస్వామ్యం ఎంతో అమూల్యమైనదని అన్నారు.

అభ్యంతరాలు చెప్పడానికి ఆలస్యమెందుకు? : రాహుల్‌కు ఇసి ప్రశ్న

బీహార్‌లో 65 లక్షల ఓట్లను తొలగిస్తున్నామని ఈ నెల 1న ప్రకటన విడుదల చేసినా.. మార్పులు చేర్పులపై ఇప్పటివరకు ఏ పార్టీ తమను సంప్రదించలేదని ఎన్నికల కమిషన్ తెలిపింది. ఓట్ల తొలగింపుపై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సైతం ముసాయిదాపై ఇంతవరకు ఎటువంటి అభ్యంతరాలు నమోదు చేయలేదని పేర్కొంది. అభ్యంతరాలు చెప్పడానికి ఆయన ఎందుకింత ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించింది. తాము విడుదల చేసిన ఓట్ల తొలగింపు ముసాయిదాపై తన అభ్యంతరాలను రాహుల్‌గాంధీ ఇప్పుడు కాకుండా ఎప్పటిలాగే బీహార్ ఎన్నికలు పూర్తయ్యాక ఇస్తారేమోనని ఇసి వ్యాఖ్యానించింది.

ఒబిసి క్రిమిలేయర్ ఆదాయ పరిమితిని సవరించడం తక్షణ అవసరం

- దామాషా ప్రకారం నిధులు కేటాయించాలి
- పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ నివేదిక

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఒబిసి క్రిమిలేయర్ ఆదాయ పరిమితిని సవరించడం తక్షణ అవసరమని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ స్పష్టం చేసింది. శుక్రవారం పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ తన నివేదికను సమర్పించింది. వార్షిక ఆదాయ పరిమితిని రూ.6.5 లక్షల నుండి రూ.8 లక్షలకు 2017లో సవరించారని తెలిపింది. సిబ్బంది, శిక్షణ శాఖ (డిఓపిటి) నిబంధనల ప్రకారం అవసరమైతే ప్రతి మూడేళ్లకు ఒకసారి, లేదా అంతకంటే ముందుగానే పరిమితిని సమీక్షించాలని పేర్కొంది. ప్రస్తుతం పరిమితి తక్కువగా ఉందని, ఒబిసిలలో ఒక తక్కువ మంచిదే కవర్ చేస్తుందని కమిటీ తెలిపింది. అందువల్ల ఎక్కువమంది రిజర్వేషన్ ప్రయోజనాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల నుండి మినహాయించబడుతున్నారని పేర్కొంది. క్రిమిలేయర్ పరిమితిని సవరించే ప్రతిపాదన పరిశీలనలో లేదని సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ కమిటీకి తెలిపిందని పేర్కొంది. క్రిమిలేయర్ స్థితిని నిర్ణయించడానికి స్వయం ప్రతిపత్తి సంస్థలలోని పోస్టులు, ప్రభుత్వ పదవుల మధ్య సమానత్వం లేకపోవడం వంటి మరో సమస్యను కమిటి గుర్తించిందని తన నివేదికలో తెలిపింది. అటువంటి సమానత్వం లేకపోవడం వల్ల యుపిఎస్‌సి సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారితో సహా అర్హత కలిగిన ఒబిసి అభ్యర్థులకు సర్వీస్ కేటాయింపు నిరాకరించబడిందని పేర్కొంది. స్కాలర్‌షిప్ లబ్ధిదారుల సంఖ్య గణనీయంగా తగ్గడంపై కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. ప్రి మెట్రిక్ పథకం కింద లబ్ధిదారులు 2021-22లో 58.6 లక్షల నుండి 2023-24లో 20.29 లక్షలకు తగ్గారని, ఖర్చు రూ.218.29 కోట్ల నుండి రూ.193.83 కోట్లకు తగ్గిందని పేర్కొంది. పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్ పథకం కింద లబ్ధిదారుల సంఖ్య 38.04 లక్షల నుండి 27.51 లక్షలకు తగ్గిందని, ఖర్చు రూ.1,320 కోట్లు నుంచి రూ.988 కోట్లకు తగ్గిందని కమిటీ పేర్కొంది. ఇందుకు నిధుల విడుదలలో జాప్యం, ఆధార్ ఆధారిత ప్రత్యక్ష ప్రయోజన బదిలీ, ఆన్‌లైన్ పోర్టల్‌లకు వంటి సమస్యలు ప్రధాన కారణాలుగా పేర్కొంది. మండల్ కమిషన్ ప్రకారం దేశ జనాభాలో ఒబిసిలు 52 శాతం ఉన్నారని, అయినప్పటికీ వారి కేంద్ర గ్రాంట్లు జనాభాలో దాదాపు 16.6 శాతం ఉన్న ఎస్‌సి కులాల వారితో పోలిస్తే చాలా తక్కువగా ఉన్నాయని పేర్కొంది. ఒబిసి ప్రజల సంఖ్య, అవసరాలను ప్రతిబింబించేలా దామాషా నిధులు కేటాయింపు ఉండాలని కమిటీ సూచించింది.

జీవన సౌరభం

పొగిడే వాళ్ళు నీ చుట్టూ ఉంటే గెలిచినట్లు కాదు. తిట్టే వాళ్ళు నీ పక్కన ఉంటే ఓడినట్లూ కాదు.

మీ కోసం

చింతపండు రంగు మారకుండా ఉండాలంటే, డబ్బాలో కాస్త గల్ల ఉప్పును వేసుకోవాలి.

మంచి దొంగ



అనగనగా ఒక ఊరంట
ఆ ఊరిలో ఒక దొంగంట
ఎంత చెప్పినా వినడంట
ఎంచక్కా దోచేస్తాడంట

పగలు బాగా గమనించి
రాత్రిళ్ళు చొరబడతాడంట
ఉన్నవాళ్ళ ఇంట్లో దూరి
డబ్బును దోచుకుంటాడంట

పిచ్చాపాటిగ వుంటూనే
అందరిలో తిరుగుతాడంట
మాట మాట కలుపుతూ
కలిసి మెలిసి వుంటాడంట

దండన ఎంత చేసిన గానీ
వంకర బుద్ధి పోలేదంట
ఎందరు ఎంత చెప్పినా
దొంగతనం మానలేదంట

చెట్టుకు కట్టి ఒకనాడు
బెత్తంతో కొట్టారంట
ఊరి బయటికి తోసేసి
రావద్దని గట్టిగ చెప్పారంట

ఊరి బయట గుడిసెలో
తల దాచుకున్నాడంట
అమ్మ నాన్నను తలుస్తూ
రోజూ ఏడ్చుకునేవాడంట

దొంగని పసిగట్టాలని
ఊరి జనం కాపు కాచారంట
వెంటబడుతూ వెళ్లి వెళ్లి
గుట్టును కనుగొన్నారంట

మారుమూల ఒక గుడిసెలో
అనాధ పిల్లలు ఉన్నారంట
ఆకలితో అలమటిస్తూ
ఏడుస్తూ కూర్చున్నారంట

వారి చెంతకు ఈ దొంగ
తిన్నగా చేరుకున్నాడంట
తినుబండారాలు వారికి
ఎంతో ప్రేమగా పెట్టాడంట

అడిగితే ఎవ్వరు ఇవ్వలేదని
ఎంతో బాధ పడ్డాడంట
దొంగలించైనా వారి ఆకలిని
తీర్చాలని తలచాడంట

ఉన్నవారిని దోచుకుంటూ
అనాధలను బతికించాడంట
దొంగను మెచ్చిన ఊరి జనం
అనాధలను చేరదీసారంట!

– నరెద్దుల రాజారెడ్డి,
96660 16636.

స్వేచ్ఛ - బానిసత్వం

స్వేచ్ఛ, బానిసత్వం.. ఈ రెండిట్లో ఏదో ఒకదానిని ఎంచుకోమంటే ఎంత తెలివి తక్కువ వారైనా స్వేచ్ఛనే తీసుకుంటారు. బానిసత్వాన్ని ఎవరూ కోరుకోరు. ఎందుకంటే స్వేచ్ఛగా బతకడం ప్రతి ఒక్కరికీ ఇష్టం. స్వేచ్ఛగా బతకాలి అని అందరికీ ఉంటుంది, కానీ అలా బతికే వాళ్ళు కొంతమంది మాత్రమే. స్వేచ్ఛగా ఉండటం వల్ల స్నేహంగా, సంతోషంగా ఉండగలం. ప్రతి ఒక్కరికీ అమ్మానాన్న దగ్గర, ఉపాధ్యాయుల దగ్గర, స్నేహితుల దగ్గర స్వేచ్ఛ దొరుకుతుంది.

– ఎమ్. లాస్య,
ఆరవ తరగతి,
అరవింద హై స్కూల్,
కుంచనపల్లి.

నేను గీసిన బొమ్మ

వి.దుర్గాప్రసాద్ చారి,
6వ తరగతి,
జెడ్పిహెచ్ఎస్,
కుల్చారం,
మెదక్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

భద్ర సమాజమే అందరి ఆకాంక్ష

ఈరోజు రాఖీ పర్వదినం. తోబుట్టువులు కట్టిన రంగురంగుల రాఖీలతో చాలామంది సోదరుల ముంజేతులు కొత్త కాంతులు విరజిమ్మే రోజు. ఆడపిల్లలకు అన్నదమ్ములు ఎల్లప్పుడూ రక్షగా నిలవాలని చాటిచెప్పే గొప్ప సంస్కృతిగా కథోపకథలు వర్ధిల్లుతున్న రోజు. అనుబంధాలూ, భావోద్వేగాలూ కలగలిపి చాలా అందంగా, ఆహ్లాదంగా అనిపించే రోజు.

మానవీయ సంబంధాలను పటిష్టం చేస్తూ.. సోదర ప్రేమకు ప్రతిరూపంగా నిలిచే పండుగగా 'రక్షాబంధన్' ఏళ్లతరబడి మన సంస్కృతిలో భాగంగా ఉంది. ఉన్మాదత్వం, విచక్షణా వంటి వెకిలి చేష్టలు పేట్రేగి, మనవతా విలువలు మంటగలుస్తున్న ప్రస్తుత ఆధునిక యుగంలో 'రాఖీ పౌర్ణమి' తన విశిష్టతను చాటిచెబుతూ సోదర ప్రేమ పటిష్టతకు దోహదపడుతోంది.

కేవలం అన్నాచెల్లెళ్లు .. అక్కాతమ్ముళ్లకే రక్షాబంధన్ పరిమితం కాదు స్నేహానికి ఈ బంధనం ప్రతీకగా నిలుస్తుంది. విలువలతో కూడిన ప్రేమను ఆస్వాదించే వారు ఎవరైనా సరే రాఖీ వేడుకల్లో మునిగితేలాల్సిందే. అయితే ఇలాంటి చాలా సందర్భాల్లో సెంటిమెంటు లేపనం కింద చర్చించాల్సిన అసలు వాస్తవాలు మరుగున పడిపోతాయి.

ఇన్నిన్ని అనుబంధాల పాటలూ, రాఖీ ఉత్సవాలూ వెల్లువెత్తుతున్న చోట తరచూ ఎందుకని ఆడపిల్లలపై అకృత్యాలు చోటుచేసుకుంటున్నాయి? అమ్మాయి ఇష్టాయిష్టాలతో సంబంధం లేకుండా ఉగ్ర ప్రేమలూ, ఉన్మాద ప్రేమలూ ఎందుకని నిరంకుశంగా బలిగొంటున్నాయి? చుట్టూ ఇంతింత సోదర సోదరీ వాత్సల్యం పొంగిపొర్లుతున్న చోట ఎందుకని 'రక్షణ' కరువవుతోంది? అసలు ఎవరు ఎవరికి రక్షణ ఇస్తారు? ఒకరి నుంచి మరొకరు రక్షణ పొందే స్థితిలో ఉన్నారంటే అర్థం – ఆ రక్షణ పొందే వ్యక్తి రక్షణ ఇచ్చే వ్యక్తి లేదా వ్యక్తుల కన్నా బలహీనం అని. అందుకనే కాబోలు; మన సూర్యరాయాంధ్ర నిఘంటువు స్త్రీకి దాదాపు 130 పర్యాయ పదాలను ఉటంకిస్తూ ... అబల, అతివ, మృగనయన వంటి ఆధారపడే, బెదిరిపోయే, రూపు రేఖా లావణ్యాలకే పరిమితం చేసే పద సముదాయంతో పట్టం కట్టింది. మహిళను తనదైన సొంత వ్యక్తిత్వంతో చూడలేని మనువాద సంస్కృతికి ఈ మాటల మూట ఒక ఆనవాలు. బాల్యంలో తండ్రి, యవ్వనంలో భర్త, వృద్ధాప్యంలో కొడుకు స్త్రీకి రక్షణ కల్పిస్తారని ఘనంగా చెప్పుకున్న వెనకబాటు భావజాలానికి ఈ పర్వదినం ఒక ప్రతీక.

'స్త్రీలు పుట్టరు; తయారు చేయబడతారు' అని ఒక నానుడి ఉంది. అది అక్షరాలా నిజం. పదీ పదకొండేళ్ల దాకా దాదాపు ఏ ఇంటనైనా ఆడ, మగ పిల్లలు ఒకే విధంగా ఎదుగుతారు. ఆ తరువాత ఇంటి చేత, సమాజం చేతా ఆడపిల్లలు వేరే విధంగా తయారు చేయబడతారు. ఎలా కూచోవాలి, ఎలా తినాలి, ఎలా మాట్లాడాలి, ఎలా చూడాలి, ఎలా నడవాలి వంటి సవాలక్ష సలహాలూ, ఆంక్షలూ వారిపై నిరంతర పర్యవేక్షణ చేస్తూ ఉంటాయి. ఈ అనధికార తర్ఫీదు ఆడపిల్లలను అబలలుగా, భయపడేవారిగా; మగపిల్లలను ఆధిక్యులుగా తయారు చేస్తుంది. కనీసం అలా అనుకునేలా వాతావరణం తయారవుతుంది. ఇతరత్రా సామాజిక ఏర్పాట్లు, వెసులుబాట్లూ ఈ సూత్రానికి అనుగుణంగా రూపొందుతాయి.

చరిత్రలోనూ, వర్తమానంలోనూ చాలామంది వీరనారుల కథలూ, గాథలూ మనం వింటూ ఉంటాం. చెబుతూ ఉంటాం. ఝాన్సీ లక్ష్మీబాయి, కెప్టెన్ లక్ష్మీ సెహగల్, కల్పనా చావ్లా, మీరా చాను ... తదితరులంతా ఇలాంటి ఆంక్షల కంచెలను అధిగమించి అద్భుత విజయాలను సాధించినవాళ్లే! సంస్కృతీ సాంప్రదాయాల పేరిట నాటే ఆంక్షల కంచెల మధ్య చిక్కుకుపోయి ఉంటే– వారిన్ని అద్భుతాలను సాధించి ఉండేవారు కాదు.

అసలు అమ్మాయిలను అబ్బాయిలు రక్షిస్తారు, ఉద్ధరిస్తారు అన్న ఆలోచనా ధోరణే ఒక పురుషాధిపత్య భావజాలానికి సూచిక. ప్రకృతికోణంలోంచి పరిశీలిస్తే– స్త్రీలు అబలలు కారు; అనేక కారణాలూ, అనుభవాల చేత బలాఢ్యులు కూడా! వేయి వేయిల రెట్టింపు నొప్పిని పంటిబిగువన భరిస్తూ బిడ్డను ప్రసవించి, పాలిచ్చి, పెంచి, పోషించిన తల్లులు; అనేకనేక సాధక బాధకాల మధ్య ఇంటిని సజావుగా నిర్వహించే అమ్మలు .. ఏవిధంగా అబలలు అవుతారు? నిజానికి మహిళలకు ఆపాదిస్తున్న అబలత్వం సమాజపు అసమానత్వ దృష్టిలో ఉంది. భాషలో, భావనలో, భద్రత ఇవ్వడంలో పురుషాధిక్య భావజాలం నిర్మించిన కపటత్వంలో ఉంది. అలాంటి వివక్షాపూరిత భావజాలాన్ని తుత్తునియలు చేయటమే ఇప్పుడు అత్యంత అవసరం. ఒకడు భయపెట్టేవాడు, ఒకరు భయపడేవారు; ఒకరు భోజ్య వస్తువూ, మరొకడు అనుభవించేవాడు ... అన్న మైండ్‌సెట్టు ఉన్నంతకాలం ఎన్ని రాఖీ పండగలు జరుపుకున్నా– మహిళలకు రక్షణ దొరకదు. అందమైన పైపై పూతలు గల ఆధిపత్య భావజాలాన్ని స్త్రీల చేత అంగీకరింపచేసి, ఆచరింపజేసే తతంగమే ఇదంతా. స్త్రీ అయినా, పురుషుడైనా ఈ ప్రకృతిలో భాగం, సరి సమానం. సమాజ పురోభివృద్ధికి ఈ ఇద్దరూ అత్యంత అవసరం. ప్రతి మహిళనూ పరిపూర్ణపు వ్యక్తిత్వం ఉన్న మనిషిగా గుర్తిస్తే, గౌరవిస్తే; ఆడబిడ్డ మార్కెట్టు సరుకు కాదని సమాజం భావిస్తే, పాటిస్తే ... ఇక ఈ సెంటిమెంటు రక్షలతో పని ఉండదు. అలాంటి చైతన్యం, సదావగాహన గల సమాజమే మనకు కావాలి! దాని నిర్మాణంలో అందరం భాగస్వాములం అవ్వాలి!

వేతన బకాయిలు రూ.20 కోట్లు పైనే!

పెరిగిన నిర్మాణ వ్యయం.. కథానాయకుల పారితోషికం.. వారికి మౌలిక వసతులు వెరసి తడిచిమోపెడు అవుతోంది. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అన్ని సినిమాల బడ్జెట్లు పెరిగాయి. మార్కెట్ లేదనే పేరుతో క్షేత్రస్థాయిలో పనిచేసే కార్మికులకు ఇచ్చే వేతనాల్లో కోత విధించాలనే యోచనలో నిర్మాతలు ఉన్నారు. ఎప్పటి మాదిరిగానే ఒప్పందానికి అనుగుణంగా 30 శాతం వేతనాలు పెంచాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పెంచేది లేదనీ, ఇప్పుడున్న వేతనాల్లోనే 25 శాతం తగ్గించుకుంటేనే సినిమాల షూటింగులు చేస్తామనీ, లేదంటే ఆపేస్తామంటూ నిర్మాతల మండలి వితండవాదం చేస్తోంది. సామరస్యంగా పరిష్కరించుకోవాల్సిన అంశంపై ఓ నిర్మాత ఏకపక్ష ధోరణి సమస్యను మరింత జఠిలం చేస్తోంది.

తెలుగు సినిమా పరిశ్రమ కొన్ని వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తోంది. ఒక సినిమా విజయవంతం కావడానికి నటీనటులు, దర్శకులు, నిర్మాతలు ఎంత ముఖ్యమో, తెర వెనుక పనిచేసే వేలాది మంది కార్మికులు కూడా అంతే ముఖ్యం. లైట్ బాయ్ నుంచి ఆర్ట్ డైరెక్టర్ వరకూ, మేకప్ మ్యాన్ నుంచి స్టంట్ మాస్టర్ వరకు ప్రతి ఒక్కరి శ్రమతోనే ఒక సినిమా రూపుదిద్దుకుంటుంది. బాలీవుడ్ తర్వాత రెండో అతిపెద్ద సినీ పరిశ్రమగా వెలుగొందుతున్న టాలీవుడ్ ప్రస్తుతం సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఐదేళ్లుగా కార్మికులు తమకు కనీస వేతనాలను అమలు చేయాలని కోరుతున్నారు. 2022 నుంచి ఏటేటా 10 శాతం చొప్పున వేతనాలను 30 శాతం పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. మొత్తం 24 క్రాఫ్ట్‌లకు చెందిన కార్మికులు సినీరంగంలో పనిచేస్తున్నారు. ఒప్పందం ప్రకారం మూడేళ్ల తర్వాత జూన్ 30 నాటికే ఈ వేతనాలు పెంపును వర్తింపజేయాల్సి ఉంది. కానీ గత నాలుగుల నెలలుగా తమ డిమాండ్ల గురించి తెలియజేస్తున్నా పట్టించుకోవడం లేదని కార్మికులు ఆవేద వ్యక్తం చేస్తున్నారు.

నిర్మాతల వితండవాదం

ఇప్పుడిస్తున్న వేతనాలకు అదనంగా మరో 30 శాతం పెంచాలంటే సినిమా బడ్జెట్ భారీగా పెరిగిపోయే అవకాశం ఉందని నిర్మాతల వాదన. తమిళ, కన్నడ, మలయాళం చిత్ర పరిశ్రమలతో పోల్చితే మన తెలుగు సినీ పరిశ్రమలో కార్మికులకు ఎక్కువగా చెల్లిస్తున్నామని చెబుతున్నారు. ఇప్పటికే సినిమా పైరసీతో పాటు ఓటీటీ వచ్చిన తర్వాత ఆదాయం తగ్గిపోయిందని చెప్పుకొస్తున్నారు. 30 శాతం మేర జీతాలు పెంచాలంటే చిన్న చిత్రాలు బతకలేవని తెలిపారు. యూనియన్‌తో సంబంధం లేకుండా ప్రతిభ ఉన్నవారికి అవకాశం ఇస్తామంటూ వితండవాదం చేస్తున్నారు. నిర్మాతలకు ఒక సంఘం ఉండొచ్చు కానీ, కార్మికులకు ఉంటే తప్పేమిటన్న ప్రశ్న ఇక్కడ ఎదురవుతుంది.

న్యాయబద్ధంగానే కార్మికుల డిమాండ్లు

తెలుగు సినిమా పరిశ్రమలో జూనియర్ ఆర్టిస్టులు, క్లీనర్లు, ప్రొడక్షన్ బాయ్స్, డ్రైవర్లు, లైట్ మ్యాన్, సెట్ బోయ్స్, ఆర్ట్ అసిస్టెంట్లు, ఫైటర్లు, డ్యాన్సర్లు.. మొత్తం 24 విభాగాల్లో పనిచేసే కార్మికులు ఉన్నారు. సినిమా తెరపై ప్రధానంగా కనిపించే క్యారెక్టర్ల సంఖ్య పదికి మించి ఉండదు. నేపథ్యంలో సహజత్వం కోసం వందలమంది జూనియర్ ఆర్టిస్టులు కనిపిస్తారు. షూటింగ్ సమయంలో టీ, కాఫీలు అందించడం నుంచి మేకప్ మ్యాన్‌ల వరకు తెరపై కనిపించని వందలమంది కార్మికులుంటారు. వీరంతా రోజువారీ వేతనంపై ఆధారపడి పనిచేసే కూలీలు. జూనియర్ ఆర్టిస్టులు ప్రతిరోజూ షూటింగులు జరిగే ప్రదేశాలకు తరలించబడుతుంటారు. చాలీచాలని వేతనాలతో, గంటల సమయం ప్రయాణాలతో ఇబ్బందులెదుర్కుంటున్నారు. తెలుగు సినీ పరిశ్రమలో దాదాపు 28 వేల మంది కార్మికులు ఉన్నారు. వీరిలో 4000 జూనియర్ ఆర్టిస్టులే. వీరంతా తెలుగు ఫిల్మ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్‌లో సభ్యులుగా ఉన్నారు. 30 శాతం పెంచాలని ఈనెల నాలుగో తేదీ నుంచి ఆందోళనకు పిలుపునిచ్చారు. వీరిలో జూనియర్ ఆర్టిస్టులకు రోజుకు రూ. 2000 నుంచి రూ.3000, మిగిలిన కార్మికులకు రూ. 800 నుంచి రూ.1800 వరకూ ఇస్తున్నారు. మిగతా వివరాలు ఇలా ఉన్నాయి :

ఎలక్ట్రీషియన్, లైట్‌మ్యాన్ ఇన్‌ఛార్జి రూ. 1400
లైట్‌మ్యాన్ రూ. 1161
ప్రొడక్షన్ బాయ్ ఇన్‌ఛార్జి రూ. 1400
ప్రొడక్షన్ బాయ్ రూ. 1127
హెడ్ కార్పెంటర్, పెయింటర్ రూ. 1400
హెడ్ వెల్డర్, పీస్ మోల్డర్ రూ.1400

వారి కింద పనిచేసే వారికి ఇంకా తక్కువ వేతనాలే వస్తాయి.

బకాయిల సంగతేంటీ?

కార్మికులతో పనిచేయించుకున్న సినీ ప్రొడక్షన్ యూనిట్ల తరపున నిర్మాతలు వారికి వేతనాలు ఇచ్చే సమయంలో తీవ్ర అలక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. గత కొన్నిరోజులుగా పరిశీలిస్తే ఇప్పటికే పనిచేయించుకున్న సినిమా నిర్మాతలు ఆర్టిస్టుల సంగతి పక్కన పెడితే కేవలం కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలు రూ.18 కోట్లు నుంచి రూ.20 కోట్లు పైగా ఉంటుందని ఫెడరేషన్ నాయకులు చెబుతున్నారు. కొందరు నిర్మాతలు ఎగ్గొట్టిన ఉదంతాలు కూడా ఉంటున్నాయి. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ తరపున రూ.1.50 కోట్లు వరకూ బకాయిలు ఉండగా తమకు రూ.40 లక్షలు నుంచి రూ.50 లక్షల వరకూ చెల్లించాలని, పెండింగ్ బకాయిలు వచ్చేలా కృషిచేయాలని కార్మికులు ఫెడరేషన్‌కు అర్జీలు పెట్టుకున్నారు.

30 శాతం పెంపుదలపై 22 మంది అంగీకారం

30 శాతం పెంపుదలను కొందరు నిర్మాతలు స్వాగతిస్తున్నారు. ఏకంగా 22 మంది నిర్మాతలు అగ్రిమెంట్ చేసుకుని 25 సినిమాల షూటింగ్‌లను కొనసాగిస్తున్నారు. ఈ వివాదంలో నిర్మాత విశ్వప్రసాద్ తీరుపై ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి అమ్మిరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజుల్లో సమస్య పరిష్కారం అవుతుందనే దశలో విశ్వప్రసాద్ తమపై కేసులు వేయడం దారుణం అని అన్నారు. సినీ కార్మికుల్లో స్కిల్ వర్కర్లు లేరనీ మూడురోజుల క్రితం వ్యాఖ్యలు చేసిన ఆయన తాజాగా కార్మికులకు వ్యతిరేకంగా కోర్టులో కేసు వేయటంపై కూడా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. తాజాగా నిర్మాత బన్నీ వాసు కార్మికుల డిమాండ్లు న్యాయసమ్మతమైనవేనని పేర్కొన్నారు.

రంగంలోకి కార్మికశాఖ

నిర్మాతల మండలి, ఫెడరేషన్ కార్మికుల సమస్యలపై తెలంగాణా రాష్ట్రప్రభుత్వం స్పందించింది. ఈ మేరకు కార్మికశాఖ ఇరుపక్షాలకు ఇప్పటివరకూ అమలవుతున్న చట్టాలు, వేతనాలు, ఇతరత్రా విషయాలకు సంబంధించిన నివేదికలు సమర్పించాలని కోరింది.

అట్టహాసంగా ఎపిఎల్ ప్రారంభం

- కాకినాడ కింగ్స్, అమరావతి రాయల్స్ మధ్య తొలి మ్యాచ్
- గ్రామీణ క్రీడాకారులను వెలుగులోకి తెచ్చేందుకే టోర్నీ : రామ్మోహన్‌నాయుడు

ప్రజాశక్తి – ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఆంధ్ర ప్రీమియర్ లీగ్ సీజన్ – 4 శుక్రవారం సాయంత్రం విశాఖలోని ఎసిఎ – విడిసిఎ మైదానంలో అట్టహాసంగా ప్రారంభమైంది. ప్రారంభోత్సవ వేడుకల్లో టాలీవుడ్ నటి ప్రగ్యా జైస్వాల్ నృత్య ప్రదర్శన, టోర్నమెంట్ అధికారిక గీతాన్ని రూపొందించిన మ్యూజిక్ డైరెక్టర్ చరణ్ పాకాల సంగీత ప్రదర్శన ప్రేక్షకులకు అలరించాయి. ఈ వేడుకలో లేజర్, డ్రోన్ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రారంభోత్సవ కార్యక్రమానికి కేంద్ర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, సినీ నటుడు వెంకటేష్‌తో పాటు ఇతర ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ విశాఖపట్నం వేదికగా ఎపిఎల్ సీజన్ – 4 ప్రారంభం కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. గతంలోకంటే ఈసారి అనేక మార్పులను తీసుకొచ్చినట్టు తెలిపారు. క్రికెట్‌ను అందరికీ చేరువ చేసే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. ఎపిఎల్ ద్వారా గ్రామీణ స్థాయిలో ఉన్న క్రీడాకారులు విశేషంగా రాణిస్తున్నారని, వైభవ్ సూర్యవంశీ లాంటి యువ క్రీడాకారులు ఉత్తరాంధ్ర నుండి కూడా రావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. భారత దేశంలో క్రీడాకారుల ప్రతిభకు కొదువలేదని, వారికి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎసిఎ అధ్యక్షులు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.. ఈ సీజన్‌లో మొత్తం ఏడు జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. గ్రామీణ స్థాయి నుంచి వచ్చిన ఆటగాళ్లను ప్రోత్సహిస్తున్నామని, వారు నితీష్ కుమార్ రెడ్డిలా విజయం సాధించాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ, విజయనగరం ఎంపిలు శ్రీ భరత్, కలిశెట్టి అప్పలనాయుడు, రాజ్యసభ సభ్యులు, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి సానా సతీష్, ఎపిఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు, గాజువాక శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బ్యాటింగ్‌లో అదరగొట్టిన కాకినాడ కింగ్స్

కాకినాడ కింగ్స్ – అమరావతి రాయల్స్ మధ్య జరిగిన తొలి మ్యాచ్‌లో టాస్ ఓడిపోయి మొదటి బ్యాటింగ్ చేసిన కాకినాడ కింగ్స్ జట్టు అద్భుతంగా రాణించి నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 229 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. ఈ జట్టులో సాయి రాహుల్ 49 బంతులలో 9 సిక్సులు, 5 ఫోర్లతో 96 పరుగులు సాధించి తృటిలో సెంచరీని చేజార్చుకున్నాడు. జట్టు కెప్టెన్ కెఎస్.భరత్ 46 బంతులలో 7 సిక్సులు, 6 ఫోర్లతో 93 పరుగులు సాధించి జట్టు భారీ స్కోర్ సాధించడంలో కీలక పాత్ర వహించాడు. అమరావతి రాయల్స్ జట్టు నుంచి సంతోష్ కుమార్ 2, జి.మల్లికార్జున, బి.అయ్యప్ప, బి.యశ్వంత్ ఒక్కొక్క వికెట్టు తీశారు. మొదటి బ్యాటింగ్ అనంతరం వర్షం కురవడంతో మ్యాచ్‌కు అంతరాయం ఏర్పడింది.

ఆసియాకప్ సన్నాహాలు షురూ

- కెప్టెన్‌గా సూర్యకుమార్ • గిల్, బుమ్రాకు విశ్రాంతి
- గాయంతో పంత్ దూరం • జట్టు ఎంపికపై దృష్టి సారించిన సెలెక్టర్లు

ముంబయి: ఆసియా కప్‌కు టీమిండియా సిద్ధమవు తోంది. సెప్టెంబర్ 9 నుంచి యుఎఇ వేదికగా జరిగే ఆసియా కప్ టోర్నీ ప్రారంభం కానుంది. ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌కు కెప్టెన్‌గా వ్యవహరిం చిన శుభ్‌మన్ గిల్‌తోపాటు యువ వికెట్ కీపర్ రిషభ్ పంత్ గాయం కారణంగా ఆసియా కప్ నుంచి వైదొలిగినట్లు సమా చారం. టి20 ఫార్మాట్‌లో జరిగే ఈ టోర్నీకి భారతజట్టు కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ ఎంపికవ్వడం ఖాయం. బ్యాటర్ల కోటాలో శ్రేయస్ అయ్యర్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, రింకు సింగ్‌తోపాటు వికెట్ కీపర్ల రేసులో జితేశ్ శర్మ, సంజు శాంసన్ ఉన్నారు. మరోవైపు ఆల్‌రౌండర్ల కోటాలో హార్దిక్ పాండ్యా, కృనాల్, అక్షర్ ఎంపిక తప్పనిసరి. ఇంగ్లండ్‌తో జరిగిన నాలుగో టెస్టులో పంత్‌కు తీవ్ర గాయమైంది. స్కానింగ్‌లో బొటనవేలికి ఫ్రాక్చర్ అయినట్లు తేలింది. దీంతో అతడు కోలుకోవడానికి 6 వారాల సమయం పడుతుందని సమాచారం. దీంతో ఆసియాకప్‌కు అతడు అందుబాటులో ఉండకపోవచ్చు. ఈ టోర్నీ ముగిసిన తర్వాత అక్టోబర్ తొలి వారంలో వెస్టిండీస్‌తో జరిగే టెస్టు సిరీస్‌లో కూడా పంత్ ఆడటం కష్టమే. ఆ తర్వాత భారతజట్టు ఆస్ట్రేలియా పర్యటనలో మూడు వన్డేలు, ఐదు టి20 మ్యాచ్‌లు ఆడనుంది. దీనికి పంత్ అందుబాటులో ఉండడం ఖాయం. ఆసియాకప్ 2025 సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు యుఎఇ వేదికగా జరగనున్న సంగతి తెలిసిందే.

జట్టు ఎంపిక అంచనా..

బ్యాటర్లు: సూర్యకుమార్(కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజు, జితేశ్(వికెట్ కీపర్లు), తిలక్ వర్మ, శ్రేయస్ అయ్యర్, రింకు సింగ్. **ఆల్‌రౌండర్లు:** హార్దిక్, కృనాల్, అక్షర్. **బౌలర్లు:** అర్ష్‌దీప్, కుల్దీప్, వరుణ్ చక్రర్తి.

న్యూజిలాండ్ 601/3

- కాన్వే, నికోల్స్, రవీంద్ర భారీ శతకాలు

బులవాయో: రెండోటెస్ట్‌లోనూ న్యూజిలాండ్ జట్టు పట్టు బిగించింది. జింబాబ్వేతో జరుగుతున్న రెండోటెస్ట్‌లో న్యూజిలాండ్ బ్యాటర్లు కాన్వే, నికోల్స్, రవీంద్ర భారీ శతకాలతో మెరిసారు. దీంతో రెండోరోజు ఆట నిలిచే సమయానికి న్యూజిలాండ్ జట్టు 130 ఓవర్లలో 3వికెట్ల నష్టానికి 601 పరుగులు చేసింది. కాన్వే(153) సెంచరీకి తోడు నికోల్స్(150), రచిన్ రవీంద్ర(165) క్రీజ్‌లో ఉన్నారు. దీంతో న్యూజిలాండ్ జట్టు జింబాబ్వేపై ఇప్పటికే 476పరుగుల భారీ ఆధిక్యతను సంపాదించింది. తొలి ఇన్నింగ్స్‌లో జింబాబ్వే జట్టు 125పరుగులకే కుప్పకూలిన సంగతి తెలిసిందే. రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో న్యూజిలాండ్ జట్టు 1–0 ఆధిక్యతలో ఉంది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68